




# ఉదయం

Simultaneously published from Khammam, Hyderabad, Adilabad, Karimnagar, Guntur & Warangal








ఖమ్మం | 28-01-2026 బుధవారం | సంపుటి : 13 | సంచిక : 200 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 1.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Follow us on




# భారత్ - ఇయు బంధం

## నూతన అధ్యాయం చరిత్రాత్మక ఒప్పందం, మోడీ మా విశిష్ట మిత్రుడు : యూరోపియన్ అధినేత యూనియన్ ఉర్సులా వోండర్‌లేయెన్

**న్యూఢిల్లీ, ఉదయం ప్రతినిధి, జనవరి 27 :** ఇరువర్గాలకూ ప్రయోజనం చేకూర్చగలభాగ స్వామ్యాన్ని రెండు దిగ్గజాలు ఎంచుకున్నాయని భారత్, యూరోపియన్యూ నియన్ మధ్య వాణిజ్య ఒప్పందాన్ని యూరోపియన్ యూనియన్ అధిపతి ఉర్సులా వోండటర్‌లేన్ ప్రకటించారు. ఈ ఒప్పం దం దాదాపు 4 బిలియన్ యూరోల సుంకాలను తగ్గించి, ఇరువైపులా వ్యాపారాలకు ప్రోత్సాహాన్ని ఇవ్వడమే కాక సరఫరా లంకెలను బలోపేతం చేస్తుందని ఆమె అభివర్ణించారు. భారత్‌తో చారి త్రక వాణిజ్య ఒప్పందాన్ని కొని యాడుతూ, దానిని మదర్



భారత్ ఎదుగుదల అన్నది ప్రపంచానికి ఒక సాను కూల పరిణామం, భారత్ వృద్ధి చెందింది, అందుకు యూరోప్ ఎంతో సంతోషిస్తోంది, ఎందుకంటే, భారత్ విజయవంతం అయితే ఈ ప్రపంచం మరింత సుస్థిరంగా, సుసంపన్నంగా, సురక్షితంగా ఉండి, అందరికీ ప్రయోజనాన్ని చేకూరుస్తుంది. – ఉర్సులా



ఈ ఒప్పందంరెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య సహకారానికి ఉదాహరణ. ఇది ప్రపంచ జీడీపీలో దాదాపు 25 శాతానికి, మూడొంతుల ప్రపంచ వాణిజ్యానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ప్రజాస్వా మ్యం, రూల్ ఆఫ్ లా (చట్టం ముందు అందరూ సమానమే) అన్న భావనల పట్ల ఉమ్మడి నిబద్ధతను బలోపేతం చేస్తుంది. – ప్రధాని మోడీ

మిగతా 2లో

# మున్సిభేరి

## ఫిబ్రవరి 13 వరకు మున్సిపల్ ఎన్నికలు

- తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల
- నేటి నుంచి నుంచి ఈనెల 30 వరకు నామినేషన్లు
- ఓటు హక్కు వినియోగించుకోనున్న 52.43 లక్షల మంది అందరూ ఓటు హక్కును వినియోగించుకోండి : రాణి కుముదిని
- అమల్లోకి ఎన్నికల కోడ్
- నగదు రవాణాపై కఠిన నియమాలు, పోలీసులు నిఘా
- పోలింగ్, లెక్కింపు, భద్రతా ఏర్పాట్ల పూర్తి షెడ్యూల్



### పోలింగ్ తేదీ ఫిబ్రవరి 11 అమల్లోకి కోడ్

నేటి నుంచి ఈనెల 30 సాయంత్రం 5:00 గంటల వరకు, నామినేషన్ల పరిశీలన : జనవరి 31, నామినేషన్ల ఉపసంహరణ గడువు: ఫిబ్రవరి 3 మధ్యాహ్నం 3:00 గంటల వరకు, పోలింగ్ తేదీ: ఫిబ్రవరి 11, 2026 (ఉదయం 7:00 నుండి సాయంత్రం 5:00 వరకు). రీ-పోలింగ్ (అవసరమైతే): ఫిబ్రవరి 12, 2026. ఓట్ల లెక్కింపు, ఫలితాలు: ఫిబ్రవరి 13, 2026.

ఎన్నికలు జరగనున్న కార్పొరేషన్లు : 07
(కరీంనగర్, రామగుండం, నిజామాబాద్, మహబూబ్ నగర్, మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ)
కార్పొరేషన్లలో డివిజన్లు : 414
మున్సిపాలిటీలు : 116
మున్సిపాలిటీల్లో వార్డులు : 2,582
ఓటర్ల సంఖ్య : 52.43 లక్షలు
పురుష ఓటర్లు : 25.62 లక్షలు
మహిళా ఓటర్లు : 26.80 లక్షలు
ఇతర ఓటర్లు : 640
మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మన్, వైస్ చైర్మన్ల ఎంపిక : ఫిబ్రవరి 14 లోపు, మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మన్, వైస్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం : ఫిబ్రవరి16

ఫలితాలు 13న





**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్ని కలకు నగారా మోగింది. రాష్ట్రం లోని 7 నగరపాలక సంస్థలు, 116 పురపాలక సంఘాలకు ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళ వారం మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహించి ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే దఫాలో ఒకే రోజున ఈ ఎన్నికలు నిర్వహించబోతున్నామని చెప్పారు. ఫిబ్రవరి 11న ఒకే విడతలో పోలింగ్ నిర్వహించి, 13వ తేదీన ఫలితాలు వెలువడుతాయని ఆమె పేర్కొన్నారు. నేటి నుంచి ఈ నెల 30 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఫిబ్రవరి 3వ తేదీన గడువు ముగుస్తుందని తెలిపారు.

మిగతా 2లో

# ఐదుగురు డీఎస్పీలు బదిలీ

## ఉత్తర్వులు జారీ చేసిన డీజీపీ

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలో ఐదుగురు డీఎస్పీలు బదిలీ అయ్యారు. మంగళవారం మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే డీఎస్పీలకు స్థానచలనం కల్పిస్తూ డీజీపీ శివధర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ ఎస్టాబ్లిష్మెంట్ బోర్డు సిఫార్సుల మేరకు ఈ బదిలీలు చేపట్టినట్లు తెలిపారు. వెంటనే ఈ బదిలీలు అమల్లోకి వస్తాయన్న ఆయన బదిలీ అయిన వారు తక్షణమే విధుల నుంచి రిలీవ్ అయి కొత్త పోస్టింగ్ విధుల్లో చేరాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టీజీపీఏ స్టాండ్స్‌లో డీఎస్పీగా, ఇల్లందు ఎ స్డీపీఓ గా విధులు నిర్వహి స్తున్న సారంగపాణిని ఖమ్మం జిల్లా వైరా ఏసీపీగా బదిలీ చేశారు. దీంతో ఆయన ఇల్లందు ఎస్డీపీఓ పోస్టింగ్ రద్దయ్యింది. ప్రస్తుతం జీహెచ్ఎంసీలో డీఎస్పీగా ఉన్న పద్మనాభుల శ్రీనివాస్‌ను వైరా ఏసీపీ పోస్టు నుంచి తొలగించి, జీహెచ్ఎంసీ అదనపు ఎస్పీ ఖాళీ పోస్టులోనే కొనసాగించాలని నిర్ణయించారు. ఇంటెలిజెన్స్ విభాగంలో డీఎస్పీగా ఉన్న వెంకన్న బాబును ఇల్లందు ఎస్డీపీఓగా నియమించారు. సైబరాబాద్‌లో ఏసీపీ (ఎస్బీ)గా పనిచేస్తున్న ప్రకాశ్‌ను నిజామాబాద్ (టీ) ఏసీపీగా బదిలీ చేశారు. నిజామాబాద్ (టీ) ఏసీపీగా ఉన్న ఎల్ఆర్ వెంకట్ రెడ్డిని హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.

# ఇయుకి భారీగా ఎగుమతులు

## అమెరికా భారీ సుంకాల నేపథ్యంలో అక్కరకు వచ్చే ఒప్పందం



**న్యూఢిల్లీ, ఉదయం ప్రతినిధి, జనవరి 27 :** సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై (ఎఫ్‌టిఎ) చర్చలపై ఒక నిర్ణయానికి వచ్చిన భారత్–యూరోపియన్ యూనియన్ మంగళవారం ప్రకటించాయి. దీనితో ఇయు బ్లాక్‌లో ఉన్న 27 దేశాలతో వాణిజ్యం చేయవచ్చు. కాగా, ఇది భారత్ 19వ వాణిజ్యం ఒప్పందం అయింది. భారత్ ఎగుమతులకు ఈ ఎఫ్‌టిఎ బలమైన తోడ్పాటును ఇవ్వడమే కాక మార్కెట్లను వైవిధ్యీకరించుకుని, కొద్దిమంది అంతర్జాతీయ వాణిజ్య భాగస్వాములపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. ఇప్పుడు ఈ ఎఫ్‌టిఎ ఎందుకు ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ ఒప్పందం జరిగిన సమయం అత్యంత కీలకం. అమెరికా విధించిన అధిక సుంకాల కారణంగా అంతర్జాతీయ వాణిజ్యానికి అంతరాయం కలిగింది. భారత్ కొన్ని వస్తువులపై దాదాపు 50శాతం వరకూ సుంకాలను ఎదుర్కొంటోంది. ఇయు కూడా ఇటువంటి వాణిజ్య వత్తిళ్లనే ఎదుర్కుంటోంది. భారత్–ఇయు స్వేచ్ఛా వాణిజ్యం ఒప్పందం ఇరు వైపుల ఉన్న ఎగుమతిదారులు నూతన మార్కెట్లను వెతుక్కునేందుకు, రిస్కులను తగ్గించేందుకు, చైనాపై ఆదారపడటాన్ని తగ్గించేందుకు తోడ్పడనుంది. ఈ ఎఫ్‌టిఎ భారత్‌కు ఎలా తోడ్పడనుంది? స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కింద అనేక వస్తువులపై దిగుమతి సుంకాలు తగ్గడం లేదా పూర్తిగా నిర్మూలించడం జరుగుతుంది. దీనితో భారతీయ ఉత్పత్తులు యూరోపియన్ మార్కెట్లో పోడీ పడగలుగుతాయి. ఈ ఒప్పందం కారణంగా ప్రయోజనం పొందగల కీలక రంగాలలో జౌళి, దుస్తులు, తోలు, ఫార్మాస్యూటికల్స్, స్టీల్, పెట్రోలియం ఉత్పత్తులు, ఎలక్ట్రికల్ మెషినరీ, ఆటో విడిభాగాలు ఉన్నాయి. తక్కువ సుంకాలు, ప్రముఖంగా మానవ శ్రమ అధికంగా ఉండే రంగాలకు తోడ్పడుతుంది. తన ప్రత్యర్థులైన బాంగ్లాదేశ్, వియత్నాం కన్నా ప్రస్తుతం ఈ రంగాలపై అధిక సుంకాలను ఎదుర్కుంటోంది.

ఐటి, టెలికాం, వ్యాపార సేవలు, రవాణా వంటి భారతీయ సేవల ఎగుమతులు కూడా నిబంధనలు మరింత సమలేఖనం కానున్నందున వృద్ధి చెందుతాయని అంచనా. యూరోపియన్ యూనియన్‌కు ప్రయోజనాలు విమానాలు, విడి భాగాలు, ఎలక్ట్రికల్ మెషినరీ, రసాయనాలు, వజ్రాలను భారత్‌కు ఎగుమతి చేయడం ద్వారా ఇయు లబ్ధి పొందగలదని అంచనా. మేథో సంపత్తి, ఐటి, వృత్తిపరమైన సేవలను

మిగతా 2లో

# గుంపుమేస్త్రికి గూఢచారి సంతోష్

- ఆయనకు శిక్షపడుతుందనే నమ్మకం లేదు
- పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పని చేయాలి
- ఈ దుర్మార్గుడికి కేటీఆర్, హరీశ్ రావు వత్తాసు
- గంజాయి, డ్రగ్స్ ముఠాలకు తగిన గుణపాఠం చెప్పాలి
- సౌమ్య కుటుంబానికి జాగృతి అండ
- జాగృతి అధ్యక్షురాలు కవిత



**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ ఎదుర్కొంటోన్న మాజీ ఎంపీ సంతోష్ రావు గుంపుమేస్త్రీకి ప్రధాన గూఢచారి అని జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. సంతోష్ రావు ను సిట్ పిలవటం మంచిదే అన్న ఆమె కానీ ఆయనకు శిక్ష పడటం అనుమానమేనని అభిప్రాయపడ్డారు. తాను గతంలో చెప్పిన దయ్యాల్లో మొదటి దయ్యమే సంతోష్ రావు అని మండిపడ్డారు. ఇంతటి దుర్మార్గుడికి కేటీఆర్, హరీష్ రావు ఎందుకు వత్తాసు పలుకుతున్నారో అర్థం కావటం లేదన్నారు. గంజాయి స్మగ్లర్ల దాడిలో గాయపడి... హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబ సభ్యులను కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడారు. ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు కేసీఆర్ దూరం కావటానికి కారణం సంతోష్ రావేనని ఆరోపించారు.

మిగతా 2లో

# ఉత్సాహం ఉంటేనే మళ్లీ పోటీ చేస్తా

## మంత్రి కోమటిరెడ్డి

- కొడంగల్ కు సమానంగా నల్గొండ కు నిధులివ్వాలి
- సీఎం రేవంత్ కు విజ్ఞప్తి



**వుదయం, నల్గొండ :** వచ్చే ఎన్నికల్లో ఉత్సాహం ఉంటేనే తాను పోటీలో ఉంటానని రాష్ట్ర రోడ్డుభవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. అప్పుడు ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకోవాలని భావిస్తున్నట్లు ప్రకటించారు. నల్గొండ పట్టణంలోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యాధునిక వసతులతో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌తో

మిగతా 2లో

# రెవెన్యూలో సమూల మార్పులు

## కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి
- నేడు పఠాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి శంకుస్థాపన



**వుదయం, హైదరాబాద్ బ్యూరో :** ప్రజలకు వేగవంతంగా పారదర్శకంగా అత్యుత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతోనే రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతామని ప్రకటించారు. గత పాలకుల స్వార్థపూరిత నిర్ణయాలతో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని విమర్శించారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఈ వ్యవస్థను సంస్కరిస్తూ రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నామని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల ఏర్పాటుపై మంగళవారం సచివాలయంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..

మిగతా 2లో

# బొగ్గు నిగ్గు తేల్చండి

- బొగ్గు స్కాంపై దర్యాప్తికి ఆదేశించండి
- సీబీఐ లేదా సిట్టింగ్ జడ్జితో దర్యాప్తు చేయాలి
- విచారణ బాధ్యత కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఇవ్వండి
- గవర్నర్‌కు బీఆర్ఎస్ నేతల వినతి
- ఫుట్ బాల్ మ్యాచ్ కోసం రూ. 10 కోట్ల సింగరేణి నిధుల దుర్వినియోగం
- కోల్ మాఫీయాకు నాయకుడిగా సీఎం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**వుదయం, హైదరాబాద్ :** కాంగ్రెస్ పాలనలో జరిగిన బొగ్గు కుంభకోణం వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపించేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కోరారు. విచారణ బాధ్యత సీబీఐకి ఇస్తారా.? లేదా సిట్టింగ్ జడ్జికి ఇస్తారా..? మీరే నిర్ణయం తీసుకోవాలని కోరారు. సోలార్ పవర్‌లో కుంభకోణం, సింగరేణి ఓబి గనుల్లో జరుగుతోన్న కుంభకోణాలను అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేదంటే కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి అయినా విచారణ ఆదేశాలు జారీ చేయాలన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం మంగళవారం లోక్ భవన్‌లో గవర్నర్‌ను కలిసింది. ఈ సందర్భంగా సింగరేణి టెండర్లలో బొగ్గు, డిజీల్ స్కామ్ జరిగిందని ఫిర్యాదు చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించిన వివరాలను గవర్నర్‌కు అందజేశారు. అనంతరం లోక్ భవన్ బయట కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఫుట్ బాల్ మ్యాచ్ కోసం రూ. 10 కోట్ల సింగరేణి నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. ఇప్పటికే ప్రజలతో ఆడుకుంటున్న సీఎం.. సింగరేణి సంస్థతో కూడా ఫుట్ బాల్ ఆడుతున్నారని ఆరోపించారు. సీఎం అంటే కోల్ మాఫీయాకు నాయకుడిగా భావించే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని ఆధారాలతో సహా భయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్‌లో వణుకు మొదలైందని చెప్పారు. ఈ కుంభకోణాన్ని బట్టబయలు

మిగతా 2లో

# సింగరేణిలో అవినీతి ప్రతిపక్షం కట్టు కథ

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ప్రతిపక్ష నేతల ఆరోపణల్లో వాస్తవాలు లేవు
- మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం



**వుదయం, మధిర :** సింగరేణి బొగ్గు టెండర్ల విషయంలో అవినీతి జరిగిందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవాలు లేవని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అవన్నీ ప్రధాన ప్రతిపక్షం అల్లుతున్న కట్టు కథలని పేర్కొన్నారు. ఈ నెల 26న రాత్రి తనతో మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయిన విషయంపై అసత్య ప్రచారం జరుగుతోందన్నారు. పిచ్చోళ్ల మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. మధిర పర్యటనలో ఉన్న ఆయన మంగళవారం మీడియాతో మాట్లాడారు. తనతో మంత్రులు భేటీ కావడం సాధారణ విషయమేనని చెప్పారు. సమావేశం కాకూడదా? అని ప్రశ్నించారు. పాలనాపరమైన అంశాలపైనే అప్పుడప్పుడు అలా భేటీ అవుతుంటామని స్పష్టత ఇచ్చారు. మంత్రులు సీఎం లేదా డిప్యూటీ సీఎం వద్దకు వెళ్తుంటారన్నారు.

మిగతా 2లో

# బొగ్గు నిగ్గు తేల్చండి

**మొదటి పేజీ తరువాయి..**

చేశాక పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని విమర్శించారు. ఆధారాలతో కుంభకోణాలు బయటపెట్టినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదని అన్నారు. ఈ కుంభకోణంపై తాము లేవనెత్తిన ప్రశ్నలకు ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు ఒక్క సమాధానం రాలేదని మండిపడ్డారు. దీనిపై వివరణ ఇవ్వాల్సిన సీఎం రేవంత్ రెడ్డి ఫుట్ బాల్ మ్యాచులు ఆడుతూ, విదేశాల్లో తిరుగుతూ పాఠాలు నేర్చుకుంటున్నా అని పోజులు కొడుతున్నాడని ఆరోపించారు. ఓబీ టెండర్లలో సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధనతో పారదర్శకతకు పాతరేశారని, దేశంలో ఎక్కడా లేని విధంగా సింగరేణి టెండర్లలో నిబంధనలు పెట్టారని ఆరోపించారు. దేశంలో ఎక్కడా.? ఏ కోల్ గనిలో లేని, ఏ బొగ్గు గనిలో లేని నిబంధన తెలంగాణలోనే ఎందుకు పెట్టారని ప్రశ్నిస్తే అధికార పార్టీ నేతలెవరూ ఇంతవరకు సమాధానం చెప్పలేదన్నారు. తమ పాలనలో బొగ్గు టెండర్లన్నీ పారదర్శకంగా నిర్వహించామన్నారు. నైనీలో కూడా గతంలో 2021లో, 2022లో రెండు సార్లు తమ ప్రభుత్వం ఉన్నప్పుడు టెండర్లు పిలిచామనీ కానీ ఆ రోజు ఈ 'సైట్ విజిట్ సర్టిఫికేట్' అనే నిబంధన లేదని గుర్తు చేశారు. నాడు తమ ప్రభుత్వంలో అవసరం లేని నిబంధన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు అవసరమైందని నిలదీశారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన సోలార్ పవర్ స్కామ్ గురించి కూడా ఇటీవల తాము బయట పెట్టామన్నారు.

# రెవెన్యూలో సమూల మార్పులు

**మొదటి పేజీ తరువాయి..**

ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్‌లుగా విభజించి ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థికభారం పడకుండా ప్రైవేటు నిర్మాణ రంగ సంస్థలతో నిర్మిస్తున్నామని చెప్పారు. ఆయా నిర్మాణాలతో పాటు ఐదేళ్ల నిర్వహణా బాధ్యతను కూడా ఆ సంస్థలే తీసుకున్నాయని తెలిపారు. మూడు నుంచి ఐదు ఎకరాల స్థలంలో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని వివాహ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజీ హాల్, గర్భిణీలకు, వృద్ధులకు ప్రత్యేక వసతులు, విశాలమైన వెయిటింగ్ ఏరియా మహిళల కోసం ఫీడింగ్ రూమ్, చిన్నపిల్లల కోసం క్రెచ్, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం తదితరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన కార్యాలయాలకు శంకుస్థాపనలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండవ విడతలో జిల్లా కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మిస్తామని ఇందుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే తాలిమ్‌లో ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్న ఆయన.. ఈ ఏడాది జూన్ 2 నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల మేడ్చల్ జిల్లాలో భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పఠాన్ చెరువు–శంకరపల్లి ప్రధాన రహదారి సమీపంలో రాజపుష్ప కనస్ట్రక్షన్ నిర్మించే ఇంటిగ్రేటెడ్ భవనానికి నేడు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, ఈ ఆధార్ సంతకం వంటి సౌకర్యాలతో ప్రజల సమయాన్ని ఎంతో ఆదా చేశామని వివరించారు. రెవెన్యూ శాఖలో తీసుకుంటున్న ఈ సంస్కరణలు కేవలం కార్యాలయాల మార్పు మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే సంస్కరణలుగా నిలుస్తాయని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# ఉత్సాహం ఉంటేనే మళ్లీ పోటీ చేస్తా

**మొదటి పేజీ తరువాయి..**

సమానంగా నల్గొండకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నల్గొండను అభివృద్ధి పథంలో నడిపించాలన్నదే తన లక్ష్యమన్నారు. సీఎంగా రేవంత్ రెడ్డి పాలన తీరు బాగుందన్నారు. అయితే అభివృద్ధిలో వెనకబడిన నియోజకవర్గాలకూ తన సొంత నియోజకవర్గం మాదిరిగానే నిధులు విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో కార్పొరేట్ స్కూల్స్ పేదలను దోచుకుంటున్నాయని కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ తానే విద్యాశాఖ మంత్రిని అయితే అలాంటి స్కూల్స్ అన్నింటినీ మూసేస్తా అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు కూడా తమ పిల్లలను సర్కార్ స్కూళ్లలో చేర్పించాలని కోరారు. రైన విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని చెప్పారు. విద్యకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడినా తొలి పదేళ్లలో మన సమస్యలు తీరలేదని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో దాదాపు రూ.200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని.. కులమతాలకు అతీతంగా విద్యార్థులు చదువుకోవాలన్నది తమ ప్రభుత్వ ఆశయమని చెప్పారు.

# కాంగ్రెస్ తోనే మా పోటీ

- బీఆర్ఎస్ ను గల్లంతు చేస్తాం
- ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభావం ఉండదు
- నిజామాబాద్ ఎంపీ అర్వింద్

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**



మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి కాంగ్రెస్ తోనే ప్రధాన పోటీ ఉంటుందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ చెప్పారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభావం ఉంటుందని తాను అనుకోవడం లేదని వ్యాఖ్యానించారు. తాను, మెదక్ ఎంపీ రఘునందన్ రావు కలిస్తే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ గల్లంతు కావడం ఖాయమన్నారు. మంగళవారం ఎంపి రఘునందన్ రావుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామన్న ఆయన అన్ని స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు వివరించారు. పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఏ పార్టీలో అయినా గ్రూపు రాజకీయాలు, విభేదాలు సర్వసాధారణం అని అర్వింత్ అన్నారు. బీఆర్ఎస్‌లో కుటుంబ గొడవ, కాంగ్రెస్‌లో మంత్రుల కొట్లాటలు కళ్ల ముందే కనబడుతున్నాయని చెప్పారు. ఎంపీ రఘునందర్ రావు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల కోసం ఇన్‌చార్జులను ఎప్పుడో రంగంలోకి దించామని అన్నారు. రెండు రోజుల్లో అభ్యర్థులను ప్రకటిస్తామని చెప్పారు. గెలుపు కోసం అందరం కలిసి పనిచేస్తున్నామని వెల్లడించారు.

# భారత్ - ఈయూ బంధం




**మొదటి పేజీ తరువాయి..**

ఆఫ్ఆల్ డీల్స్ (అతి భారీ ఒప్పందం)గా మంగళవారం వాందరలేన్ పేర్కొన్నారు. భారత 77వ గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉర్సులా, ఇరు పక్షాల మధ్య భాగస్వామ్యంలో నూతన అధ్యాయానికి తెరలేపిందన్నారు. ఒప్పందాన్ని ఖరారు చేసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాలతో కలిసి ఉర్సులా ఉమ్మడి ప్రకటన చేశారు. ప్రధానమంత్రి మోడీని విశిష్ట మిత్రుడిగా సంబోధిస్తూ, మనం చేశాం, అన్ని ఒప్పందాలలోకెల్లా అతి భారీ ఒప్పందాన్ని మనం సాకారం చేశామంటూ ఉర్సులా పేర్కొన్నారు. ఈ ఒప్పందం ఇరు పక్షాల మధ్య ఆర్థిక సంబంధా లను మరింత బలోపేతం చేసి, వాణిజ్య ఆటంకాలను చెప్పుకోతగ్గదిగా తగ్గిస్తుందని ఆమె అన్నారు. భారత్–ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందపు ప్రాముఖ్యతను పట్టి చూపుతూ, ఇరు పక్షాల నుంచీ బలాలను ఒకచోటకి తెచ్చి పరిపూరకం చేస్తుందని ఆమె అభివర్ణించారు. భారతీయ నైపుణ్యాలను, సేవలను, స్థాయిని, యూరోపు సాంకేతికత, పెట్టుబడి ఆవిష్కరణలతో జత చేస్తుంది. అది ఇరు వర్గాలూ వంటరిగా సాధించలేని స్థాయిలో వృద్ధిని సృష్టిస్తుందని ఆమె చెప్పారు. ఈ ఒప్పందం వ్యూహాత్మక ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, మన బలాలను ఏకం చేయడం ద్వారా వాణిజ్యాన్ని ఆయుధీకరిస్తున్న తరుణంలో మనం వ్యూహాత్మకంగా ఆధారపడటాన్ని తగ్గించుకుంటామని ఆమె వివరించారు. తన పర్యటన సందర్భంగా తనకు లభించిన ఆతిథ్యానికి ఉర్సులా కృతజ్ఞతలు చెప్తూ, గణతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనుభవం తనను కదిలించిందని చెప్పారు. మాకు మీరిచ్చిన సాటిలేని ఆతిథ్యానికి కృతజ్ఞతలు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో మీ ముఖ్య అతిథులుగా పాల్గొనడం మాకు గౌరవదాయకం. ఈ జ్ఞాపకాన్ని నేను జీవితకాలమంతా గుర్తుపెట్టుకుంటాను, ఎందుకంటే ఇటువంటి ఐకమత్యం అత్యంత శక్తిమంతమైంది. భారత దేశానికి చెందినందుకు సంతోషంతో, ఆత్మగౌరవంతో ప్రజలు వీధులలో ఐక్యంగా నిలబడడం సమంజసమే అని ఆమె అన్నారు. భారత్ ఎదుగుదల అన్నది ప్రపంచానికి ఒక సానుకూల పరిణామమని ఉర్సులా అన్నారు.

భారత వృద్ధి చెందింది, అందుకు యూరోప్ ఎంతో సంతోషిస్తోంది, ఎందుకంటే, భారత్ విజయవంతం అయితే ఈ ప్రపంచం మరింత సుస్థిరంగా, సుసంపన్నంగా, సురక్షితంగా ఉండి, అందరికీ ప్రయోజనాన్ని చేకూరుస్తుందని ఆమె చెప్పారు. భారత్ అతి భారీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ప్రధాని మోడీ ఉమ్మడి ప్రకటనలో భాగంగా మాట్లాడుతూ.. ఈ ఒప్పందాన్ని భారత చరిత్రలోనే అతి భారీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందమిదని ప్రధాని మోడీ అభివర్ణించారు. ఇది సమృద్ధికి ఒక బ్లూప్రింట్ అన్నారు. నేడు భారత్ తన చరిత్రలోనే అతి భారీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసింది. జనవరి 27న భారత్ ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని యూరోప్‌కు చెందిన 27 దేశాలతో చేసింది. ఇది పెట్టుబడులను ప్రోత్సహించి, నూతన ఆవిష్కరణల భాగస్వామ్యాన్ని ఏర్పరచి, ప్రపంచ స్థాయిలో సరఫరా లంకెలను బలోపేతం చేస్తుంది. ఇది కేవలం వాణిజ్య ఒప్పందం మాత్రమే కాదు, ఇది సమృద్ధికి ఒక బ్లూప్రింట్ అని ఆయన అన్నారు. ఈ ఒప్పందం ప్రపంచంలోనే రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య సహకారానికి విశేషమైన ఉదాహరణ అని దీనిని అభివర్ణిస్తూ, జౌళి, రత్నాలు, ఆభరణాలు, తోలు వస్తువులను తయారు చేస్తున్న పలు దేశీయ రంగాలకు సానుకూల ఫలితాన్ని ఇస్తుందని నొక్కి చెప్పారు. ఈ ఒప్పందం ప్రపంచం జీడీపీలో దాదాపు 25 శాతానికి ప్రాతినిధ్యం వహించడమే కాక, దాదాపు మూడొంతుల ప్రపంచ వాణిజ్యానికి కూడా ప్రాతినిధ్యం వహిస్తుందని అన్నారు. ఇది వాణిజ్యంలో మాత్రమే కాక ప్రజాస్వామ్యం, రూల్ ఆఫ్ లా (చట్టం ముందు అందరూ సమానమే) అన్న భావనల పట్ల ఉమ్మడి నిబద్ధతను బలోపేతం చేస్తుందని ప్రధాని అన్నారు. భారత్– ఇయు ద్వైపాక్షిక వాణిజ్యం అన్నది భాగస్వామ్యానికి మూల స్తంభంగా నిలుస్తుంది. ఆర్థిక సంవత్సరం 2024–25లో 190బిలియన్డాలర్లను దాటి వ్యాపారం జరిగింది. భారత్ 75.9 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులను, 30 బిలియన్ డాలర్ల విలువైన సేవలను ఇయుకు ఎగుమతి చేయగా, భారత్‌కు ఇయు చేసిన ఎగుమతులు 60.7 బిలియన్ డాలర్ల వస్తువులు, 23 బిలియన్ డాలర్ల సేవలు ఉన్నాయి. ఇరు పక్షాలూ న్యాయపరమైన పరిశీలన చేసిన తర్వాత ఆరు నెలలకు భారత్–ఈయూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై అధికారికంగా సంతకాలు జరుగనున్నాయని అంచనా. ఈ ఒప్పందం గురించి చర్చలు 2007లో ప్రారంభమైనప్పటికీ, 2013 నిలిపివేసి, తిరిగి 2023 జూన్‌లో ప్రారంభించారు.

# ఇయుకి భారీగా ఎగుమతులు

**మొదటి పేజీ తరువాయి..**

అందించే యూరోపియన్ సేవా రంగాలకు కూడా అవకాశాలు పెరగవచ్చు. ప్రస్తుతమున్న వాణిజ్య సంబంధం వస్తువుల వ్యాపారంలో భారత్‌కు ఇయు అతిపెద్ద భాగస్వామి. వస్తువుల వాణిజ్యంలో 2024–25లో ద్వైపాక్షిక వాణిజ్యం 136.5 బిలియన్ డాలర్లు, ఇందులో భారత్ 75.9 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు చేయగా, దిగుమతుల విలువ 60.7 బిలియన్ డాలర్లు. భారతదేశం మొత్తం ఎగుమతులలో ఇయు వాటా 17 శాతం. భారతీయ వస్తువుల ఎగుమతులకు కీలక ఇయు గమ్యాలు జర్మనీ, స్పెయిన్, బెల్జియం, నెదర్లాండ్స్, పోలాండ్. భారతదేశంలో భారీ పెట్టుబడిదారులలో ఇయు కూడా ఒకటి. ఇయు నుంచి వచ్చిన ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు ఏప్రిల్ 2000 నుంచి సెప్టెంబర్ 2004 వరకు 117.4 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. సుమారు 6000 ఇయు సంస్థలు భారత్‌లో కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఇందులో ప్రధానంగా నెదర్లాండ్స్, జర్మనీ, ఫ్రాన్స్‌కి సంబంధించినవి ఉన్నాయి. రెండు దశాబ్దాలు పట్టిన ఒప్పందం ఇరు పక్షాల మధ్య చర్చలు 2007లో ప్రారంభమై, ఆటో మొబైల్స్, వైన్లు, డాటా నియమాలు, ప్రభుత్వ సేకరణ విషయంలో విభేదాల కారణంగా 2013లో నిలిచి పోయాయి. ఈ చర్చలు 2022లో తిరిగి ప్రారంభమై, అంతిమంగా 2025లో ఖరారు అయ్యాయి.






## కేబుల్ ఛానెల్స్, చిన్న పత్రికలకు
# న్యాయం చేయాలి

**ఐ అండ్ పీఆర్ కమిషనర్‌కు టీయూడబ్ల్యూజే నేతలు వినతిపత్రం**

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**

జర్నలిస్టులకు అక్రెడిటేషన్స్ జారీ చేసే జీ.ఓ 252 లో కొన్ని సవరణలు చేసినప్పటికీ, ఇంకా కొన్ని సవరణలు చేయాలని టీయూడబ్ల్యూజే (హెచ్–143) నాయకులు కోరారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లో ఐ అండ్ పీఆర్ కమిషనర్ సీహెచ్ ప్రియాంకకు టీయూడబ్ల్యూజే (హెచ్–143) తరపున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సచివాలయంలో సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో జరిగిన సమావేశంలో సూచించిన విషయాలు సవరించిన జీ.ఓ 109 లో చేర్చాలని కోరినట్లు గుర్తు చేశారు. ఈ సూచనలను రివైజ్డ్ జీఓలో చేర్చాలని ఆ సంఘం పక్షాన ఐ అండ్ పీఆర్ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చిన వారిలో తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, టీయూడబ్ల్యూ జే కోశాధికారి పి.యోగనంద్, రాష్ట్ర సహాయ కార్యదర్శి యార నవీన్ కుమార్, టీయూ డబ్ల్యూజే హైదరాబాద్ నగర ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, కోశాధికారి బాపు రావులు ఉన్నారు.

✧ *ముఖ్యమైనది కేబుల్ చానెల్స్ కు హైదరాబాద్ హెడ్ క్వార్టర్స్ లో అంటే ఐ అండ్ పీఆర్ లో 12 అక్రెడిటేషన్స్ కార్డులు గతంలో జీ.ఓ 239 ప్రకారం ఇచ్చారు. వాటిని యథావిధిగా కొనసాగించాలని కోరారు. కేబుల్ ఛానల్ ప్రసారాలు జరిగే ప్రతి జిల్లా కేంద్రంలో 4 అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సవరణలు చేస్తూ ఇచ్చిన జీ.ఓ లో ఈ అంశం లేదు. దీనిని తప్పనిసరిగా చేర్చి కేబుల్ ఛానెల్స్ కు న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.*

✧ *మధ్యతరహా, చిన్న పత్రికలకు గతంలో జీ.ఓ 239 ప్రకారం నియోజకవర్గానికి ఒక అక్రెడిటేషన్ కార్డు ఉండేది. కొత్త జీ.లో దానిని తొలగించారు. నియోజకవర్గానికి ఒక అక్రెడిటేషన్ కార్డును పునరుదరించాలని అడిగారు.*

✧ *ఫ్రీలాన్స్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డు జారీ చెయ్యడానికి అనుభవాన్ని 15 సంవత్సరాలుగా పేర్కొన్నారు. దానిని 10 సంవత్సరాలకు తగ్గించాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.*

## తెలంగాణలో పులుల గణన సర్వే విజయవంతం

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ అటవీ శాఖ ఆధ్వర్యంలో పులుల గణన సర్వే విజయవంతంగా ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా జనవరి 19 నుంచి 25 వరకు ఆరు రోజులపాటు శాస్త్రీయ పద్ధతుల్లో అటవీ శాఖ అధికారులు ఈ సర్వే చేపట్టారు. సమ్మక్క – సారలమ్మ జాతర నేపథ్యంలో ములుగు జిల్లా మినహాయించి.. మిగతా 32 జిల్లాల్లో సర్వే పూర్తి చేసినట్లు అటవీ శాఖ అధికారులు మంగళవారం వెల్లడించారు. క్షేత్ర స్థాయిలో సేకరించిన సమాచారాన్ని ఎం–స్ట్రీప్స్ (M-STRIPES) యాప్‌లో నమోదు చేసి వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా రిమోట్ సర్వర్‌లో అప్‌లోడ్ చేశారు. ప్రాథమిక గణాంకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా పులులు, ఇతర మాంసాహార జంతువుల ఉనికికి సంబంధించి 994 ఆధారాలు లభ్యమయ్యాయి. 552 పెద్ద శాకాహార జంతువులకు సంబంధించిన ఆధారాలు గుర్తించారు. ఇతర వన్యప్రాణుల ఆనవాళ్లు కూడా పెద్ద సంఖ్యలో లభ్యమైనట్టు అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ సర్వేలో 4,512 మంది అటవీ శాఖ సిబ్బందితో పాటు దేశ నలుమూలల నుంచి వచ్చిన 1,677 మంది వలంటీర్లు పాల్గొన్నారు.

## సింగరేణిలో
# అవినీతి
## ప్రతిపక్షం కట్టు కథ

**మొదటి పేజీ తరువాయి..**

సీఎం అందుబాటులో లేనందునే తనతో ఆయా విషయాలపై చర్చించేందుకు మంత్రులు వచ్చారని అన్నారు. తాను, సీఎం, మంత్రులు అంతా సమష్టిగా, ఉమ్మడి కుటుంబంలా పని చేస్తున్నామని వివరించారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాలే మున్సిపల్ ఎన్నికల్లో రిపీట్ అవుతాయని భట్టి అన్నారు. రాష్ట్రంలోని అన్ని పురపీఠాలపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందన్నారు. తమపై ఎవరు ఎలాంటి దుష్ప్రచారం చేసినా.. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే తమ ధ్యేయమని అన్నారు. తెలంగాణను 2047 కల్లా 3 ట్రిలియన్ ఎకానమీగా నిలిపేందుకు ఎలా ముందుకు వెళ్లాలన్నదే తమ ఆలోచన అని, ఇతర ఆలోచనలు తమకు లేవని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు

- కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- నేడు పటాన్‌చెరువులో ఇంటిగ్రేటెడ్ భవనానికి శంకుస్థాపన



**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**

ప్రజలకు వేగవంతంగా పారదర్శకంగా అత్యుత్తమ సేవలు అందించాలనే లక్ష్యంతోనే రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రభుత్వం నిర్మించతలపెట్టిన ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతామని ప్రకటించారు. గత పాలకుల స్వార్థపూరిత నిర్ణయాలతో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిపోయిందని విమర్శించారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఈ వ్యవస్థను సంస్కరిస్తూ రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేస్తున్నామని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయాల ఏర్పాటుపై మంగళవారం సచివాలయంలో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 క్లస్టర్‌లుగా విభజించి ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థికభారం పడకుండా ప్రైవేటు నిర్మాణ రంగ సంస్థలతో నిర్మిస్తున్నామని చెప్పారు. ఆయా నిర్మాణాలతో పాటు ఐదేళ్ల నిర్వహణా బాధ్యతను కూడా ఆ సంస్థలే తీసుకున్నాయని తెలిపారు. మూడు నుంచి ఐదు ఎకరాల స్థలంలో కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నామని వివాహ రిజిస్ట్రేషన్ల కోసం మినీ మ్యారేజీ హాల్, గర్భిణీలకు, వృద్ధులకు ప్రత్యేక వసతులు, విశాలమైన వెయిటింగ్ ఏరియా మహిళల కోసం ఫీడింగ్ రూమ్, చిన్నపిల్లల కోసం క్రెచ్, వృద్ధులు, దివ్యాంగుల కోసం ఆధునిక లిఫ్ట్ సౌకర్యం తదితరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన కార్యాలయాలకు శంకుస్థాపనలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండవ విడతలో జిల్లా కేంద్రాల్లో ఇంటిగ్రేటెడ్ భవనాలను నిర్మిస్తామని ఇందుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే తాలిమ్‌లో ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్న ఆయన.. ఈ ఏడాది జూన్ 2 నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల మేడ్చల్ జిల్లాలో భవనానికి శంకుస్థాపన చేయడం జరిగిందని పఠాన్ చెరువు–శంకరపల్లి ప్రధాన రహదారి సమీపంలో రాజపుష్ప కనస్ట్రక్షన్ నిర్మించే ఇంటిగ్రేటెడ్ భవనానికి నేడు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, ఈ ఆధార్ సంతకం వంటి సౌకర్యాలతో ప్రజల సమయాన్ని ఎంతో ఆదా చేశామని వివరించారు. రెవెన్యూ శాఖలో తీసుకుంటున్న ఈ సంస్కరణలు కేవలం కార్యాలయాల మార్పు మాత్రమే కాకుండా, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే సంస్కరణలుగా నిలుస్తాయని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# మున్సిభేరీ

**మొదటి పేజీ తరువాయి..**

ఫిబ్రవరి 15వ తేదీ కల్లా మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలని ఎన్నికల సంఘం నిర్ణయించినట్లు తెలిపారు,. ఈ ఎన్నికలో మొత్తం 52.43లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోబోతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు. రీ పోలింగ్ ఎక్కడైనా అవసరం ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహించి మిగతా అన్ని స్థానాలతోపాటే ఓట్ల




లెక్కింపు చేపడతామన్నారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో తక్షణమే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ కార్పొరేషన్లకు మేయర్, డిప్యూటీ మేయర్లు, మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్పర్సన్ల ఎన్నిక ఉంటుందని తెలిపారు. కాగా నోటిఫికేషన్ విడుదలతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) తక్షణం అమల్లోకి వచ్చింది. రంజాన్, శివరాత్రి పండుగలను దృష్టిలో ఉంచుకుని ఈలోపే ఎన్నికలు ముగించాలని ప్రభుత్వం భావించింది. జీహెచ్ఎంసీ మినహా మిగిలిన చోట్ల ఈ ఎన్నికలు జరుగుతాయి. నామినేషన్ వేయనున్న అభ్యర్థులు నామినేషన్ వేసే లోపు ఆస్తి పన్ను, నల్లా బిల్లు బకాయిలు లేకుండా చూసుకోవాలి. ఫిబ్రవరి 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు ఇచ్చారు. నామినేషన్ల ప్రారంభం నుంచే అభ్యర్థులు ఎన్నికల ప్రచారం చేసుకోవచ్చు. పోలింగ్ జరిగిన తర్వాత ఎక్కడైనా హింసాత్మకం, అనుకోని సంఘటనలు జరిగితే రీపోలింగ్ చేసేందుకు ఫిబ్రవరి 12న రీపోలింగ్ కు అవకాశం ఇచ్చారు. పోలింగ్ అనంతరం ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఫిబ్రవరి 16వ తేదీన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక చేయనున్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌లలో ఫిబ్రవరి 16వ తేదీన కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక జరుగుతుంది.ఎన్నికల నోటిఫికేషన్ విడుదలతో రాష్ట్రంలో రాజకీయ వాతావరణం హీటెక్కింది. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అన్ని రాజకీయ పార్టీలు గెలుపు కోసం సర్వశక్తులొడ్డుతున్నాయి.

## అమల్లోకి ఎన్నికల కోడ్...

ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తక్షణమే రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చింది. అక్రమాలను అరికట్టేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్లు రంగంలోకి దిగాయని ఏడీజీ మహేష్ భగవత్ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నగదు రవాణాపై పోలీసులు కఠిన నిబంధనలు విధించారు.. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వ్యక్తులు గరిష్టంగా రూ. 50వేల వరకు మాత్రమే నగదును వెంట తీసుకెళ్లాలి. అంతకంటే ఎక్కువ నగదు ఉంటే తప్పనిసరిగా సరైన ఆధారాలు చూపించాలి, లేని పక్షంలో ఆ నగదును సీజ్ చేస్తారు. పోలీసులు నగదు లేదా ఇతర వస్తువులను సీజ్ చేసినప్పుడు తప్పనిసరిగా రిసీట్ ఇస్తారు. దానిపైనే అప్పీల్ చేసుకునే వివరాలు కూడా ఉంటాయి.

## భద్రతా ఏర్పాట్లు , నిఘా...

ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ భారీ ఏర్పాట్లు చేస్తోంది. తెలంగాణ పోలీసులతో పాటు ఫారెస్ట్ , ఎక్సైజ్ శాఖల నుంచి సుమారు 2,000 మంది అదనపు సిబ్బందిని వినియోగిస్తున్నారు. పారదర్శకత కోసం అన్ని పోలింగ్ కేంద్రాల్లో 100% వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని నిర్ణయించారు. హైపర్ సెన్సిటివ్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలతో నిఘా ఉంచుతారు. రౌడీ షీటర్లను బైండోవర్ చేసే ప్రక్రియ ప్రారంభమైంది. ఓటర్లందరూ ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, నిర్భయంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎన్నికల కమిషన్, పోలీస్ శాఖ విజ్ఞప్తి చేశాయి.

# గుంపుమేస్త్రికి గూఢచారి సంతోష్

**మొదటి పేజీ తరువాయి..**

గద్దర్ లాంటి నాయకులు గంటలు గంటలు గేట్ బయట వేచి చూడటం, ఈటల లాంటి ముఖ్య నేతలు పార్టీ నుంచి బయటకు రావటానికి కూడా సంతోష్ రావే కారణమని చెప్పారు. కేసీఆర్ ఫార్మ్ హౌస్ లో సగం ఇడ్లి తిన్నారా? పూర్తిగా ఇడ్లి తిన్నారా? అన్న సమాచారాన్ని కూడా గుంపు మేస్త్రీ సీఎం రేవంత్ రెడ్డికి చేరవేసేది ఆయనే అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విషయంలో తన గూఢచారికి శిక్షపడకుండా రేవంత్ రెడ్డి కాపాడుకునే పరిస్థితి ఉందన్నారు. నిజంగా చట్టం తన పని తాను చేసుకుంటూ పోతే కచ్చితంగా సంతోష్ రావు అనే దుర్మార్గుడికి శిక్ష పడుతుందన్నారు. పోలీసులు కూడా రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా తమ పని తాము చేయాలని విజ్ఞప్తి చేశారు. కనీసం ఈ కేసుతోనైనా ఉద్యమకారులను కేసీఆర్ కు దూరం చేసిన పాపం ఈ దుర్మార్గుడికి తగులుతుందన్నారు.

తాము అధికారంలో వస్తే... రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి లేకుండా చేస్తామని గొప్పలు చెప్పిన కాంగ్రెస్ నేతలు... గద్దెనెక్కిన తర్వాత ముఖం చాటేశారన్నారు. దురదుష్టమేమిటంటే గ్రామాల్లో కూడా గంజాయి, డ్రగ్స్ ఫ్రీ గా దొరికే పరిస్థితి వచ్చిందన్నారు. నిమ్స్ లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబాన్ని పరామర్శించినట్లు చెప్పారు. ఆమె పరిస్థితి కొంచెం విషమంగా ఉన్నప్పటికీ కాస్త ఇంప్రూమెంట్ ఉందన్నారు. సౌమ్య కుటుంబానికి జాగృతి తరపున అండగా ఉంటామని



భరోసా ఇచ్చారు. ఒక ఎక్సైజ్ కానిస్టేబుల్ ను చంపే ధైర్యం గంజాయి బ్యాచ్ చేసిందంటే ప్రభుత్వం అంటే వారికి ఏ మాత్రం భయం లేదని స్పష్టమవుతోందన్నారు. స్కూల్ లోకి కూడా గంజాయి, డ్రగ్స్ తీసుకొచ్చి పిల్లలను పాడు చేస్తున్నారని ఆరోపించారు. దీంతో ఆడవాళ్లే బాధితులుగా మారే పరిస్థితి ఉందన్నారు.

అ హింస ఘటనలు జరగటానికి డ్రగ్స్, గంజాయి కారణమవుతోందని చెప్పారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మత్తు వదిలి డ్రగ్స్, గంజాయి మాఫియాపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. అలాగే ఎక్సైజ్, ఫారెస్ట్ సిబ్బందికి ఆయుధాలు ఇవ్వాలన్నారు. శిక్షణలో గన్ ఫైరింగ్ లో ప్రతిభకనబర్చినా ప్రభుత్వం మాత్రం వారికి ఆయుధాలు ఇవ్వడం లేదన్నారు.

వారి వద్ద వెపన్స్ ఉంటే గంజాయి, డ్రగ్స్ మాఫియాకు కాస్త భయం ఉంటుందన్నారు. డ్రగ్స్, గంజాయి మహమ్మరిని తరిమికొట్టేందుకు జాగృతి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్, గంజాయి ముఠాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.



# గ్రేటర్ హైదరాబాద్



## న్యాయస్థానం ముందు డీకే అరుణ



**గద్వాల, జనవరి 27 (వుదయం ప్రతినిధి):**

జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ( పిఎసిఎస్) ఎన్నికలు 2020 ఫిబ్రవరిలో జరిగాయి ఆ ఎన్నికల్లో కేటీ దొడ్డి మండలం ఉమిత్యాల గ్రామానికి చెందిన స్థానిక నాయకుడు కుర్వ కర్రేప్ప తల్లి మహదేవమ్మ (ధరూరు మాజీ పిఎసిఎస్ చైర్మన్)ను బీజేపీ రంగంలోకి దించింది ఆ సమయంలో ఓటర్లను ప్రలోభపెట్టారన్న ఆరోపణలతో కేటీ దొడ్డి పోలీసులు డీకే అరుణతో పాటు మరో ఏడుగురిపై కేసు నమోదు చేశారు. చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి ఉదయ్ నాయక్ నిర్వహించిన ఎగ్జామినేషన్ ప్రక్రియలో డీకే అరుణ పాల్గొన్నారు కాగా డీకే అరుణ దాదాపు గంటన్నర పాటు కోర్టు వెలుపల మిగతా వారితో కలిసి నిలబడి న్యాయస్థానాల పట్ల తన కున్న గౌరవాన్ని వ్యక్తం చేశారు

## నేడు మార్కండేయ జయంతి

**అందోల్, జనవరి 27 (వుదయం):**



మెదక్ జిల్లా అల్లాదుర్గంలోని శ్రీ శివ భక్త మార్కండేయ 44వ జయంతిని బుధవారం నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి వీరయ్య ఓ ప్రకటనలో తెలిపారు.ఉదయం నుండి విశేష పూజలు హోమాలు అర్చనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో స్వామివారి జయంతి ఉత్సవాల్లో పాల్గొనాలని ఆశీర్వచనాలు పొందాలని ఆయన పిలుపునిచ్చారు.

# సారూ మా సమస్యను పరిష్కరించండి

- పట్టాలొచ్చి మూడేళ్లయిన చూపని పరిష్కారం



**మేడిపల్లి, జనవరి 27 (వుదయం ) :**

ప్రభుత్వాలు మారిన తమ సమస్యకు పరిష్కారం దొరకడం లేదని పర్వతాపూర్ అర్హులైన రెండు పడకల గదుల లబ్ధిదారులు సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణ చైతన్యను కలిసి తమ ఆవేదనను విన్నవించుకున్నారు,ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుడు సుందర్ రావు మాట్లాడుతూ.... గత ప్రభుత్వం మూడు సంవత్సరాల క్రితం తమను అర్హులుగా గుర్తించి పర్వతాపూర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉండడానికి పట్టాలు అందించిందని కానీ ప్రభుత్వం తమకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అక్రమ కబ్జాదారులు తమను రానివ్వకుండా తమపై దాడి చేస్తున్నారని పలుమార్లు ఉన్నతాధికారులకు విన్నవించుకున్న తమ సమస్యకు పరిష్కారం చూపడం లేదని,గత జిల్లా కలెక్టర్ అక్రమ పట్టాదారుల, కబ్జాదారుల పై చర్యలు తీసుకోని వారిని అక్కడ నుండి ఖాళీ చేయించాలని ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేసి ధర్జాగా అక్రమ కబ్జాదారులు అందులో జీవనం సాగిస్తూ ఇదేమిటని అడగడానికి వెళ్లిన లబ్ధిదారులైన మాపై భౌతిక దాడులకు దిగి భయభ్రాంతులకు గురి చేశారని, ఆయన తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గత మూడు సంవత్సరాలుగా ఇంటి అద్దె కట్టుకోలేక కుటుంబ పోషణ భారమై చాలామంది డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం తమను గుర్తించి తమ ఆవేదనను అర్థం చేసుకొని వెంటనే తమకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు తమకు ఇంపించాలని తహసీల్దారుని కోరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అర్హులైన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఐక్యవేదిక అధ్యక్షుడి ఎన్నిక

**వెల్దండ, జనవరి 27 (వు దయం) :**



మాదిగల ఐక్యవేదిక మండల నూతన కమిటీని నూతనంగా మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మాదిగల ఐక్యవేదిక వ్యవస్థాపక కమిటీ పకాడి జయప్రకాశ్,నక్కరకంటి శ్రీనివాసులు, కోయ్యల పుల్లయ్య,తక్కెళ్ళపల్లి శేఖర్,గుద్దటి ప్రభాకర్, తాండ్ర జంగయ్య,దార్ల కుమార్,దుబ్బ నాగేష్, కొమ్ముల పుష్పగిరి రావు ఆధ్వర్యంలో అధ్యక్షులుగా గొల్లోనిపల్లి గ్రామానికి చెందిన దూల సామెల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా ముంగల్శెట్టి మల్లేష్,ఉపాధ్యక్షులులుగా పోలె వెంకటేష్, మంగళగిరి శ్రీను, దుబ్బ రమేష్,కార్యదర్శులుగా మీసాల రాజు, కలకొండ మోగులయ్య, గడుసు శివ,దాసరి శివప్రసాద్,కోశాధికారిగా పకాడి శశి కుమార్,సంయుక్త కార్యదర్శులుగా ముడి లక్ష్మణ్ (బాబు), పోలె వెంకటయ్య కొమ్ము నాగయ్య, కొమ్ము జలేందర్, పకాడి రామాంజనేయులు,ప్రచార కార్యదర్శులుగా కొమ్ము రాములు, కట్ట సైదులు,తాండ్ర శ్రీను ఈదులపల్లి శ్రీను, జోగు సైదులు, మీడియా కన్వీనర్ గా దండు జగన్, సంస్కృతిక కార్యదర్శిగా నల్ల జంగయ్య లను మరో 20 మందిని కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైన మండల కమిటీకి నాయకులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పోలే అశోక్, చిన్న అంజయ్య, తలారి జంగయ్య,డీలర్ వెంకటయ్య, మల్లెపాకుల శేఖర్ ఇంకా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ మున్సిపల్‌లో నామినేషన్ల స్వీకరణ




**షాద్ నగర్, జనవరి27 (వుదయం ప్రతినిధి):**

మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. కార్యాలయం మూడవ అంతస్తులో నామినేషన్లను అధికారులు తీసుకుంటారు. ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు.

## డివిజన్ల అభివృద్ధికి సహకారం

### పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

### ఐదు కోట్ల 65 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**సంగారెడ్డి \ రామచంద్రపురం జనవరి 27 (వు దయం)**



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం భారతి నగర్, రామచంద్రాపురం డివిజన్ల పరిధిలో 5 కోట్ల 65 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. బల్దియా పరిధిలోని డివిజన్ల అభివృద్ధికి సంపూర్ణ సహకార అందిస్తున్నామని తెలిపారు. హాజరైన స్థానిక కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, డిఈ వెంకటరమణ, మాజీ కార్పొరేటర్ అంజయ్య, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, ప్రమోద్ గౌడ్, ఆయా కాలనీల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి అందజేత

**సంగారెడ్డి / పటాన్చెరు,జనవరి27 :**

ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. జిన్నారం మున్సిపల్ పరిధిలోని వావిలాల గ్రామానికి చెందిన అరేళ్ల శంకర్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన లక్ష రూపాయల విలువైన ఎల్ఓసిని మంగళవారం సాయంత్రం పటాన్చెరు లోని తన కార్యాలయంలో శంకర్ కుటుంబ సభ్యులకు అందచేశారు.



## ప్రకృతి వ్యవసాయంపై 5 రోజుల శిక్షణ

**మహబూబ్ నగర్ జనవరి 27 (వుదయం ప్రతినిధి) :**



ప్రకృతి వ్యవసాయాన్ని అమలు పరుచుటకు క్రిషి సఖి లు వెన్నెముక లాంటి వారని జిల్లా వ్యవసాయ అధికారి బి. వెంకటేష్ అన్నారు.

క్రిషి సఖి, సి ఆర్ పి (కమ్యునిటి రిసోర్స్ పర్సన్)లకు ప్రకృతి వ్యవసాయం పై జాతీయ మిషన్ లో భాగంగా మంగళవారం రైతు శిక్షణ కేంద్రం లో నిర్వహించిన మొదటి రౌండ్ శిక్షణ కార్యక్రమం ను జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమం ఈ నెల 27 నుండి 31 వరకు (5 రోజులు) నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లాలో 17 మండలాలలో, 20 క్లస్టర్ లలో ఈ పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఒక కస్టర్ అనగా 125 ఎకరాలు/125 మంది రైతులు (12 గ్రామ పంచాయితీలలో) ప్రతి క్లస్టర్ కి ఇద్దరు క్రిషి సఖీలు, సి ఆర్ పి లు మొత్తం జిల్లాలో 40 మంది క్రిషి సఖీలు ఉంటారని తెలిపారు. జిల్లాలోక్రిషి సఖిలకు శిక్షణ నివ్వడానికి ఎల్ ఎన్ ఎఫ్ ఐ గా ఈసిఓ క్లబ్, మహబూబ్ నగర్ ని ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఎకో క్లబ్ విధులు వివరిస్తూ క్రిషి సఖలకు, ఫార్మెర్ మాస్టర్ ట్రైనర్లకు, ప్రకృతి వ్యవసాయం చేయుటకు ఆసక్తి గు రైతులకు శిక్షణ కార్యక్రమాలను న్విహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.ప్రకృతి వ్యవసాయ మోడల్ డెమో ఫాం (పొలాన్ని) ని నిర్వహించడం కనీసం 3 సం. రాలుగా లుగా ప్రకృతి వ్యవసాయం చేస్తూ, 10 మంది ప్రకృతి.వ్యవసాయం చేసినా రైతులను కలిగి ఉండాలని తెలిపారు.

50 మందికి శిక్షణనిచ్చే విధంగా శిక్షణ తరగతులు, ప్రొజెక్టర్, స్క్రీన్ వంటి వీడియో పరికరాలు, భోజన శాల మొదలగునవి కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమం లో డిపిఎం అరుణ, ఏ డి ఏ పైమాపతి, మాధవి, రాంపాల్, గోపి, రాజేందర్ అర్వాల్, ఏవో టెక్నికల్ ఇపూత్ సుల్తాన, సూపర్ ట్రైనర్ మల్లారెడ్డి పొల్లన్నారు






## మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

### సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి, జనవరి27 (వుదయం ప్రతినిది):**

రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో సీఎస్, డీజీపీ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలోని 11 మున్సిపాలిటీలలో 256 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నామినేషన్ కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. నోటిఫికేషన్‌తో పాటు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా వెంకటేశం

**పాపన్నపేట, జనవరి27 (వుదయం ప్రతినిధి):**

పాపన్నపేట మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడిగా నీరుడి వేంకటేశం ను ఎంపిక చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గోవింద్ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా ఆయన మండల పరిధి లోని అబ్లాపూర్ గ్రామం నుండి ఇటీవలే సర్పంచ్ గా గెలుపొందారు. ఈసందర్భంగా వెంకటేశం ఎంపికతో మండల హస్తం శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు .



**IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE**
**CITY CIVIL COURT, AT: HYDERABAD**
**O.S No. 184 of 2026**

**BETWEEN:**

**Ms. Sonali Haware,**
Rep by Special Power of Attorney
Ms. Ashima Virmani

**...Plaintiff**

And

1. **Mandal Revenue Officer, Khairatabad**
2. **All Concerned**

**...Defendants**

**NOTICE/ SUMMONS**

Whereas the Plaintiff, **Ms. Sonali Haware,** Rep by Special Power of Attorney Ms. Ashima Virmani, have filed a suit bearing OS. No. 184 of 2026 seeking the Hon'ble Vth Junior Civil Judge, City Civil Court at Hyderabad to Declare the Plaintiff and Late Bhushan Manohar Haware as Legal Heirs of Late Manohar Pandurang Haware and Late Shalini Haware and the Hon'ble Court was pleased to order for paper publication to All concerned. Therefore All concerned & MRO Khairatabad, are hereby summoned to appear before the Hon'ble V Junior Civil Judge Court, City Civil Court at Hyderabad, in person or through an advocate on 10.02.2026 at 10.30 AM and you are hereby further directed to file your objections/ claims, if any and to produce relevant documents in support of such claims/ objections, otherwise the above matter will be heard and determined on merits in your absence.

**(BY ORDER OF THE HON'BLE COURT)**

**D. Narendar Naik,**
**Advocates for Plaintiff**
**Hyderabad, Telangana- 500034**
**Mob: 8520979445**

Place: Hyderabad
Date: 28.01.2026



"సుఖంగా బతుకడం బతుకు ప్రయోజనం కారాదు, ఉపయోగ పడడం గౌరవప్రదంగా ఉండడం బాధితుల పట్ల సానుభూతితో స్పందించడం జీవిత లక్ష్యాలు కావాలి. సుఖాన్ని పొందడమే జీవనగమ్యం కావాలనే సాధారణ విశ్వాసం ప్రశ్నించదగినది. సుఖం కోసం ఆరాట పడడం ఒక్కటే మనుగడ ఆంతర్యం ఐతే అది జీవితాన్ని అసమగ్రం చేస్తుంది. ఇతరులకు ఉపయోపడడం ద్వారానే సుఖాన్ని పొందగలం. ఇతరుల సేవలో నిమగ్నంకావడం జీవితాన్ని అర్థవంతం చేస్తుంది. మీలోపలి వ్యక్తిని అనుసరించండి, ప్రయోజనం, జీవన సమగ్రతతో కూడిన జీవితాలను అనుభవించండి. శీల సమగ్రత, ఆపదలో ఉన్నవారి యెడల సహానుభూతి, వారిని ఆ పరిస్థితి నుంచి బయటపడేయాలన్న దీక్ష జీవితాన్ని సార్థకం చేస్తాయి."

– రాల్ఫ్ వాల్డో ఎమెర్సన్

## వే'మన'పద్యం

మేక కుతుక బట్టి మెడచన్ను కుడువగా
ఆకలేల మాను నాశ గాక
లోభివాని నడుగ లాభంబు లేదయా
విశ్వదాభిరామ! వినురవేమ!



## సంపాదకీయం

# జనహితానికి అడ్డు తొలగాలి

విశ్వాసం అసాధారణమైనది, అసమానమైనది.జాతులకు దేశాలకు తెగలకు గుంపులకు చుక్కానిగా వర్ధిల్లుతున్నది. ప్రజల జీవన పథాన్ని నిర్దేశిస్తున్నది. తమ తమ సాంస్కృతిక గమనాన్ని గమ్యాలను నిర్దేశించే విశ్వాసాలను ప్రజలు అంత సులువుగా వదులుకోలేరు.ముఖ్యంగా ప్రజల మీద మత విశ్వాసాలకు గల పట్టు చాలా బలమైనది. దేవుడిని ఇంటికి అంతరంగానికి పరిమితం చేయడానికి బహిరంగ ప్రదేశాల్లో ప్రదర్శించడం ద్వారా దైవ భక్తిని చాటుకోడానికి తేడా ఉంది. మతం రాజకీయ అధికార సాధనకు పదునైన ఆయుధం అయిన తర్వాత ప్రదర్శిత భక్తి ప్రాముఖ్యం పెరిగియింది.ఇందుకు ఎవరూ అతీతులు కాలేకపోతున్నారు.దానిని ఎదిరించే వారుండరు.అయితే తమ శ్రేయస్సుకు,సంఘ పురోగతికి మత, దైవ విశ్వాసాలు తీవ్ర అవరోధంగా మారినప్పుడు ఏమి చేస్తారు. వాస్తవం చెప్పాలంటే ఆధునిక దేవాలయాలని మొదటి ప్రధాని దేశ అభివృద్ధి సారధి జవర్ లాల్ నెహ్రూ కీర్తించిన పెద్ద పెద్ద నీటి ప్రాజెక్టుల మార్గం లోని ఆలయాలను సైతం చెక్కు చెదరకుండా వేరొక చోటికి తరలించిన సందర్భా లున్నాయి. దేవుడు కూడా మనవాభ్యుదయాన్ని కోరుకొంటాడే గాని విధ్వంసాన్ని ఆశించడు. అయితే భక్తులు విశ్వాసులు కొందరు రోడ్లు, వంతెనలు, ఫ్లైఓవర్లు వంటి జనహిత ప్రాజెక్టుల దారిలో గల ఆరాధన మందిరాలను తొలగించరాదని ఆంక్షలు విధించడం చూస్తున్నాము. ఈ సందర్భంగా చెప్పుకోదగిన పరిణామం ఒకటి సంభవించింది.ప్రజల ఉమ్మడి స్థలాల మీద మతంతో విశ్వాసాలతో సంబంధమున్న కట్టడాలు సహా ఎటువంటి నిర్మాణాలు ఉండరాదని, అటువంటి దూరాక్రమణలను నోటీసు ఇచ్చి తొలగించే బాధ్యత మునిసిపల్ కమీషనర్ కు ఉన్నాయని మద్రాస్ హైకోర్టు ఈ. మధ్య ఇచ్చిన తీర్పు గణనీయమైనది. విశ్వాసులు దీనిని వ్యతిరేక దృష్టితో చూడరని ఆశించవచ్చు. పబ్లిక్ రోడ్డు మీద నెలకొన్న వేలంకణ్ణి మాత ఆలయాన్ని తొలగించాలని ఆ కట్టడం దేనికి సంబంధించించినది అనే దానితో నిమిత్తం లేకుండా దానిని తొలగించాలని జస్టిస్ వి లక్ష్మీనారాయణ తీర్పు ఇచ్చారు. రోడ్డుకు గాని వీధికి గాని మతపరమైనది కాదని ఆయన స్పష్టం చేశారు.

విశాల ప్రజాహితం సాధించుకొనే దారిలో విశ్వాసాలు అడ్డు తగలవు.ఈ విజ్ఞత ఒక్కటే సమాజాన్ని కాపాడుతుంది, నవయుగాల వైపు అడుగులు వేయిస్తుంది. రోడ్ల విస్తరణ అభివృద్ధిలో కీలక అంశం. అందుకు సహకరించడం ఆధునిక అభ్యుదయ మానవుని ఘనమైన కర్తవ్యం.

## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# భాగ్య భారతీయుల అందలం

అమెరికా అనగానే చాలామందికి ముందుగా గుర్తుకొచ్చేది అవకాశాల దేశం. విశాలమైన రహదారులు, క్రమబద్ధమైన నగరాలు, శుభ్రమైన పరిసరాలు, ఆధునిక జీవన సౌకర్యాలు, ఇవన్నీ భారతీయులను ఆకర్షిస్తున్నాయి. ఉద్యోగం, చదువు, భవిష్యత్తు, భద్రత అనే ఆశలతో వేలాది మంది భారతీయులు ఏటా అమెరికా బాట పడుతున్నారు. బయటకు చూస్తే అమెరికా జీవితం డాలర్ల వెలుగులతో, సౌకర్యాల మెరుపులతో ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తుంది. కానీ ఆ వెలుగుల వెనుక భారతీయులు ఎదుర్కొనే కష్టాలు కూడా తక్కువ కాదు. కొత్త దేశం, కొత్త సంస్కృతి, కొత్త చట్టాలు, వీటన్నింటికీ అలవాటు పడటం ఒక పెద్ద సవాలే. మొదట్లో ఒంటరితనం, భాషా సమస్యలు, ఉద్యోగ ఒత్తిడి, కుటుంబానికి దూరంగా ఉండాల్సిన బాధ అనేక మందిని వెంటాడుతూనే ఉంటుంది. చాలా కుటుంబాల్లో మొదట భర్త లేదా భార్య ఒక్కరే అమెరికాకు వస్తారు. తరువాత కొంతకాలానికి జీవిత భాగస్వామి చేరతాడు. ఆ తర్వాత పిల్లలు పుడతారు. పిల్లల పెంపకం కోసం, మానసిక భరోసా కోసం తల్లి తండ్రులు, అత్త మామలు క్రమంగా అమెరికా వస్తుంటారు. అప్పుడు ఇల్లు మళ్లీ భారతీయ వాతావరణంతో నిండుతుంది. అమ్మ చేతి వంట, నాన్న చెప్పే కథలు, అత్త మామల అనుభవాలు, ఇవన్నీ విదేశీ నేలపై స్వదేశపు సువాసనను పంచుతాయి. అయితే కాలం గడిచే కొద్దీ మార్పులు సహజం. కొందరు భారతీయులు పుట్టిన ఊరు, స్వదేశపు అనుబంధాలను క్రమంగా మరచిపోతారు. అమెరికాలోనే ఇల్లు కొనుగోలు చేసి, అక్కడే స్థిరపడతారు. పిల్లలకు అక్కడే చదువులు, ఉద్యోగాలు, పెళ్ళిళ్లు జరుగుతాయి. సిటిజన్‌షిప్ తీసుకుని, అమెరికానే తమ శాశ్వత నివాసంగా భావించే వారూ చాలామందే. ఇక్కడే ఒక ఆందోళన మొదలవుతుంది. పిల్లలు ఆంగ్ల భాషలోనే పెరిగి, తల్లిదండ్రుల మాతృభాషను సరిగ్గా మాట్లాడలేని పరిస్థితి కనిపిస్తోంది. తెలుగు, తమిళం, హిందీ వంటి భాషలు ఇళ్లలో తగ్గిపోతున్నాయి.




పండుగలు కూడా సంప్రదాయాలకన్నా సెలవుల్లా మారుతున్నాయి. మూలా లు, సంస్కృతి క్రమంగా మసకబారుతున్నాయనే భావన తల్లిదండ్రుల్లో కలుగుతోంది. అయినా, చాలా మంది భారతీయులు ఈ పరిస్థితిని ఎదుర్కొనే ప్రయత్నం చేస్తున్నారు. వారాంతాల్లో భాషా పాఠశాలలు, సాంస్కృతిక కార్యక్రమాలు, దేవాలయాలు, సంఘాల ద్వారా పిల్లలకు తమ మూలాలను పరిచయం చేస్తున్నారు. "మనం ఎక్కడ ఉన్నా మన సంస్కృతి మనతోనే ఉండాలి" అన్న భావనను పిల్లలలో నాటా లని ప్రయత్నిస్తున్నా రు. అమెరికా నేలపై మన గుళ్ళు, గోపురా లు, పండుగలు, సంప్రదాయాలు భారతీయులు ఎంతో శ్రద్ధగా పాటిస్తున్నారు. పండిత, పురోహిత వర్గం వారి సంప్రదాయాలను అనుసరించి,

> "స్వధర్మం, స్వదేశం అన్న పేరుతో జరుగుతున్న తీవ్రమైన దాడులు, వాటి పరిణామాలు, ఎందరో భారతీయులను కలవర పరుస్తూ, వారి మనుగడకు సవాలుగా మారుతోంది. ఉడుకు రక్తంలో తీసుకున్న నిర్ణయాలకు సంకోచం కూడా మరోవైపు తప్పటం లేదు. పిల్లల నిర్ణయాల కోసం, అలవాటు పడ్డ దేశాల నుండి తిరిగి భారత దేశం వెళ్ళలేక ఎందరో భారతీయులు సతమతమవడం కూడా మరోవైపు గమనించాల్సిందే. జీవితములో ఎన్నో నిర్ణయాలు, మనలో ఎందరినో సందిగ్ధంలో పడేయడం సహజమేకదా!!"

దైవికమైన పుణ్య కార్యక్రమాలు, పితృ కార్యక్రమాలలో భారతీయులకు సౌకర్యాలను కలుగ చేసి, వారి వృత్తి ధర్మం నిర్వహిస్తున్నారు. భారతీయులు ఎన్నో సమాజాలుగా ఏర్పడి, సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీతం, నాట్యం, ఇతర విషయాలలో తమ శ్రద్ధ చూపుతూ, కళాకారులను ప్రోత్సహిస్తున్నారు. మొత్తంగా చూస్తే, అమెరికా భారతీయులకు అవకాశాల వేదిక. అదే సమయంలో గుర్తింపు పరీక్ష కూడా. సౌకర్యాలు, స్థిరత్వం, భద్రత ఒకవైపు ఉంటే, సంస్కృతి, భాష, మూలాల్ని కాపాడుకోవడం మరోవైపు సవాల్‌గా మారింది. ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించగలిగినప్పుడే అమెరికాలో జీవించే భారతీయ జీవితం నిజంగా సంపూర్ణమవుతుంది.

కొన్ని కారణాల వల్ల మన వారు అమెరికా వాస్తవ్యులు, ఇతర దేశ ప్రజలను ప్రేమించి పెళ్లిళ్ళు చేసుకోవడంతో, పూర్తిగా తమ ఉనికినే కోల్పోతున్న పరిస్థితి లేకపోలేదు. స్వధర్మం, స్వదేశం అన్న పేరుతో జరుగుతున్న తీవ్రమైన దాడులు, వాటి పరిణామాలు, ఎందరో భారతీయులను కలవర పరుస్తూ, వారి మనుగడకు సవాలుగా మారుతోంది. ఉడుకు రక్తంలో తీసుకున్న నిర్ణయాలకు సంకోచం కూడా మరోవైపు తప్పటం లేదు. పిల్లల నిర్ణయాల కోసం, అలవాటు పడ్డ దేశాల నుండి తిరిగి భారత దేశం వెళ్ళలేక ఎందరో భారతీయులు సతమతమవడం కూడా మరోవైపు గమనించాల్సిందే. జీవితములో ఎన్నో నిర్ణయాలు, మనలో ఎందరినో సందిగ్ధంలో పడేయడం సహజమేకదా!! అయినప్పటికీ, తమ వొంతు సహాయం దేశానికి, తమ తల్లి తండ్రులకు, బంధువులకు అందిస్తూ, అమెరికా అందాలను ఆస్వాదిస్తూ, భారతీయతను గుండెల్లో దాచుకుని ముందుకు సాగుతున్న ఈ వలస జీవుల కథే, భాగ్య భారతీయుల అందలమే అమెరికా.

డాక్టర్ జెపి భారతీ కాజా
7989053047

## గర్జించిన 'పంజాబ్ కేసరి'

పంజాబ్, దుడుకే గ్రామంలో ఒక సాధారణ కుటుంబంలో మున్షీ రాధా కృష్ణ – గులాబ్ దేవి దంపతులకు 28 జనవరి 1865న జన్మించిన లాలా లజపతి రాయ్ చిన్ననాటి నుంచే తల్లితండ్రుల నుంచి ప్రేరణను పొంది దేశభక్తి, అంకితభావం, క్రమశిక్షణలతో పెరిగారు. స్వంత గ్రామంలో పాఠశాల విద్యను పూర్తి చేసి లాహోర్ ప్రభుత్వ కళాశాలలో న్యాయ పట్టా పొందారు. "ఆర్య సమాజ్ ఉద్యమం" నడిపిన స్వామి దయానంద్ సరస్వతి ప్రేరణతో సంఘ సంస్కర్తగా, జాతీయ భావాలను నరనరాన జీర్ణించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, రచయిత, దార్శనికుడు అయిన లాలా లజపతి రాయ్ ధైర్యసాహసాలు అనన్య సామాన్యమైనవి. బెంగాల్ విభజన, సహాయ నిరాకరణ, సైమన్ కమీషన్ వ్యతిరేక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొని వేల మంది సాధారణ ప్రజలను స్వతంత్ర పోరాటంలో పాల్గొనే విధంగా మేల్కొలిపారు. "నా శరీరంపై తెల్లోడి ప్రతి దెబ్బ బ్రిటీష్ పాలన శవపేటికకు మేకులు అవుతాయి" అనే వాక్యం లాలా లజపతి రాయ్ దేశభక్తి, భరతమాత స్వేచ్ఛలకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. స్వయం పాలన కోసం



"స్వదేశీ ఉద్యమం"లో పాల్గొన్న లాలా లజపతి రాయ్ తన మిత్రులు బాలగంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్‌లతో కలిసి "లాల్–బాల్–పాల్" అనే పేరుతో త్రయంగా పోరాటాలు కొనసాగించారు. స్వతంత్ర పోరాటంతో పాటు ప్రముఖ రచయితగా "యంగ్ ఇండియా", "ఇంగ్లాండ్స్ డెట్ టు ఇండియా", "ది స్టోరీ ఆఫ్ మై డిపోర్టేషన్" అనే ◌ుస్తకాలు రచించారు. దీనికి తోడుగా విద్య ప్రాధాన్యాన్ని ప్రచారం చేయడం, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా అవగాహన, మహిళా సాధికారత లాంటి సంఘ సంస్కరణ యజ్ఞాల్లో సమిధగా సేవలు అందించారు. అంతే కాకుండా "పంజాబ్ నేషనల్ బ్యాంక్", "గులాబ్ దేవి స్మారక ఆసుపత్రి", "సర్వెంట్స్ ఆఫ్ ది పీపుల్స్ సొసైటీ" లాంటి సంస్థలను ప్రారంభించి స్థానికపు మెప్పుపొందారు. 28 జనవరి 2026న నిర్వహించుకుంటున్న లాలా లజపతి రాయ్ జయంతి ఉత్సవాల్లో యువతరానికి ఆయన జీవిత విశేషాలను వివరించడం లేదా పోటీలు నిర్వహించడం, నివాళులు అర్పించడం, సదస్సుల నిర్వహణ, పబ్లిక్ ర్యాలీలు లాంటి కార్యక్రమాలు అనేకం చేయవచ్చు. స్వతంత్ర భారత చరిత్రలో ఒక ముఖ్య అధ్యాయంగా లాలా లజపతి రాయ్ నిలుస్తున్నారు. వారి ఆదర్శ, నిస్వార్థ, త్యాగమయ జీవితం నేటి భారతీయులకు, ముఖ్యంగా యువభారతానికి దారి దీపం కావాలని ఆశిద్దాం,

# అతి పెద్ద ఆదివాసీ వేడుక



కుంభమేళ తర్వాత అత్యధిక భక్తులు హాజరయ్యే గిరిజన జాతరను "మేడారం లేదా సమ్మక్క – సారలమ్మ జాతర"గా పిలుస్తాం. దీనినే "తెలంగాణ కుంభమేళ" అని కూడా నామకరణం చేస్తున్నారు. 1996లోనే తెలంగాణ ప్రభుత్వం మేడారం జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించింది. పూర్వ వరంగల్ జిల్లా, ప్రస్తుత ములుగు జిల్లా, తాడ్వాయా మండల కేంద్రానికి 14 కిమీ దూరంలోని మేడారం గ్రామంలో రెండేళ్లకోసారి ఈ గిరిజన జాతర పెద్ద ఎత్తున జరుగుతుంది. ఈ జాతరకు హాజరైనా భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో బెల్లాన్ని బంగారంగా సమర్పించడం, జంపన్న వాగులో స్నానాలు చేయడం పరిపాటి అయ్యింది. కులమతాలు అతీతంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే గిరిజన వనజాతర రోజు రోజుకు భక్తుల వరదలు పెరుగుతున్నాయి. దాదాపు 10 కోట్ల జనులు హాజరు అవుతారని గమనించిన తెలంగాణ ప్రభుత్వం రూ: 100



కోట్లు వెచ్చించి భారీ నిర్మాణాలు, మౌళిక వసతులు కల్పించడానికి పూనుకోవడం ముదావహం.

### వన్యమృగాల మధ్య దొరికిన దైవాంశ సంభూతురాలు సమ్మక్క

కోయ తెగకు చెందిన సమ్మక్క భర్త పగిడిద్ద రాజు, కుమార్తెలు సారలమ్మ (నాగులమ్మ), కుమారుడు జంపన్న, అల్లుడు గోవింద రాజులకు ప్రత్యేక గద్దెలు నిర్మించి పూజలు నిర్వహిస్తారు. కోరిన కోర్కెలు తీర్చి, రక్షించే దేవతలుగా వీరిని కొలుస్తారు. కీ. శ. 1260 నుంచి 1320 వరకు ఓరుగల్లును పాలించిన చక్రవర్తి ప్రతాపరుద్రుడి కాలం నుంచి ఈ జాతర జరుగుతున్నట్లు పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. మేడారం ప్రాంతాన్ని కాకతీయ రాజుల సామంతరాజుగా పగిడిద్ద రాజు పాలించే వారు. పూర్వ కరీంనగరం జిల్లా, జగిత్యాల ప్రాంతాన్ని పాలించిన మేడరాజు మేనల్లుడు పగిడిద్దరాజు. మేడరాజుకు అడవిలో పుట్ట మీద కేరింతలు కొడుతూ పాప రూపంలో సమ్మక్క కనిపించింది. సమ్మక్కకు రక్షణగా పులులు కాపలా కాస్తూ, సింహాల నుంచి రక్షించాయని, అందువల్ల ఆమెను దైవాంశ సంభూతురాలిగా భావించారు. సమ్మక్క వివాహం మేడారం ప్రాంత రాజైన తన మెనల్లుడు పగిడిద్దరాజుతో చేసారు. సమ్మక్క, పగిడిద్ద రాజు దంపతులకు సారలమ్మ, నాగులమ్మ, జంపన్న అనే ముగ్గురు సంతానం కలిగారు.

### కాకతీయ రాజులతో గిరిజన రాజుల వీరోచిత పోరాటం

నాటి కాలంలో వరుసగా 3, 4 ఏండ్ల పాటు మేడారం అనావృష్టితో కరువు కోరల్లో చిక్కుతుంది. అక్కడి ప్రజలు కాకతీయ రాజులకు పట్టం కట్టలేక పోయారు. దానితో కోపించిన కాకతీయ చక్రవర్తి ప్రతాపరుద్రుడు మేడారం సామంతరాజు పగిడిద్ద రాజుపై కోపంతో మాఘ శుద్ధ పౌర్ణమి రోజు మైడారంపై దండ యాత్రకు సైన్యాన్ని పంపించారు. కాకతీయ సైన్యానికి ఎదురుగా పగిడిద్ద రాజు, సమ్మక్క, సారలమ్మ, నాగులమ్మ, జంపన్న, గోవిందరాజులు సంపెంగ వాగు వద్ద నిలబడి భీకర పోరాటం చేశారు. ఈ పోరాటంలో సారలమ్మ, నాగులమ్మ, గోవిందరాజులు వీరమరణం పొందగా, ఓటమి అవమానాన్ని తట్టుకోలేదు సంపెంగ వాగులోకి దూకి జంపన్న మరణించాడు. గోదావరి నదికి ఉపనదిగా సంపెంగ వాగు పారుతోంది. నాటి నుంచి సంపెంగ వాగును జంపన్న వాగ అని పిలవడం జరుగుతోంది. ఇద్దరు కుమార్తెలు సారలమ్మ, నాగులమ్మ, కుమారుడు జంపన్న, అల్లుడు గోవిందరాజులు మరణించారనే వార్త విన్న తల్లి సమ్మక్క ఆవేశంతో ఈటెలు, బళ్ళాలు పట్టి కాకతీయ సైన్యాన్ని కాకవికలం చేసింది. ఈ పోరులో వెనుక నుంచి సమ్మక్కను కాకతీయ సైనికులు పొడవగా, క్రితపు ధారలతో యుద్ధ భూమి నుంచి నిష్క్రమించి చిలుకల గుట్ట వైపు వెళ్లి, వెంట వెళ్లి న తన వారికి సహితం దొరక్కుండా చిలుకలమ్మ గుట్ట వద్ద అదృశ్యం అయ్యింది. ఆమె అదృశ్యం అయిన చోట పసుపు, కుంకుమతో కూడిన కుంకుమ భరిణ దొరకడంతో దానిని సమ్మక్క దేవతగా భావించడంతో జరుగుతున్నది.

### తెలంగాణ కుంభమేళ ప్రధాన ఘట్టాలు:

ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించబడే వనదేవతల మేడారం జాతర ప్రధానంగా 4 రోజుల పాటు మహా ఉత్సవంగా జరుగుతోంది. 2026లో జనవరి చివరి వారంలో ప్రారంభం అయ్యే వనదేవతల పూజల్లో పలు ఘట్టాలు ఉంటాయి. 14 జనవరి 2026 రోజు గుడి మెలిగె పండుగ రూపంలో వనదేవతలకు ధూపదీప నైవేద్యాలతో పూజలు చేస్తారు. 21 జనవరి రోజున మండమెలిగె పండుగ పాటిస్తారు. 27 జనవరి రోజున మహబూబాబాదు జిల్లా నుంచి పగిడిద్దరాజు, కన్నెపల్లి నుంచి జంపన్న మేడారం పయనమై గద్దెలపై కొలువు తీరుతారు. జనవరి 28 రోజు కన్నెపల్లి నుంచి సారలమ్మ, కొండాయి నుంచి గోవిందరాజు, పూనుగొండ్ల నుంచి పగిడిద్ద రాజులు గద్దెలపై కొలువుతీరుతారు. 29 జనవరి రోజు చిలుకలమ్మ గుట్ట నుంచి కుంకుమ భరిణె రూపంలో సమ్మక్క దేవతను కోయ పూజారులు, భక్తుల పూనకాలు, శివసత్తుల విన్యాసాల నడుమ తీసుకువచ్చి గద్దెపై ప్రతిష్ఠిస్తారు. జనవరి 30 రోజున భక్తులు నిలువెత్తు బంగారాన్ని (బెల్లాన్ని) మొక్కులుగా గద్దెల వద్ద సమర్పిస్తారు. 31 జనవరి రోజు దేవతలు తిరిగి వనప్రవేశం చేయడంతో జాతర వేడుకలు ముగుస్తాయి. 04 ఫిబ్రవరి 2026 రోజు తిరుగువారం పండుగతో గిరిజ ఉత్సవాలు అధికారికంగా సమాప్తం అవుతాయి. తెలంగాణతో పాటు ఆంధ్ర, మహారాష్ట్ర, ఎంపీ, ఒడిసా, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్ లాంటి పలు రాష్ట్రాల నుంచి దాదాపు 10 కోట్ల మంది భక్తులు హాజరు కావచ్చని అంచనా వేస్తున్నారు. సమస్త గిరిజనుల సమారాధ్య వనదేవతలు, కష్టాలను కడతేర్చే కలియుగ దైవాలుగా. ఆపదలో ఉన్న వారిని ఆదుకునే ఆపద్బాంధవులుగా నేడు దేశవ్యాప్తంగా పేరొందింది మన అతి పెద్ద మేడారం సమ్మక్క–సారలమ్మ గిరిజన జాతర. సుశిక్షితులైన కాకతీయ సేవలకు ఎదురుగా వీరోచితంగా పోరాటం కొనసాగించి ముప్పు తిప్పలు పెట్టడం చూసిన ప్రతాపరుద్రుడు ఆశ్చర్య చకితుడయ్యాడు. ఈ తెలంగాణ కుంభమేళాను చేరి వనదేవతల దీవెనలు పొంది ఆయురారోగ్య సంపదలను పొందాలని కోరుకుందాం.



డా. బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# అంకెగౌడ.. అక్షరాల మేడ

అతడు ఒకప్పుడు బస్సు కండక్టర్‌గా పనిచేశాడు. తరువాత కొంత కాలం ఒక షుగర్ ఫ్యాక్టరీలో టైమ్‌కీపర్‌గా పని చేశారు. దాదాపు 30 ఏళ్ల పాటు ఉద్యోగం చేస్తూనే, నిశ్శబ్దంగా మరో పని కూడా చేయడం మొదలు పెట్టాడు. ఇతరులు చదివి వదిలేసిన పాత పాఠ్య పుస్తకాలు, నవలలు, నిఘంటువులు సేకరించడం ప్రారంభించాడు. దశాబ్దాల పాటు కొనసాగిన ఆ అలవాటు వల్ల చివరికి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజా గ్రంథాలయం ఏర్పాటుకు దారి తీసింది. ఇందులో 20 భాషల్లో 20 లక్షలకు పైగా పుస్తకాలు, అరుదైన మైసూరు రాజవంశానికి చెందిన పత్రాలు, పురాతన పత్రికలు ఉన్నాయి. ఆ లైబ్రరీకి ఎవరైనా వెళ్లి ఉచితంగా చదువుకోవచ్చు. లోపలికి వెళ్లిన ప్రతి ఒక్కరూ ఎంతో కొంత జ్ఞాన సంపదను పొందడం ఖాయం. విద్యార్థులు, పరిశోధకులు, రచయితలు, సివిల్ సర్వీసెస్ అభ్యర్థులు, న్యాయమూర్తులు నిత్యం అక్కడికి వెళ్తుంటారు. 'పుస్తకాలే నా శ్వాస. వచ్చే తరానికి వాటిని కాపాడటం నా బాధ్యత," అంటూ ఈ తరానికి జ్ఞానం పంచుతున్న ఆ సామాన్యుడి పేరు అంకె గౌడ. 75 ఏళ్ల వయసులో కూడా ఆయన గ్రంథాలయాన్ని నడపడమే కాదు– ––భార్యతో కలిసి ఇక్కడ నివసిస్తున్నారు. ఎందుకంటే ఆయనకు పుస్తకాలు హాబీ కాదు. అవి ఒక బాధ్యత.



తన జీతంలో దాదాపు 80 శాతం, మైసూరులోని తన ఇల్లు ఈ గ్రంథాలయ నిర్మాణానికి ఖర్చు చేశా రు. ఈ అపూర్వమైన కృషి కి భారత్ ప్రభుత్వం ఆయనను పద్మశ్రీతో సత్కరించి, పద్మ అవార్డు కే ఎనలేని కీర్తిని తెచ్చింది. ఇలాంటి సామాన్యుడిని అవార్డుల కమిటీ కి నామినేట్ చేసిన కర్నాటక ప్రభుత్వాన్ని, నిండు మనసుతో గుర్తించిన ప్రధాని మోడీ గారికి చేతులెత్తి నమస్కరించాలి. ఇదొక్కటే కాదు ఈ సారి పద్మ అవార్డులన్నీ దాదాపు సమాజ హితులకే ఇవ్వడం కేంద్ర ప్రభుత్వంపై. మరింత గౌరవాన్ని పెంచింది.

ఐతే ఇక్కడ ఒక సందేహం వెంటాడుతోంది... ఇలాంటి అద్భుతాలు చేస్తున్న వారు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో లేరా?

ఒక సారి ప్రకాశం జిల్లా వేటపాలెం వైపు చూడండి. 108 ఏండ్ల చరిత్రకు సాక్షిగా కనిపిస్తుంది సారస్వత నికేతన్ గ్రంథాలయం. తెలుగులో ముద్రణ మొదలైనప్పటి నుండి నేటి వరకు దాదాపు లక్షకు పైగా పత్రికలు, అపూర్వమైన గ్రంథాలు , దినపత్రికల తొలి సంచికలు ఇక్కడ చూడవచ్చు. వాటిని భద్ర పరచడంలో కూడా ఈ గ్రంథాలయానికి ...సమున్నత స్థానం ఉంది. 1942 నుండి ప్రారంభమైన ఆంధ్రపత్రిక , ఆంధ్రప్రభ తొలి ప్రతి నుండి ఇక్కడ సంపుటాలుగా భద్రపరిచారు. 50 వేల తెలుగు, సంస్కృతి, చారిత్రక పుస్తకాలు, 28వేల ఇంగ్లీషు, 2వేలు హిందీ , వెయ్యి ఉర్దూ తదితర గ్రంథాలున్నాయి. తెలుగు భాషా పరిశోధన పై పరిశోధనలు చేసే వారికి ఇదొక ప్రయోగ శాల.

1929లో ఏప్రిల్ 18న మహాత్మాగాంధీ ఈ గ్రంథాలయాన్ని సందర్శించి గుర్తుగా తన చేతికర్రను వదిలి వెళ్లారు. ఇప్పటికీ అది భద్రంగా ఉంది. తూరుపు కనుమల్లో కరకవలస అనే కుగ్రామం. అక్కడి గ్రామస్తులు అంతరించి పోతున్న 40 రకాల అరుదైన వరి వంగడాలను కాపాడుకుంటున్నారు. ఎలాంటి రసాయనాలు లేకుండా తమ పూర్వీకులు పండించిన పంటలు అవి. షుగర్ బీపీలను దరి చేరనివ్వని ఔషధ గుణాలున్న పంటలను కొండవాలులో తమకున్న చిన్న కమతాల్లో మెట్లు కట్టి సాగు చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా, పెన్ గంగాతీరం మణియాపూర్ . పొలాలకు ఊరికి మధ్య పెద్ద వాగు అడ్డంగా ఉంది. పొలాలకు వెళ్లాలన్నా, పండిన పంటను ఇంటికి తెచ్చుకోవాలన్నా వాగు దాటి వెళ్లాల్సిన పరిస్థితి, వానాకాలం అయితే దాటడానికి కూడా అవకాశం ఉండదు. అలాంటి పరిస్థితుల్లో గంగారామ్ (80) ఒక్కడే తీగల వంతెన కట్టాడు. ఊరంతా ఆ వంతెన మీద నడిచి వెళ్లి పొలం పనులు చూసుకుంటున్నారు. చేనుకు దారి కోసం చెమటను వంతెనగా మార్చిన ఆ వ ద్ధుడిని గౌరవించడం తెలంగాణ కు గర్వకారణం కాదా? ఇలాంటి మనుషులను రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి అవార్డులకు నామినేట్ చేస్తే తెలుగు రాష్ట్రాలకే కీర్తిప్రతిష్టలు!



వీరిని మరిచారు



మోహన్



# జాతీయం-అంతర్జాతీయం



## ఇయు- భారత్ ఎఫ్‌టిఎను ఆహ్వానించిన అమిత్ షా

**న్యూఢిల్లీ, జనవరి 27:**

భారతదేశ అత్యంత వ్యూహాత్మక ఆర్థిక భాగస్వామ్యాలకు సంకేతంగా ఇయు భారత్‌ల మధ్య ముగిసిన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం గురించి ఇరు పక్షాలూ ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రపంచంలోనే అతిపెద్ద నాలుగవ ఆర్థిక వ్యవస్థకు, రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థకూ మధ్య జరిగిన ఈ ఒప్పందం సంచలనాత్మకం కావడంలో ఆశ్చర్యం లేదు. ఈ నేపథ్యంలోనే భారత్, ఇయుల మధ్య జరిగిన వాణిజ్య ఒప్పందాన్నిచారిత్రికమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కొనియాడారు. భారత అంతర్జాతీయ వాణిజ్య కార్యకలాపాలలో భారత్‌ఇయు వాణిజ్య ఒప్పందం ఒక గొప్ప నిర్వచనీయ క్షణమని ఆయన ఎక్స్‌పై చేసిన పోస్టులో పేర్కొన్నారు.



ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దౌత్యపరమైన దార్శనికతనుప్రతిఫలిస్తుందని, విశ్వసనీయ, సమతుల, పరస్పర ప్రయోజనకరమైన భాగస్వామ్యం ద్వారా ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని బలోపేతం చేస్తుందని అని ఆయన అన్నారు. కాగా, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఇది చారిత్రిక దినమని పేర్కొన్నారు. ఈ ఒప్పందం అంతర్జాతీయ వాణిజ్యంలో పెను మార్పులు తెస్తూ, ప్రపంచ జనాభాలో 30శాతం ప్రజలను, 25శాతం ప్రపంచ వాణిజ్యాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. ప్రపంచ చరిత్రలోనే ఈ ఒప్పందం అతిపెద్దదని, మహారాష్ట్ర సహా భారత్‌కు ప్రయోజనకారి అని ఆయన అన్నారు.

**ఎఫ్‌టిఎను ఆహ్వానించిన ఐర్లాండ్**

ఈ వాణిజ్య ఒప్పందాన్ని ఆహ్వానిస్తూ, ఆర్థిక వృద్ధికి వాణిజ్య ఒప్పందాలు కీలకమని ఐర్లాండ్ రాయబారి కెవిన్ కెల్లీ అభిప్రాయపడ్డారు. ఒక సామాన్య మార్కెట్‌లో భాగం కావడంలో ఉన్న విలువ ఐర్లాండ్‌కు తెలుసంటూ,

దారిద్ర్యం నుంచి సంపన్నత వరకూ ఐర్లాండ్ చేసిన ప్రయాణం ఇందుకు అద్దం పడుతుందన్నారు. తక్కువ సుంకాలు వాణిజ్యం పెరిగేందుకు, వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చేందుకు, భారత్, యూరోప్‌లలో ఉన్న కంపెనీలకు, ఉత్పత్తిదారులకు ఉపయోగపడతాయని ఆయన అన్నారు.



## మోదీ ఎక్స్ పోస్ట్‌ను వక్రీకరించిన గ్రోక్

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విటర్) ఏఐ టూల్ గ్రోక్ పై తాజాగా వివాదం చెలరేగింది. రిపబ్లిక్ డే సందర్భంగా మాల్దీవుల నుంచి వచ్చిన శుభాకాంక్షలకు ప్రధాని మోదీ ఇచ్చిన రిప్లై పోస్టు అర్థాన్నే గ్రోక్ మార్చేసింది. దౌత్యపరమైన సందేశాన్ని వక్రీకరించింది. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. 77వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని మాల్దీవులు అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు శుభాకాంక్షలు చెప్పారు. దీనిపై మోదీ ధన్యవాదాలు చెప్తూ..ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఇరుదేశాల్లోని ప్రజల ప్రయోజనాల కోసం కలిసి పనిచేస్తామని రాసుకొచ్చారు. దివేహి (మాల్దీవులు అధికారిక భాష)లో ఆ పోస్టు పెట్టారు. అయితే గ్రోక్ మోదీ సందేశాన్ని పూర్తిగా మార్చేసింది. పూర్తి భిన్నమైన అర్థంలో ఆంగ్లంలోకి అనువాదం చేసింది. "మాల్దీవుల్లో భారత 77వ స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. అందులో మాల్దీవుల ప్రభుత్వం పాల్గొంది. ఈ ప్రభుత్వం భారత వ్యతిరేక ప్రచారాల్లో పాల్గొంది" అని ఇరుదేశాల సంబంధాలను దెబ్బతీసేలా అనువదించింది. గణతంత్ర దినోత్సవం పదం స్థానంలో స్వాతంత్ర్య దినోత్సవంగా ట్రాన్స్ లేట్ చేసింది.

**వుదయం, (ఎయంఎస్ ప్రతినిధి):**

ఇరుదేశాల సంబంధాలను దెబ్బతీసేలా ఉన్న ఈ అనువాదం వివాదాస్పదమవుతోంది. ఏఐపై పూర్తిగా ఆధారపడితే ప్రమాదం తప్పదని నెటిజన్లు పోస్టులు పెడుతున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఏఐ ఫీచర్లన్నీ ప్రయోగదశలోనే ఉన్నాయని సంబంధిత సంస్థలు చెప్తున్నప్పటికీ.. ఇలాంటి సున్నితమైన అంశాలు సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతుంటాయి. కాగా.. మహిళలు, చిన్నారుల అసభ్య చిత్రాలను గ్రోక్ సృష్టిస్తుందంటూ ఇప్పటికే భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దిద్దుబాటు చర్యలు చేపట్టిన ఎక్స్.. గ్రోక్‌లో ఫొటోలను ఇబ్బందికరంగా మార్చే అవకాశం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది.

## హృద్రోగి ప్రాణాలు కాపాడిన భారత కోస్ట్ గార్డ్



**వుదయం, జనవరి 27 (ఎఎంఎస్):**

ఇంటర్నెట్ డెస్క్: లక్షద్వీప్‌లోని అగాట్టీ ద్వీపంలో ప్రాణాలతో పోరాడుతున్న ఓ వ్యక్తిని భారత తీర రక్షకదళం రక్షించింది. అగాట్టీ ద్వీపంలోని 55 ఏళ్ల వ్యక్తికి గుండెపోటు రావడంతో లక్షద్వీప్ అడ్మినిస్ట్రేషన్ ఎస్‌వోఎస్ ద్వారా భారత కోస్ట్‌గార్డ్‌కు సమాచారం ఇచ్చింది. వెంటనే స్పందించిన తీర రక్షకదళం ఆ వ్యక్తిని ఆఘమేఘాల మీద కొచ్చికి తరలించింది. హృద్రోగిని అగాట్టీ ద్వీపం నుంచి తరలిస్తున్న సమయంలో విమానంలోనే మొబైల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో వైద్య బృందం ప్రథమ చికిత్స అందించినట్లు తెలిపారు.

అనంతరం అతడిని కొచ్చిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించామని కోస్ట్‌గార్డ్ అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం అతడు చికిత్స పొందుతున్నాడు. లక్షద్వీప్‌లో మెడికల్ ఎమర్జెన్సీ సంభవించినప్పుడు వెంటనే స్పందించేందుకు వీలుగా భారత తీర రక్షకదళం మెడికల్ ఎవాక్యుయేషన్ ఆపరేషన్‌లను చేపడుతుందని.. ఈ నెలలో ఇద్దరు వ్యక్తులను వైద్యం కోసం ఎయిర్ లిఫ్ట్ చేసిందని అధికారులు తెలిపారు.

## టోల్ సిబ్బంది వేధింపులంటూ ఆర్మీ మాజీ కమాండో ఆరోపణలు



**వుదయం, జనవరి 27 (ఎఎంఎస్):**

దివ్యాంగుడైన మాజీ ఆర్మీ కమాండర్‌ను టోల్ కట్టాలని టోల్ సిబ్బంది అడ్డుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తనకు టోల్‌గేట్ వద్ద మినహాయింపులు ఉన్నప్పటికీ కర్ణాటకలోని శాస్తాన్ టోల్ ప్లాజాలోని సిబ్బంది తనను అడ్డుకున్నారని, ఆర్మీ మాజీ కమాండో శ్యామరాజ్ వీడియోలో ఆరోపించారు. డబ్బులు చెల్లించాలంటూ సిబ్బంది వేధించారన్నారు. గతంలో భారత సైన్యం నిర్వహించిన 'ఆపరేషన్ పరాక్రమ్'లో భాగంగా విధులు నిర్వహిస్తున్న సమయంలో రెండు కాళ్లు కోల్పోయినట్లు తెలిపే అన్ని పత్రాలు సమర్పించినప్పటికీ టోల్‌గేట్ ఉద్యోగులు మినహాయింపు ఇవ్వడానికి నిరాకరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్మీలో దేశ ప్రజల కోసం సేవలందించిన తన త్యాగానికి అర్థం లేదా అంటూ టోల్ సిబ్బందిని ప్రశ్నించారు. సిబ్బంది తీరుపై కేంద్ర రవాణా మంత్రి నితిన్ గడ్కరీ స్పందించాలని శ్యామరాజ్ కోరారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో భారత జాతీయ రహదారి అథారిటీ (NHAI) స్పందించింది. మాజీ ఆర్మీ అధికారిని అక్కడి సిబ్బంది నిబంధనల మేరకే అనుమతించలేదని తెలిపింది. ప్రస్తుతం ఆర్మీలో ఉన్న సిబ్బందికి మాత్రమే టోల్ మినహాయింపు ఉంటుందని.. మాజీ ఆర్మీ అధికారులకు ఎటువంటి మినహాయింపులు ఉండవని స్పష్టం చేసింది.

## డ్రగ్స్ స్మగ్లర్ అరెస్టు





**న్యూఢిల్లీ, జనవరి 27 (ఎయంఎస్):**

గత ఏడాది నేపాల్‌లో చోటు చేసుకున్న హింసాత్మక జెన్ జీ నిరసనల్లో నేపాల్ జైలు నుంచి తప్పించుకున్న ఒక భారతీయ మాదకద్రవ్యాల స్మగ్లర్‌ను మంగళవారం నాడు అహ్మదాబాదులో అరెస్టు చేశారు. అహ్మదాబాద్‌లోని కాగడాపీట్ ప్రాంతంలో తనకు మాదక ద్రవ్యాలను సరఫరా చేసే వ్యక్తి అత్తగారింట్లో ధర్మేష్ చునారా దాక్కొని ఉండటాన్ని కనుగొన్నారు. గత ఏడాది అతడు దాదాపు 13 కోట్ల విలువైన 13కిలోల హైబ్రిడ్ గాంజాను బాంగ్‌కాక్ నుంచి అక్రమంగా రవాణా చేసేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో అతడిని నేపాల్‌లోని ఖాట్మండు విమానాశ్రయంలో అరెస్టు చేశారు. తదనంతరం అతడిని జైలుకి పంపారు. అయితే, జెన్ జీ ఉద్యమం సమయంలో స్థానిక యువకులు జైల్లోకి ప్రవేశించినప్పుడు, చునారా మొత్తానికి తప్పించుకొని, అహ్మదాబాద్ చేరుకున్నాడు. సామాజిక మాధ్యమ వేదికలను ప్రభుత్వం నిషేధించడంతో ప్రారంభమైన నిరసనలు, త్వరలోనే అవినీతికి వ్యతిరేకంగా విస్తృతమైన ఉద్యమంగా

పరిణమించడంతో నాటి ప్రధానమంత్రి కెపి శర్మ ఓలీ రాజీనామా చేయక తప్పలేదు. ఈ అశాంతిలో దాదాపు 75మంది మరణించారు. ఉద్యమం సద్దుమణిగిన అనంతరం, నేపాలీ అధికారులు తమ జైళ్ల నుంచి తప్పించుకున్న పలువురు భారత జాతీయుల వివరాలను న్యూఢిల్లీతో పంచుకున్నారు. అతడిని ఎలా నిర్బంధంలోకి తీసుకున్నారు?మంగళవారం నాడు చునారా అదృష్టం తిరగబడింది. నెలల తరబడి గాలింపుల అనంతరం నిర్దిష్ట సమాచారం మేరకు అహ్మదాబాద్ క్రైం బ్రాంచ్ అతడు కాగడాపీట్‌లో ఉన్నాడని గుర్తించి, అరెస్టు చేసింది. నేపాల్ గుండా భారత్‌కు గాంజాను అక్రమంగా రవాణా చేయడంలో చునారా పాల్గొన్నాడని పోలీసులు కనుగొన్నారు. అతడు అహ్మదాబాద్‌లో కూడా అటువంటి ఆపరేషన్ చేసేందుకు యత్నిస్తున్నాడా అనే విషయంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పెరుగుతున్న అప్పులు, ఆర్థిక ఇబ్బందుల కారణంగా అతడు మాదకద్రవ్యాల వ్యసనానికి లోనయ్యాడని పోలీసులు తెలిపారు.

క్రైం బ్రాంచ్ జాయింట్ కమిషనర్ శరద్ సింఘాల్ అతడి అరెస్టును ధృవీకరిస్తూ, ఇదే కేసుకు సంబంధించి సూరత్‌కు చెందిన మరొక నిందితుడు ఇంకా తప్పించుకు తిరుగుతున్నాడని తెలిపారు.

ఇప్పుడు చునారాను కేంద్ర ఏజెన్సీకి అప్పగించనున్నారు, తదనంతరం అతడిని నేపాల్‌కు అప్పగిస్తారు.

## ఇరాన్‌పై దాడికి అమెరికా యుద్ధనౌక సిద్ధం..!



**న్యూఢిల్లీ, జనవరి 27 (ఎయంఎస్):**

పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు కమ్ముకొంటున్నాయి. అగ్రరాజ్యానికి చెందిన యుద్ధ విమాన వాహక నౌక యూఎస్ఎస్ అబ్రహం లింకన్ తాజాగా పశ్చిమాసియాకు చేరుకుంది. దీంతో ఇరాన్‌పై యూఎస్ ఏ క్షణాన దాడి చేస్తుందోనన్న భయాందోళనలు నెలకొన్నాయి. అబ్రహం లింకన్‌తో పాటు యూఎస్ఎస్ ఫ్రాంక్ ఈ పీటర్సన్ జూనియర్, యూఎస్ఎస్ స్ప్రూయాన్స్ డెస్ట్రాయర్లు, యూఎస్ఎస్ మిషెల్ మార్ఫీ కూడా ఇక్కడికి చేరుకున్నాయి. అమెరికాకు చెందిన సెంట్రల్ కమాండ్ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. ప్రాంతీయ భద్రత, స్థిరత్వం కోసం దీన్ని మోహరించినట్లు పేర్కొంది. ఈ బృందం ఇరాన్ సరిహద్దుల్లోని అరేబియా సముద్రంలో కాకుండా.. హిందూ మహాసముద్రంలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈ పరిణామాలతో ఈ ప్రాంతంలో అమెరికా సైనిక సిబ్బంది సంఖ్య మరింత పెరిగింది.

ఇదిలాఉండగా.. పెంటగాన్ పలు ఫైటర్ జెట్‌లు, మిలిటరీ కార్గో విమానాలను ఈ ప్రాంతానికి తరలించనున్నట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇరాన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జరిగిన ఘర్షణల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఆందోళనకారులకు మద్దతుగా నిలిచిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. వారికి వ్యతిరేకంగా ఇరాన్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటే జోక్యం చేసుకుంటామని హెచ్చరించారు. ఈ క్రమంలో భారీగా తమ సైన్యాన్ని ఇరాన్ దిశగా పంపినట్లు ప్రకటించారు. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి.

**అమెరికా చర్చలకు సిద్ధం..!**

ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ చర్చించాలనుకుంటే అమెరికా అందుకు సిద్ధంగా ఉందని అగ్రరాజ్యానికి చెందిన అధికారి ఒకరు పేర్కొన్నారు. చర్చలు ముందుకుసాగేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో టెహ్రాన్‌కు ఇప్పటికే తెలుసని అన్నారు.

## మెరికా లేకుంటే ఐరోపాకు రక్షణేదీ..

### నాటో చీఫ్ హెచ్చరికలు

**వుదయం, జనవరి 27 (ఎఎంఎస్):**

గ్రీన్‌లాండ్ వ్యవహారంలో ఐరోపా కూటమి, అమెరికాల మధ్య విభేదాలు తలెత్తిన వేళ..నాటో చీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అగ్రరాజ్యం మద్దతు లేకపోతే యూరప్‌కు రక్షణే లేదని హెచ్చరించారు. బెల్జియంలో ఈయూ చట్టసభ్యులతో జరిగిన సమావేశంలో నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే ఈ విషయం గురించి ప్రస్తావించారు.

"అమెరికా సాయం లేకుండానే యూరోపియన్ యూనియన్ లేదా ఐరోపా తనను తాను రక్షించుకోగలదని ఎవరైనా అనుకుంటే.. అలాగే భ్రమపడుతూ ఉండండి. ఎందుకంటే అది సాధ్యమయ్యే పని కాదు. ఐరోపాకు ఆత్మరక్షణ చేసుకునే సామర్థ్యం లేదు. ఒకవేళ ఈ విషయంలో సొంతంగా నిలబడాలనుకుంటే.. ఐరోపా దేశాలు రక్షణపై వ్యయాలను పెంచాల్సి ఉంటుంది. అయితే, ఐరోపా, అమెరికా పరస్పరం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది" అని మార్క్ రుట్టే వెల్లడించారు.



గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుంటామన్న ట్రంప్ హెచ్చరికలతో అమెరికా, ఐరోపా దేశాల మధ్య బంధం బీటలు వారిన సంగతి తెలిసిందే. గ్రీన్‌లాండ్‌కు మద్దతిస్తున్న ఐరోపా దేశాలపై సుంకాలను విధిస్తానని ట్రంప్ బెదిరింపులు కూడా చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో నాటో చీఫ్ మార్క్ రుట్టే.. అగ్రరాజ్య అధ్యక్షుడితో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. గ్రీన్‌లాండ్, ఆర్కిటిక్ ప్రాంత భవిష్యత్తు ఒప్పందానికి వీరు ఓ ఫ్రేమ్‌వర్క్ రూపొందించారు. దీంతో సుంకాలపై తన నిర్ణయాన్ని ట్రంప్ వెనక్కి తీసుకున్నారు.






## ట్రంప్ ఇమిగ్రేషన్ విధానాలపై అమెరికాలో అసంతృప్తి



**వుదయం, జనవరి 27 (ఎఎంఎస్):**

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇమిగ్రేషన్ విధానాలపై అమెరికన్లు అసంతృప్తితో ఉన్నారు (Immigration policy). ఈ అంశంలో ట్రంప్ నిర్ణయాలకు ప్రజల మద్దతు భారీగా తగ్గింది. రాయిటర్స్‌ఇప్సాస్ నిర్వహించిన పోల్‌లో ఈ విషయం వెల్లడైంది. వలసలపై ఆయన తీసుకుంటున్న కఠినచర్యలు చాలాదూరం వెళ్లాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. వలసదారుల్ని అడ్డుకోవడానికి అమెరికా లోని పలు ప్రాంతాల్లో ట్రంప్ యంత్రాంగం ఇమిగ్రేషన్ ఏజెంట్లను మోహరించింది. దీనికి నిరసనగా జరిగిన ఘర్షణల్లో ఆ ఏజెంట్ల చేతిలో శనివారం మినియాపొలిస్‌లో మరో అమెరికా పౌరుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనకు ముందు, తర్వాత అంటే శుక్రవారం నుంచి ఆదివారం మధ్య ఈ పోల్ చేపట్టగా.. ట్రంప్ నిర్ణయాలను ఆమోదించేవారి సంఖ్య తగ్గిపోయింది. తాజాగా 39 శాతం మంది ఆమోదించగా.. అంతకుముందు ఆ రేటు 41 శాతంగా ఉంది. 53 శాతం మంది ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి వలసలకు సంబంధించిన నిబంధనలను కఠినతరం చేశారు. ఈ విషయంలో తొలుత ఆయనకు ప్రజల నుంచి భారీ ఆమోదం లభించింది. గత ఫిబ్రవరిలో 50 శాతం మంది ఆయన విధానాలకు అనుకూలంగా స్పందించడం గమనార్హం.

## అధికారులు జవాబుదారితనంగా ఉండాలి



- ఆర్టిఐ క్యాలెండర్ ఆవిష్కరణలో మహదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు.

**జయశంకర్ భూపాలపల్లి, జనవరి 27(వుదయం):**

ప్రభుత్వ అధికారులు జవాబుదారీత నంగా ఉండాలని మహదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం యునైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టీఐ 2026 నూతన క్యాలెండర్ ను మహదేవపూర్ పోలీస్ స్టేషన్లో సిఐ ఆవిష్కరించారు.ఈ సందర్బంగా మాట్లాడారు సమాచార హక్కు చట్టం అవినీతి అక్రమాలకు తావు లేకుండా ఎంతో ఉపయోగపడు తుందన్నారు.గ్రామాల అభివృద్ధికి,పా లనలో పారదర్శకత స,హ చట్టంతోనే సాధ్యమన్నారు.సహచట్టం సామాన్యు డికి ఒక వజ్రాయుదం లాంటిదన్నారు .ఈ కార్యక్రమంలో ఆర్టీఐ కాటారం సబ్ డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్,జిల్లా కమిటీ సభ్యుడు ముక్కెర వెంకటస్వామి గౌడ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రగతిశీల నగరం ఖమ్మం



- రోడ్ల విస్తరణతోనే సుందర నగరం
- రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- రజక భవన్ నిర్మాణానికి శంకుస్థాపన
- పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రారంభం

**ఖమ్మం, జనవరి 27 (వుదయం) :**

ప్రశాంత, పచ్చని, ప్రగతిశీల నగరంగా ఖమ్మం రూలకల్పనకు అన్ని చర్యలు చేపట్టనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక 36వ డివిజన్ లో రూ.63 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న రజక భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన, రూ.2.43 కోట్ల వ్యయంతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనా నికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడు తూ.. నగరంలో అన్ని మౌలిక సదుపా యాల కల్పన చేస్తున్నట్టు తెలిపారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డా క్టర్స్, సిబ్బందిని పెంచి, 12 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజారో గ్యం కోసం పట్టణ పీహెచ్‌సీల ఏర్పాటు చేశామన్నారు. పట్టణ పీహెచ్‌సీలతో జిల్లా కేంద్ర ఆసుపత్రికి లోడ్ తగ్గుతుం దన్నారు. ఆరోగ్య కేంద్ర సేవలు పూర్తి స్థాయిలో వినియోగించుకుంటే మధ్య తరగతి, పేద వారికి ఉపయోగం కలుగు తుందన్నారు. కోట్ల రూపాయలు ఉన్నా రహదారులు ఇరుకుగా ఉంటే ఏమి ఉపయోగం లేదని, జనాభాకు తగ్గట్టు రహదారుల విస్తరణ చేస్తే, వ్యాపారం బాగా ఉంటుందని, విలువ పెరుగుతుం దని, నగరం అందంగా తయారవుతుం దని తెలిపారు. రోడ్ల విస్తరణతోనే మీ ఆస్తులకు విలువ ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవని మంత్రి అన్నారు. కస్బా బజార్ విస్తరణతో బ్రాండెడ్ షోరూమ్‌లు వచ్చా యని తెలిపారు. చుట్టుపక్కల జిల్లాల వారు ఖమ్మంలో నివసించేలా మౌలిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. విస్తరణలో కోల్పోయిన వారికి అన్ని విధాలా న్యాయం చేస్తామన్నారు. ఖమ్మం నగరంలో అన్ని కులాలు, వర్గాల వారు సామరస్య జీవనం ఉండేలా ఖమ్మం నగరాభివృద్ధి చేయాలని మంత్రి అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహా రావు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లుకు మంత్రి తుమ్మల పరామర్శ

**ఖమ్మం, జనవరి 27 (వుదయం బ్యూరో) :**



58వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు బైక్ యాక్సిడెంట్‌కు గురై కాల్ ఫ్యాక్చర్ అయింది. ఈ విషయం తెలుసుకొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయన నివాసంలో పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలన్నారు. మంత్రి వెంట పరామర్శించిన వారిలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం మున్సిపల్ నగర్ మేయర్ పూనుకొల్లు నీరజ, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, 58వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పురపోరుకు మోగిన నగారా




- ఫిబ్రవరి 11న పోలింగ్.. 13న ఫలితాలు
- నేటి నుంచే నామినేషన్లు
- తక్షణమే ఎన్నికల కోడ్ అమలు

**ధర్మపురి, జనవరి 27(వుదయం):**

మున్సిపల్ ఎన్నికలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఎప్పుడె ప్పుడా అని ఎదురుచూస్తున్న పురపాలక ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఐ.రాణి కుముదిని మంగళవారం ప్రకటించారు. జగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీ ల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ వెల్లడించారు. ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహించి, 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడించనున్నట్లు తెలిపారు. షెడ్యూల్ విడుదలతో ఎన్నికలు జరగనున్న పట్టణ ప్రాంతాల్లో తక్షణమే ఎన్నికల నియమావళి అమల్లోకి వస్తుంది.ఎన్నికల ప్రక్రియకు సంబంధించి జనవరి 28న రిటర్నింగ్ అధికారులు నోటిఫికేషన్లు జారీ చేయనున్నారు.జనవరి 28 నుంచి 30 వరకు ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 వరకు నామినేషన్ల స్వీకరణ.జనవరి 31న ఉదయం 11 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన. ఉపసంహారణకు గడువు ఫిబ్రవరి 3న మధ్యాహ్నం 3 గంటల వరకు ఉంటుంది. పోలింగ్ తేదీ ఫిబ్రవరి 11న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు,ఫలితాల లెక్కింపు ఫిబ్రవరి 13న ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ అనంతరం ఫలితాలు వెల్లడి.ఏవైనా కారణా లతో పోలింగ్‌కు అంతరాయం కలిగితే ఫిబ్రవరి 12న రీపోలింగ్ నిర్వహిస్తామని కమిషన్ స్పష్టం చేసింది.ఈసారి కూడా మున్సి పల్ ఎన్నికలను బ్యాలెట్ పేపర్ విధానంలోనే నిర్వహించను న్నారు. వార్డు వారీగా ఓటర్ల జాబితాను ఇప్పటికే సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థుల వ్యయ పరిమితిపై కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల షెడ్యూల్ వెలువ డడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ వంటి ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు ముమ్మరం చేశాయి. పట్టణ రాజకీయాలు మరోసారి హోరెత్తనున్నాయి.

## మున్సిపల్ ఎన్నికల్లో

# కాంగ్రెస్ అభ్యర్థులను దీవించండి

- 1.03 కోట్ల కుటుంబాలకు సన్నబియ్యం
- రాష్ట్రంలో పెరుగుతున్న ఉపాధి అవకాశాలు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**మధిర, జనవరి 27 (వుదయం) :**



మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను దీవించి.. ప్రజలు భారీ మెజార్టీ అందించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. మంగళవారం డిప్యూటీ సీఎం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు అంతా ఉమ్మడి కుటుంబంలో భావించి ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడానికి కృషి చేయాలని కోరారు. అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో పట్టణ ప్రాంతాల్లో రకరకాల ప్రణాళికలతో నివసిస్తున్న పేద, మధ్యతరగతి వర్గాల అభివృద్ధికి అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని 2047 విజన్ డాక్యుమెంట్ ప్రకారం త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడమే లక్ష్యంగా ప్రపంచంతో పోటీ పడేందుకు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి.పట్టణ ప్రాంతాల్లో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు మెప్మా ద్వారా మున్సిపాలిటీల్లో మహిళలకు రూ.6000 కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేశామన్నారు. తెలంగాణ రాష్ట్రం రాజ్యాంగ అభివృద్ధి చెందుతుందని.. అందులో భాగంగా ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున పెరుగుతున్నాయి. క్యూర్, ప్యూర్, రేర్ పాలసీని రూపొందించి.. హైదరాబాద్ బయట మున్సిపాలిటీల పరిధిలో అనేక క్లస్టర్లుగా విభజన చేసి అభివృద్ధి ప్రణాళికలు తయారు చేశామన్నారు. రూరల్ అగ్రి రీజనల్ ఎకానమీ ద్వారా వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు నెలకొల్పి మున్సిపాలిటీల సమీపంలోని గ్రామాల్లో ఉపాధి, ఆదాయం పొందేలా చేయడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు. గ్రామాల్లో ఉత్పత్తులకు మున్సిపాలిటీల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవసాయ ఉత్పత్తుల విలువను పెంచడమే ప్రభుత్వ కర్తవ్యమన్నారు. గతంలో రేషన్ కార్డుల కోసం చూసి చూసి అలసిపోయిన వారందరికీ కొత్తగా రేషన్ కార్డులు పంపిణీ చేశామని చెప్పారు. రాష్ట్రంలో 1.15 కోట్ల కుటుంబాలు ఉండగా 1.03 కోట్ల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకొని అల్ప ఆదాయ వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేసి.. వినియోగదారుల తరపున విద్యుత్ శాఖకు ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాము. హైదరాబాద్ పట్టణంలోనే కాకుండా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో స్కిల్ డెవలప్మెంట్ కోసం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేశాం. ప్రపంచ స్థాయి విద్యను పేద బడుగు బలహీన వర్గాలకు అందించేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. దివ్యాంగులకు రూ.100 కోట్లు ఖర్చు చేశాం..గత ప్రభుత్వం పది ఏళ్లలో దివ్యాంగులకు చేయలేనటువంటి పనులని ప్రజా ప్రభుత్వం ఈ రెండేళ్లలో దివ్యాంగుల కోసం రూ.100 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేసిందనీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో ఆయన దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేసి ఆయన మాట్లాడారు. చదువుకుంటున్న దివ్యాంగులకు ఐపాడ్లు కంప్యూటర్లు ట్యాబ్స్ ప్రజా ప్రభుత్వం అందిస్తోందన్నారు. ప్రజల గురించి ఆలోచన చేసేటువంటి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం అన్నారు. ఈ ప్రభుత్వంలో దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తామని.. వారికి అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందన్నారు.మనందరం వారిని కూడా సమాజంలో మనతో పాటు ముందుకు నడిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. దివ్యాంగుల గురించి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలన్నారు. దివ్యాంగులు కూడా అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. సమాజంలో ఇతరులు కన్నా ఎక్కువ అవకాశాలను, ఆసరాను దివ్యాంగులకు మనం అందించాలని కోరారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఈ ఆలోచన దిశగానే ముందుకు సాగుతోంది అన్నారు.

# పాలితం సర్పంచ్‌పై అనుచిత వ్యాఖ్యలు

- అట్రాసిటీ కేసు పెడతామని బెదిరింపులపై గ్రామస్తుల ఆగ్రహం

**పెద్దపల్లి, జనవరి 27 (వుదయం) :**




పెద్దపల్లి మండలం పాలితం గ్రామ సర్పంచ్ వేలిచాల రాజయ్యగౌడ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా, ప్రశ్నించిన గ్రామస్తులపై తిరిగి అట్రాసిటీ కేసులు పెడతామని బెదిరించడంపై ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ప్రతినిధులు, పలువురు ఆ గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకించారు. బీఆర్ఎస్ కార్యకర్త బసల్లి నరేష్ వ్యాఖ్యలకు తీవ్రంగా వ్యతిరేకిస్తూ వారు మంగళవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశంలో ఏర్పాటు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్త బసల్లి నరేష్ భార్య అరుణ, సర్పంచ్‌ను ఉద్దేశించి నడిరోడ్డుపై బూతులు తిడుతూ, అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని గ్రామస్తులు తప్పుబట్టారు. సర్పంచ్‌ను అలా దూషించడం పద్ధతి కాదని అడగడానికి గ్రామస్తులు ఆమె ఇంటికి వెళ్లగా, అరుణ, నరేష్ కుటుంబం దీనిని కుల దూషణగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని గ్రామస్తులు ఆరోపించారు. తమపై గొడవకు వచ్చారని ఆరోపిస్తూ, సర్పంచ్‌తోపాటు గ్రామస్తులందరిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని బెదిరింపులకు దిగుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ప్రచార కార్యదర్శి బసెల్లి నారాయణ మాట్లాడుతూ.. ప్రశ్నించినందుకు అట్రాసిటీ పేరుతో భయపెట్టడం చట్టాన్ని దుర్వినియోగం చేయడమేనన్నారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలోపాలితం గ్రామస్తులు జంజర్ల మల్లిక, రెడ్డిమల్ల లక్ష్మి, సటు సౌందర్య, జంజర్ల లక్ష్మి, కొప్పుల సంపత్, కొప్పుల ఆదర్శ్, మామిడిపల్లి రవి, ఈదునూరి శ్రీనివాస్, జంజర్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## సిరికొండలో డయేరియా నియంత్రణకు చర్యలు



**సూర్యాపేట, జనవరి 27 (వుదయం):**

మోతే మండలం సిరికొండ గ్రామంలో డయేరియా కేసులు పూర్తిగా నివారించే వరకు ఆరోగ్య శిబిరం నిర్వహించి, పారిశుద్ధ్య పనులు నిరంతరం చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ చాంబర్ నుంచి మంగళవారం జరిగిన టెలికాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. కలుషిత నీటి వినియోగంతోనే అస్వస్థత ఏర్పడినట్లు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ప్రజలకు స్వచ్ఛత, పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.



## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**మంథని, జనవరి 27 (వుదయం):**

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మంగళవారం మంథని మండలం ఖానాపూర్ గ్రామంలో నారమల్ల రామస్వామి ఇటీవల మరణించగ వారి కుటుంబాన్ని పుట్ట మధుకర్ పరామర్శించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. కష్టకాలంలోనే ధైర్యంగా ఉండాలని ఆయన తెలిపారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, సీనియర్ నాయకులు తగరం శంకర్ లాల్, ఖానాపూర్ గ్రామ సీనియర్ నాయకులు పుట్ట రామయ్య, దాసరి ధర్మేందర్, శ్రావణ్, సీనియర్ యువ నాయకులు అమ్మకుంటి శివ కుమార్ యాదవ్, తదితరులు ఉన్నారు.

## అస్వారావోపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో క్రీడా దుస్తుల పంపిణీ

**రాఘునాథపల్లి , 26 జనవరి (వుదయం):**



గణతంత్ర దినోత్సవం సందర్భంగా, పోత్లపల్లి కమల మనోహర రావు ఫౌండేషన్ అస్వారావోపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు (స్పోర్ట్స్ కిట్స్) పంపిణీ చేసింది.ఫౌండేషన్ చైర్మన్ కలాధర రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, అధ్యయనంలో అవిరామ ప్రయత్నాలు చేయాలని, క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని, ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రోత్సహించారు. పాఠశాలల్లో చేరికలు పెంచడం, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామస్తులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం గ్రామీణ విద్య, సమాజ అభివృద్ధి పట్ల ఫౌండేషన్ యొక్క నిరంతర కట్టుబాటును, ఆలస్యంగా మరణించిన పోత్లపల్లి కమల మనోహర రావు వారి వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది.ఈ కార్యక్రమం చిన్నారులలో ఉత్సాహాన్ని నింపింది మరియు గ్రామీణ తెలంగాణలో సమానత్వం, సమగ్ర వికాసం కోసం లక్ష్యబద్ధమైన సమాజ కృషి యొక్క ప్రభావాన్ని చాటింది



## ప్రారంభమైన సమ్మక్కసారలమ్మ జాతర

- జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశాం
- మందమర్రి ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ

**రామకృష్ణాపూర్, జనవరి 27 (వుదయం ):**

మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఆర్కే వన్ ఏ గని సమీపంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర నేటి నుంచి నాలుగు రోజుల పాటు జరిగే జాతరకు సింగరేణి సంస్థ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. మంగళవారం ప్రారంభమైన కంక వనంతో జాతరకు ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జీఎం రాధాకృష్ణ హాజరయ్యారు. సమ్మక్క సారలమ్మ గద్దెలపై కంకవనాన్ని ప్రతిష్టించారు. సుమారు 10 నీటి ట్యాంకులను ఏర్పాటు చేస్తున్నారు. జాతర ప్రాంగణం మొత్తం కనిపించేలా పెద్ద టవర్ ఏర్పాటు చేశారు. జాతరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్,మందమర్రి సిఐ పి.రమేష్‌ల ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ ఎస్సై జె.శ్రీధర్ నేతృత్వంలో సుమారు 150 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. సుమారు 300కు పైగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. కంక వనం కార్యక్రమంలో సింగరేణి అధికారులు, యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాగా బెల్లంపల్లి, మందమర్రి, రామకృష్ణాపూర్, గద్దెరాగడి ప్రాంతాల నుంచి నుంచి భక్తుల పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉంది.

## ఎన్నిక నిబంధనలు పాటించాలి




- సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికకు సర్వం సిద్ధం
- కమిషనర్ నరసింహ

**సత్తుపల్లి, జనవరి 27 (వుదయం):**

మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సత్తుపల్లిలో మున్సిపల్ ఎన్నికకు సర్వం సిద్ధం చేసినట్లు కమిషనర్ నరసింహ తెలిపారు. బుధవారం నుంచి కోడ్ అమల్లో ఉంటుందని, నిబంధనల ప్రకారమే ఎన్నికల ప్రచారం జరుపుకోవాలని సూచించారు. ఎన్నిక నిబంధనలు పాటించాలని, నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మున్సిపాలిటీలోని 23 వార్డులకు గానూ 48పోలింగ్ బూతులు ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. కేటాయించిన పోలింగ్ బూతులోనే ఓటు హక్కు వినియోగించుకోవాలని, నామినేషన్లు పత్రాలు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు, నామినేషన్ సమర్పించే అభ్యర్థి వెంట ఇద్దరు మాత్రమే రావాలని కోరారు. ఎన్నికలు ముగిసే వరకు 144సెక్షన్ అమల్లో ఉండే అవకాశం ఉందన్నారు. కేటాయించిన రిజర్వేషన్ల వారీగా అభ్యర్థులు రావాలని, అభ్యర్థుల వెంట కుల ధృవీకరణ, మున్సిపాలిటీలో బకాయి లేనట్లుగా సర్టిఫికెట్ తో పాటు పార్టీ అధిష్టానం ఇచ్చే బీఫామ్ తెచ్చుకోవాలన్నారు. లేనట్లయితే నామినేషన్ రద్దు జరిగే ప్రమాదం ఉందన్నారు. అభ్యర్థులు గమనించాలని కోరారు.

## పోచారంలో పూలే విగ్రహ స్థాపన ఏర్పాట్లు పూర్తి



**మేడ్చల్, జనవరి 27 (వుదయం ప్రతినిధి) :**

మేడ్చల్ జిల్లా పోచారం సెంటర్ లో పూలే విగ్రహ స్థాపన కోసం బహుజన నేతలు కదిలారు. డా.చింతం ప్రవీణ్ కుమార్ 50 పూలే విగ్రహాల స్థాపన సంకల్ప దీక్షలో భాగంగా ఆయన నా పోచారం బహుజన నేతలకు పూలే విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డా.చింతం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇక అన్ని పోరాటాలు అయిపోయాయి మిగిలింది బీసీ రాజ్యాధికార పోరాటమేనన్నారు. మన మహనీయుల గురించి మనం తెలుసుకోకపోతే భవిష్యత్ తరాలు మరింత అంధకారంలోకి వెళ్తాయన్నారు. ఈ దేశ అత్యధికుల మహాత్ముడు మహాత్మ జ్యోతిభా పూలే విగ్రహ ప్రతిష్ఠ వలన ఆయన ఆశయాలు భవిష్యత్ తరాలకు తెలిసే అవకాశం ఉందన్నారు. స్వేచ్ఛా సమానత్వం సౌభ్రాతృత్వం విద్యా అనే నాలుగు అంశాలపైన తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు పూలే అని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శేఖర్ ముదిరాజ్ , అన్నోజీ గూడ గౌడ సంఘం అధ్యక్షులు భాస్కర్ గౌడ్ ,ప్రముఖ విద్యావేత్త చింతం.గిరి వర్మ భరాస యువనాయకులు శేఖర్ ఎబివిపి పూర్వ విద్యార్థి నాయకులు శ్రీకాంత్ గౌడ్ , బస్తి ప్రముఖ విక్రమ్ గౌడ్ పోచారం డివిజన్ అధ్యక్షులు సురేష్ నాయక్ గారు మాజీ వైస్ చైర్మన్ రెడ్యానాయక్ ఉపాధ్యక్షులు వరికుప్పల గిరి ప్రధాన కార్యదర్శిలు కోన మల్లేష్,రేతి వెంకటేష్ కార్యదర్శి రవిశంకర్ వంశీ కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.త్వరలో పూలే విగ్రహ ఏర్పాట్లకు సంబంధించి కమిటీ ప్రకటన పునాది ఏర్పాటు ఉంటుందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు.

## జాతీయస్థాయిలో సత్తాచాటిన కాపుగల్లు విద్యార్థుల



- డ్రాయింగ్ పోటీల్లో 8 గోల్డ్, 6 సిల్వర్, 4 బ్రాంజ్ మెడల్స్

**కోదాడ, జనవరి 27(వుదయం):**

కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు పీఎంశ్రీ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి డ్రాయింగ్ పోటీల్లో సత్తా చాటారు. ముంబై కేంద్రంగా నిర్వహించిన రంగోత్సవం నేషనల్ ఆర్ట్స్ కాంపిటీషన్లో పాల్గొన్న విద్యార్థులలో 8 గోల్డ్, 6 సిల్వర్, 4 బ్రాంజ్ మెడల్స్ సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వసుకుల రామారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల్లో ఉప్పు దివ్య, పెద్ది శ్రీలస్య, చెరుకుపల్లి సంజు, కోయల శరత్, బాలే బోయిన అక్షిత, గుడిసె ప్రసన్నలక్ష్మి, పిట్టల భార్గవి గోల్డ్ మెడల్స్ సాధించగా, షేక్ సమీరా, ఎం.స్రవంతి, ఎరగాని అస్మిత, డి.పూజిత, ఎం.అనూష, కె.పావని సిల్వర్ మెడల్స్ గెలుచుకున్నారు. డి.శివాన్విత, ఎం. పవన్, ఎస్.భార్గవి శ్రీ, ఎం.ఉదయశ్రీ బ్రాంజ్ మెడల్స్ సాధించారు. విద్యార్థులకు మెడల్‌స్‌ను గ్రామ సర్పంచ్ దొంతగాని అప్పారావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ముత్తవరపు రామారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విద్యార్థుల ప్రతిభను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అభినందించిన వారిలో డ్రాయింగ్ ఉపాధ్యాయులు తమలపాకుల సైదులు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

# సురక్షిత ప్రయాణమే లక్ష్యం



- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- మేడారం జాతరకు స్పెషల్ బస్సుల

**పినపాక, జనవరి 27 (వుదయం) :**

భద్రాద్రి కొత్తగూడెం మేడారం మహాజాతరకు వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రవాణా సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో మణుగూరు మండలం సురక్ష బస్టాండ్ నందు ఏర్పాటు చేసిన సమ్మక్కసారలమ్మ జాతరకు స్పెషల్ బస్సులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాతరకు వెళ్లే భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. భక్తులు ఈ ప్రత్యేక బస్సు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ శ్యామ్ సుందర్ విజయ, ఆఫీస్ సూపరింటెండెంట్ సురేందర్, మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు విప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు, కట్టు మల్లారం సర్పంచ్ జగిడి ప్రసాద్, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ , మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, 14వ టైర్ అధ్యక్షుడు దుగ్గంపూడి ఈశ్వర్‌రెడ్డి , 12వ టైర్ సెక్రెటరీ సురేందర్‌రెడ్డి , గోగినేని వరలక్ష్మి, సీనియర్ నాయకులు పాలమూరు రాజు, రామ్‌రెడ్డి, జీవి, ఎస్.గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నిక నిబంధనలు పాటించాలి

- సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికకు సర్వం సిద్ధం
- కమిషనర్ నరసింహ

**సత్తుపల్లి, జనవరి 27 (వుదయం):**



మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సత్తుపల్లిలో మున్సిపల్ ఎన్నికకు సర్వం సిద్ధం చేసినట్లు కమిషనర్ నరసింహ తెలిపారు. బుధవారం నుంచి కోడ్ అమల్లో ఉంటుందని, నిబంధనల ప్రకారమే ఎన్నికల ప్రచారం జరుపుకోవాలని సూచించారు. ఎన్నిక నిబంధనలు పాటించాలని, నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మున్సిపాలిటీలోని 23 వార్డులకు గానూ 48పోలింగ్ బూతులు ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. కేటాయించిన పోలింగ్ బూతులోనే ఓటు హక్కు వినియోగించుకోవాలని, నామినేషన్లు పత్రాలు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు, నామినేషన్ సమర్పించే అభ్యర్థి వెంట ఇద్దరు మాత్రమే రావాలని కోరారు. ఎన్నికలు ముగిసే వరకు 144సెక్షన్ అమల్లో ఉండే అవకాశం ఉందన్నారు. కేటాయించిన రిజర్వేషన్ల వారీగా అభ్యర్థులు రావాలని, అభ్యర్థుల వెంట కుల ధృవీకరణ, మున్సిపాలిటీలో బకాయి లేనట్లుగా సర్టిఫికెట్ తో పాటు పార్టీ అధిష్టానం ఇచ్చే బీఫామ్ తెచ్చుకోవాలన్నారు. లేనట్లయితే నామినేషన్ రద్దు జరిగే ప్రమాదం ఉందన్నారు. అభ్యర్థులు గమనించాలని కోరారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఆర్ఓల విధులు అత్యంత కీలకమైనవి




- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి జనవరి 27(వుదయం ):**

మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో ఆర్ఓల విధులు అత్యంత కీలకమైనవని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ హాలులో ఆర్ఓలకు, ఏఆర్ఓలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్ఓలు, ఏఆర్ఓలు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించారు.నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ ప్రక్రియ, పోలింగ్ నిర్వహణ, పోలింగ్ ముగిసే వరకు అన్ని దశల్లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి సూచించారు.ఎప్పటికప్పుడు రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చే మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని ఆయన స్పష్టం చేశారు. విధుల నిర్వహణలో పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, ఆర్ఓలు, ఏ ఆర్ఓలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు అందరు సిద్ధంగా ఉండాలి

- **జగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీలకు ఎన్నికలు**
- **రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్**

**జగిత్యాల, జనవరి 27 (వుదయం) :**




రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఇందులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావు రాష్ట్ర డిజిపి బి.శివధర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్లు అన్నిరకాలుగా ఏర్పాట్లు చేయాలని ఎస్పీలు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కోరారు. పట్టణ ప్రాంతాల్లో జరిగే ఎన్నికలు కావున అధికారులు పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉంది ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా జరిగేలా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు సూచించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ రావు మాట్లాడుతూ.. రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించారని కలెక్టర్లు, ఎస్పీలు అధికార యంత్రాంగానికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు లాగే రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకొని అన్ని రకాల ఏర్పాట్లు చేసుకొని మొత్తం అధికార యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉంచాలని అధికారులను కోరారు. రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి మాట్లాడుతూ రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అలాగే పట్టణ కేంద్రాల్లో జరిగే ఎన్నికలు కావున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాల బందోబస్తు చర్యలు తీసుకోవాలని 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అవసరమైతే అటవీ ఎక్సైజ్ శాఖ సిబ్బందిని ఉపయోగించుకోవాలన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీలకు సూచించారు. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో 5 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరుగనున్నట్లు వీటికి మున్సిపల్ కమిషనర్లు స్పెషల్ ఆఫీసర్లు నోడల్ ఆఫీసర్లు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. అలాగే సెన్సిటివ్ హైపర్ సెన్సిటివ్ క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను మరొకసారి వెరిఫై చేయాలని సూచించారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగానే అధికార యంత్రాంగం మొత్తం ఎన్నికల కమిషన్ పరిధిలోకి వస్తుందని అధికారులందరు ఎన్నికల నియమావళి పాటించాలన్నారు. మొదట 24, 48,72 గంటల రిపోర్టులు వెనువెంటనే పంపాలన్నారు. జగిత్యాల జిల్లాలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులందరు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో మాన్‌పవర్ మేనేజ్‌మెంట్ శిక్షణ బ్యాలెట్ బాక్సుల రవాణా మెటీరియల్ మేనేజ్‌మెంట్ ఖర్చుల పర్యవేక్షణ మీడియా హెల్ప్‌లైన్ ఫిర్యాదుల పరిష్కారం నివేదికలు వంటి అత్యర్ధ తదితర కీలక అంశాలకు జిల్లా స్థాయిలో బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. నియమితులైన నోడల్ అధికారులు జిల్లా ఎన్నికల యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ఆదేశాల ప్రకారం విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఆర్డీవోలు మున్సిపల్ కమిషనర్లు స్పెషల్ ఆఫీసర్లు నోడల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యసాధనకు సానుకూల దృక్పథం అవసరం



- **మోటివేషనల్ స్పీకర్ నారాయణ కవిత**

**కోదాడ, జనవరి 27(వుదయం):**

లక్ష్యాలను స్పష్టంగా నిర్ధారించుకొని ఇష్టంతో కష్టపడితేనే విజయం సాధ్యమవుతుందని మోటివేషనల్ స్పీకర్ నారాయణ కవిత (తెలంగాణ ప్రభుత్వ సర్టిఫైడ్) అన్నారు. మంగళవారం పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, కోదాడలో నిర్వహించిన కెరీర్ గైడెన్స్ అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. విద్యార్థులు తమ అభిరుచికి అనుగుణంగా లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలని, సమయపాలన, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, శారీరకమానసిక ఆరోగ్యం, సానుకూల దృక్పథం ఎంతో అవసరమని తెలిపారు. పదో తరగతి తర్వాత అందుబాటులో ఉన్న వివిధ కోర్సులు, చెడు అలవాట్లు, తప్పు స్నేహాలు, మాదకద్రవ్యాలు, మొబైల్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ మాట్లాడుతూ.. విద్యార్థులు మోటివేషనల్ స్పీకర్ సూచనలను ఆచరించి, సమయాన్ని సద్వినియోగం చేసుకొని పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు డి.మార్కండేయ, కెరీర్ గైడెన్స్ కోఆర్డినేటర్ బదులుల సైదులు, ఉపాధ్యాయులు పాండురంగ చారి, వీరబ్రహ్మాచారి, చిన్నప్ప, ఖాజా మియా, వేణుకుమార్, జానకిరామ్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల తల్లిదండ్రులు జర భద్రం

- **మేడారం వెళ్తున్న**
- **జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు**

**జైపూర్, జనవరి 26 (వుదయం):**



చిన్నారుల భద్రత విషయంలో తల్లి దండ్రులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు సూచించారు. తప్పిపోయిన పిల్లలను, వృద్ధులను త్వరగా కనిపెట్టే ట్రాకింగ్ వ్యవస్థను సిద్ధం చేసినట్లు మంగళవారం ఏసీపీ ఒక ప్రకటలో వెల్లడించారు. జాతరలో చిన్నారులు, వృద్ధులు తప్పిపోకుండా పోలీసు శాఖ మేడారం జాతరలో భాగంగా టీజీ క్వెస్ట్ విధానాన్ని అమలు చేస్తోందని ఆయన చెప్పారు. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత డ్రోన్ల వ్యవస్థ సహకారంతో దారి తప్పిన వారిని గుర్తించి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చడం కోసం చిల్డ్రన్ ట్రాకింగ్ మానిటరింగ్ సిస్టమ్ (సీటీఎంఎస్) రూపొందించామని చెప్పారు. రాష్ట్రం నలుమూలల నుంచి మేడారం వచ్చే దారుల్లో రిస్ట్ బ్యాండ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వాటిలో పిల్లలు, వృద్ధుల పేరు, సంరక్షకుడి పేరు, ఫోన్ నంబర్ నమోదు చేసుకొని క్యూఆర్ కోడ్ ముద్రించిన రిస్ట్ బ్యాండ్‌ను అందిస్తారని ఆయన వివరించారు. ఈసారి వొడాఫోన్ఐడియాతో కలిసి 'జియోట్యాగ్ బేస్డ్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్' వ్యవస్థను సిద్ధం ఉందని.. పిల్లలు, వృద్ధుల వివరాలను నమోదు చేసుకొని వారికి జియో ట్యాగ్‌లు వేయించుకోవాలని కోరారు. వారి వివరాలను తెలుగు, ఆంగ్లం, తమిళం ,హిందీ భాషల్లో నమోదుకు అవకాశం కల్పించామని తెలిపారు. ట్యాగ్‌ను ధరించిన వారు తప్పిపోతే క్యూఆర్ కోడ్ ఆధారంగా సులభంగా కనిపెట్టవచ్చు అని అన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**మంథని, జనవరి 27 (వుదయం):**

గంగపుత్ర కుల దైవం గంగాదేవి దేవస్థానం క్యాలెండర్‌ను మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం ఆవిష్కరించారు. మంథని మండలం బెస్తపల్లి గంగాదేవి నిత్య దీపారాధన కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి క్యాలెండర్‌ను మంత్రి శ్రీధర్ బాబు ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ ప్రధాన సభ్యులు తోకల రమేష్ బెస్త, బిస్తపల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, కుల పెద్ద బోరె లింగయ్య, బెస్త, గంగపుత్ర కుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసికొల్లాసానికి దోహదపడతాయి

- **గుర్రం శ్రీనివాస్**

**రామకృష్ణాపూర్, జనవరి 27 (వుదయం ప్రతినిధి):**

రామకృష్ణాపూర్ సింగరేణి ఠాగూర్ స్టేడియంలో ఆర్కేపీ ఛాంపియన్‌షిప్, జీఆర్ఎం టౌన్ షిప్ గుర్రం శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రం శ్రీనివాస్ మాట్లాడారు. జీఆర్ఎమ్ టౌన్‌షిప్ ఆధ్వర్యంలో సామాజిక సేవలు నిర్వహిస్తున్నామన్నారు . క్రికెట్ పోటీలో రెండు రోజులపాటు నిర్వహించడం జరిగిందని పోటీలకు సహకరించిన ఉప్పులపు సురేష్, అజయ్ కుమార్, శ్రీనివాస్, శ్రీకాంత్‌గౌస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. క్రీడలు మానసికొల్లాసానికి దోహదపడతాయని అన్నారు. విన్నర్ టీం నూనె శేఖర్, రన్నర్ టీమ్ ఆర్కేపి 11 టీమ్‌లకు మంగళవారం ప్రైజ్ మనీ అందించారు.

## సీసీ లైనింగ్‌కు గ్రీన్ సిగ్నల్

**సూర్యాపేట, జనవరి27 (వుదయం):**

సూర్యాపేట జిల్లాలోని ఎన్ఎస్ఎల్‌బీసీ పరిధిలో ఉన్న రెడ్లకుంట ప్రధాన డిస్ట్రిబ్యూటరీకి బ్యాలెన్స్ సీసీ లైనింగ్ పనులకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతి మంజూరు చేసింది. ఈ పనులు రూ.479 కోట్ల వ్యయంతో చేపట్టనున్నారు. ఈ మేరకు ఇరిగేషన్ అండ్ క్యాడ్ శాఖ జీఓ.ఆర్‌టీ నెం.49 (24012026) ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ప్రాజెక్టుతో జిల్లాలో సాగునీటి వసతులు మెరుగుపడనున్నాయి.

## ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలి



- **కలెక్టర్ పమేలా సత్పతి**
- **పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశాం**
- **పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం**
- **నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్ల పరిశీలన**

**కరీంనగర్, జనవరి 27, (వుదయం ప్రతినిధి):**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లకు, కరీంనగర్ జిల్లా చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డులకు, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు, హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది.ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నోటిఫికేషన్ ప్రక్రియ ఏర్పాట్లను పరిశీలించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించి డివిజన్ల వారీగా నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు. అభ్యర్థులు వచ్చే మార్గం వెళ్లే మార్గం వేరువేరుగా ఉండాలని, నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు.

## కౌంటింగ్ కేంద్రంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలి

- **జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**లక్షెట్టిపేట, జనవరి 27 (వుదయం) :**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, నామినేషన్, డిస్ట్రిబ్యూషన్, కౌంటింగ్ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్, తహసిల్దార్ దిలీప్ కుమార్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో అవసరమైన పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, నామినేషన్, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను ఎన్నికల నిబంధనలకు లోబడి పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో చేపట్టిన పోస్ట్ మార్టం కేంద్రం నిర్మాణ పనులను తెలంగాణ వైద్య విధాన పరిషత్ అధికారి కోటేశ్వర్‌తో కలిసి పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు సజావుగా నిర్వహణ అధికారుల నియామకం

- **జిల్లా కలెక్టర్ హైమావతి**

**సిద్దిపేట, జనవరి 27, (వుదయం ప్రతినిధి) :**




రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్ మున్సిపాలిటీలకు జరగనున్న రెండో సాధారణ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమైంది. ఈ ఎన్నికల పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ కే. హైమావతి వెల్లడించారు. మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని గారు జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం, కలెక్టరేట్‌లో నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీలక ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, అత్యంత పారదర్శకంగా మరియు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి. మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంట్, శిక్షణ, బ్యాలట్ బాక్సుల తరలింపు, రవాణా, మెటీరియల్ మేనేజ్‌మెంట్, వ్యయ పరిశీలన, మీడియా పర్యవేక్షణ, హెల్ప్‌లైన్ మరియు ఫిర్యాదుల పరిష్కారం వంటి కీలక విభాగాలకు బాధ్యులను నియమించడమైనది. నియమితులైన నోడల్ అధికారులు జిల్లా ఎన్నికల యంత్రాంగంతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలి. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు ముగించడమే జిల్లా యంత్రాంగం యొక్క ప్రాథమిక లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఆర్ఓ నాగరాజమ్మ, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, డీఆర్డీఓ జయదేవ్ ఆర్య, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈఓ రమేష్, డీపీఆర్ఓ రవికుమార్ మరియు ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు సహకరించాలి



- **జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**
- **అన్ని ఏర్పాట్లు చేశా**
- **జిల్లా అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి**
- **కలెక్టరేట్‌లో మీడియా సమావేశం**

**జగిత్యాల, జనవరి 27 (వుదయం):**

జగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీలో నిర్వహించనున్న ఎన్నికలకు అధికారులు రాజకీయ పార్టీలు మీడియా ప్రజలు ఎన్నికలు సజావుగా సాగేలా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ.. జిల్లాలోని 5 మున్సిపాలిటీల పరిధిలోని 136 వార్డులకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. జగిత్యాల మున్సిపల్ 50 ధర్మపురి 15 రాయికల్ 12 కోరుట్ల 33 మెట్‌పెల్లి 26 ఇందుకుగాను మొత్తం 379 పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేశామని అలాగే అవసరం మేరకు పోలింగ్ సిబ్బంది పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీలో జరగబోయే రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు అందరు సహకరించి విజయవంతం చేయాలన్నారు. అనంతరం అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ.. రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు అన్ని రకాలుగా పోలీస్ బందోబస్త్ చేశామని ఎన్నికలు విజయవంతం అయ్యేలా పోలీసు సిబ్బందికి అందరు సహకరించాలన్నారు. సమావేశంలో ఆర్డీవో మధుసూదన్ డిపిఆర్వో పి నరేష్ కలెక్టరేట్ ఏవో హకిమ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు రోజుల పని విధానం అమలు చేయాలి

- **ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగులు**
- **మధిరలో బ్యాంకుల బంద్**

**మధిర, జనవరి 27 (వుదయం బ్యూరో) :**




యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగులు ఒక్కరోజు సమ్మెకు పిలుపు మేరకు మంగళవారం మధిర ఎస్బీఐ తాసిల్దార్ కాంప్లెక్స్ బ్రాంచ్ నందు అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు. భారత బ్యాంకింగ్ రంగంలో ఐదు రోజుల పని విధానం అమలుపై 2024లో ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్, బ్యాంక్ యూనియన్ల మధ్య ఒప్పందం కుదిరిన విషయం అందరికీ తెలిసిందే. అయినప్పటికీ ఇప్పటివరకు ఆ ఒప్పందాన్ని అమలు చేయడంలో జాప్యం జరుగుతోంది.ఈ నేపథ్యంలో యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఒక రోజు సమ్మెను బ్యాంక్ ఉద్యోగులు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్యాంక్ ఉద్యోగులపై పెరుగుతున్న పని ఒత్తిడిని తగ్గించడానికి, ఉద్యోగ వ్యక్తిగత జీవన సమతుల్యత సాధించడానికి,మెరుగైన సేవలు ప్రజలకు అందించడానికి అత్యంత అవసరం అని అన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి చెందిన దాదాపు అన్ని శాఖలు ఐదు రోజుల పని విధానాన్ని అమలు చేస్తున్నాయి. అలాంటి పరిస్థితిలో దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముఖగా నిలిచిన బ్యాంకింగ్ రంగంలో మాత్రం నాలుగు దశాబ్దాలుగా ఇదే డిమాండ్ పెండింగ్‌లో ఉండటం విచారకరమని వారు పేర్కొన్నారు. బ్యాంక్ యాజమాన్యం తక్షణమే 2024 ఒప్పందాన్ని అమలు చేసి.. ఐదు రోజుల బ్యాంకింగ్ విధానాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, ఉద్యోగుల హక్కుల సాధన కోసం యునైటెడ్ ఫోరం బ్యాంకు యూనియన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## జీపీ పాత సామాన్లు అమ్మిన కార్యదర్శిపై విచారణ

- **వుదయం కథనానికి స్పందించిన ఎంపీడీవో**
- **గ్రామపంచాయతీల తీర్మానం లేకుండా ఏమి చేయొద్దు**
- **కొత్తూరు కార్యదర్శిపై ఎంపీడీవో వనపర్తి అద్వైత ఆగ్రహం**

**ఖానాపురం, జనవరి 27 (వుదయం):**



గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఎలాంటి వస్తువులైన పాలకవర్గం తీర్మానం లేకుండా అమ్మడం గాని కొనుగోలుగాని చేయకూడదని ఎంపీడీవో వనపర్తి అద్వైత మండలంలోని 21 గ్రామ పంచాయతీల కార్యదర్శిలకు సూచించారు. ఈనెల 18న పాలకవర్గం తీర్మానం లేకుండా సర్పంచ్, ఉపసర్పంచ్, కార్యదర్శి గ్రామపంచాయతీలో ఉన్న పాత సామాన్లను విక్రయిస్తున్న విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ చెందిన వార్డు సభ్యులు జేరిపోతుల అజయ్, మద్దూరి ఐలయ్య (బాబు), కోరే సప్పలు వుదయం మీడియాకు తెలుపగా.. ఈ విషయాన్ని 'వుదయం' పత్రికలో ప్రచురించిన కథనానికి స్పందించిన ఎంపీడీవో గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టగా మంగళవారం పాలకవర్గానికి తెలియకుండా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉన్న పాత సామాన్లను అమ్మడం వాస్తవమేనాని తెలియడంతో ఎంపీడీవో కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనుంచి మండలంలోని ఇరవై ఒక్క గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామపంచాయతీకి సంబంధించి ఎలాంటి వస్తువులు కొనుగోలు చేయడంగాని పాత వస్తువులను అమ్మడంలాంటి పనులు చేసే ముందు పాలకవర్గం తీర్మానం లేకుండా ఏ పనులు చేయవద్దని 21 గ్రామపంచాయతీల కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీఓ సునీల్ కుమార్ రాజ్, సర్పంచ్ జాటోత్ వినోద్ కుమార్, ఉపసర్పంచ్ ఆరే సంపత్ కుమార్, గ్రామ కార్యదర్శి పులి స్రవంతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెను జయప్రదం చేయండి!

- **బొట్ల చక్రపాణి పిలుపు**

**కాజీపేట, జనవరి 27 (వుదయం ప్రతినిధి) :**




వచ్చే నెల 12వ జరగబోయే అఖిల భారత సమ్మెలో జిల్లాలోని గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు బొట్ల చక్రపాణి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి కార్మికుల యొక్క హక్కులను హరిస్తుందని ఆయన అన్నారు అందులో భాగంగానే ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న 29 చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చిందని ఆయన మండిపడ్డారు. గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ చాలా ద్వారా వేతనాలు ఇవ్వాలని రెండో పిఆర్సి పరిధిలోకి వేతనాలు తేవాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కొనసాగించాలని జీవో నెంబర్ 51 సవరించాలని ఉద్యోగ భద్రత రిటర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని వీరందరినీ పర్మినెంట్ చేయాలని ఆయన ప్రభుత్వాలను కోరారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గబ్బెట యాకన్న పల్లె రామన్న ఉపాధ్యక్షులు బొక్కల సుఖేందర్లు పాల్గొన్నారు

## ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

- **నిర్వహణకు పూర్తి అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి**
- **రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**
- **మునిసిపల్ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫెరెన్స్**

**ఖమ్మం, జనవరి 27 (వుదయం బ్యూరో) :**




రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల పారదర్శక నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, డిజిపి శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లాల అదనపు కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, నామినేషన్ ప్రక్రియ, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, జోనల్, నోడల్ అధికారులు, పర్యవేక్షణ బృందాలు, పిఓలు, ఏపిఓలు, ఎన్నికల సిబ్బంది నియామకం ప్రతి అంశంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పర్యవేక్షించాలని, స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేందుకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..జిల్లాలో 5 మునిసిపాలిటీలు ఏదులాపురం, కల్లూరు, మధిర, వైరా, సత్తుపల్లి పరిధిలో 117 వార్డులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని, అధికారుల సమన్వయంతో ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ.పద్మశ్రీ, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా ఉపాధి అధికారి శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, డిపిఓ రాంబాబు, ఆర్టిఓ జగదీష్, డిసిఓ గంగాధర్, మునిసిపల్ కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి రగ్బీ పోటీలకు ధరూర్ విద్యార్థులు




**గద్వాల, వుదయం**

జనవరి 21 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లా దోర్నకల్ లో జరిగిన టువంటి రాష్ట్రస్థాయి అండర్ 14, అండర్ 17 బాల బాలికల రగ్బీ పోటీల లో మహబూబ్ నగర్ జిల్లా తరఫున పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి ధరూర్ పాఠశాల విద్యార్థులు రంగస్వామి 9 క్లాస్ విద్యార్థి అండర్ 14 విభాగంలో జాతీయస్థాయికి, నరేష్ 10క్లాస్ విద్యార్థి అండర్ 17 విభాగం లో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల పి.డి వి. శ్రీనివాసులు తెలియజేశారు. వీరు ఒడిస్సాలో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వి.శ్రీనివాసులు తెలియజేశారు. పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికైనందుకు గ్రామ సర్పంచ్ విజయకుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ ప్రతాప రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రజలు, క్రీడాభిమానులు, క్రీడాకారులను అభినందించారు.

# నూతన నర్సింగ్ కాలేజీ విద్యార్థులకు స్వాగతం.. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల, వుదయం**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని నర్సింగ్ కళాశాల నందు నూతన నర్సింగ్ కళాశాల విద్యార్థుల వెల్కమ్ పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే కి విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కి కళాశాల ప్రిన్సిపల్ శాలువా కప్పి పుష్పగుచ్చం జ్ఞాపిక ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఇటీవలే రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. వారి ఆత్మ శాంతి చేకూరలని ఎమ్మెల్యే రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల ప్రాంతంలో గతంలో విద్యారంగంలో వెనుకబడి ఉండేది. కాబట్టి ఈ ప్రాంతంలోని విద్యార్థులు చదువుకోవాలి. ఈ ప్రాంతాల్లోని విద్యార్థులు కూడా అన్ని రంగాలలో రాణించాలని మెడికల్ కాలేజ్ నర్సింగ్ కాలేజ్ కూడా గద్వాల లో ఉండడం వల్ల వైద్యరంగం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మాజీ సీఎంతో ఒప్పించి గద్వాలకు నర్సింగ్ కళాశాలను మంజూరు చేయడం జరిగింది. అదేవిధంగా నర్సింగ్ కాలేజీ భవనం కూడా నిర్మాణం కావడం జరిగింది. మొదటగా నర్సింగ్ కాలేజీని విద్యార్థులు ఈ సంవత్సరం చివరి సంవత్సరంతో వాళ్ల ప్లేస్మెంట్స్ హాస్పిటల్ లకు వెళ్లడం జరుగుతుంది. తాత్కాలిక భవనంలో నాణ్యతమైన విద్యను ల్యాబ్ సౌకర్యం కల్పించడం జరిగింది. గద్వాల నర్సింగ్ కాలేజీ రాష్ట్రంలోనే విద్య పరంగా మూడో స్థానంలో ఉన్నదని తెలిపారు. త్వరలోనే నూతన నర్సింగ్ కాలేజీ హాస్టల్ భవనం ప్రారంభోత్సవం కావడం జరుగుతుంది. నూతనంగా కళాశాల లోకి నూతన విద్యార్థులకు అన్ని హంగులతో అన్ని రకాల సౌకర్యాలతో నూతన నర్సింగ్ కాలేజీ ప్రారంభం కావడం చాలా శుభ పరిణామం అని పేర్కొన్నారు. నర్సింగ్ కాలేజ్ చదువుకున్న విద్యార్థులు రోగుల పట్ల సేవాభావంతో ఉండాలి ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య పరమైన చికిత్సను అందించాలి అని తెలిపారు. అదేవిధంగా మీ తల్లిదండ్రులకు మీ ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు, గద్వాల ప్రాంతానికి పేరు మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మ నాయుడు, నాగశంకర్, జావీద్, నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల, వుదయం**

గద్వాల పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా బీ.టి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు. 18.70 కోట్లు రూపాయలు వ్యయం భాగంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగినది. 10వ వార్డ్ నందు డ్రైనేజీ నిర్మాణానికి, 17వ వార్డ్ లో ద్వారకా నగర్ నందు సీ.సీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా గద్వాల పట్టణ అభివృద్ధి కోసం 18.70 కోట్లు రూపాయలు నిధులు భాగంగా లో భూమి పూజ చేయడం జరిగినది. దీనితో గద్వాల పట్టణంలోని ప్రధాన రహదారిలో బీటీ రోడ్డు నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం చేయడం జరుగుతుంది. పట్టణంలో ప్రధాన రహదారిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వాహనదారులకు వ్యాపారస్తులకు ఇలాంటి ఇబ్బంది కలవకుండా ఉండాలని ప్రభుత్వం దూర దృష్టితో ఆలోచించి ప్రధాన రహదారులను రోడ్డు నిర్మాణంలో కూడా ప్రత్యేక నిధులను కేటాయించడం జరిగింది. త్వరలోనే రోడ్డు నిర్మాణం పనులను పూర్తిచేసి ప్రజల్లోకి అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించారు. అదే విధంగా భవిష్యత్తులో గద్వాల పట్టణం మరింత అభివృద్ధి చేసుకునే విధంగా నా వంతు సహాయ శక్తుల కృషి చేస్తానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రివర్యులు గద్వాల పట్టణ ప్రజలకు తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా సీనియర్ నాయకులు జి. వేణుగోపాల్, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మాజీ కౌన్సిలర్స్ అలియా బేగం, షుకుర్, శ్రీను ముదిరాజ్, మాజీ సర్పంచ్ వీరన్న గౌడ్, నాయకులు ధర్మ నాయుడు రిజ్వాన్, నాగశంకర్, శ్రీనివాస్ యాదవ్, నరేందర్ రెడ్డి, నర్సింహులు, శేఖర్, రంగరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ స్వయంభు కట్ట కింద తిమ్మప్పస్వామి రథోత్సవమునకు ఆహ్వానం

**అలంపూర్, వుదయం**




జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలంలో జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ స్వయంభు కట్టకింద తిమ్మప్ప స్వామి రథోత్సవంలో జరుగుతున్న కార్యక్రమాలు, బ్రహ్మోత్సవాలు తేదీ 30-01-2026 నుండి తేదీ-03-02- 2026 వరకు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 30/01/26 శుక్రవారం ఉదయం నుంచి 8:20ని. సాయంత్రం 5:15ని పందిరి పూజ కార్యక్రమం, సత్యనారాయణ స్వామి వ్రతం, ఉయ్యాల సేవ వుండునని, 31/01/26 శనివారం ఉదయం 6:00గంటల నుంచి 9:00గంటలకు హోమము, అభిషేకం, కళ్యాణం జరుగునని తెలిపారు.01/02/26ఆదివారం రాత్రి 8:56నిముషాలకు హోమము, రథోత్సవము వుండునని,02/02/26 సోమవారం సాయంత్రం 4:45ని ఉట్టి కార్యక్రమము జరుగునని తెలిపారు. 03/02/26 ఉదయం 7:40ని చక్రస్థానము, ప్రతిరోజు రాత్రి భజన కార్యక్రమము, అన్న ప్రసాదము కార్యక్రమము జరుగునని కమిటీ సభ్యులు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మలిచేటి రాజీవ్ రెడ్డిని ప్రజా బంగ్లాలో మర్యాద పూర్వకంగాక లిసి వారిని ముఖ్య అతిథిగా పాల్గొని పందిరి పూజ, కళ్యాణము, స్వామి హోమము, రథోత్సవములో పాల్గొనాలని దేవస్థానం కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షులు టి.నర్సింలు, ఉపాధ్యక్షులు వెంకట నరసయ్య, అశోక్ ప్రధాన కార్యదర్శి, దేవస్థాన కమిటీ సభ్యులు తిమ్మారెడ్డి, పెద్దటి నరసింహులు, టి నరసింహులు, నరేందర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని తరలిస్తే ఊరుకునేది లేదు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**సంగారెడ్డి జిల్లా, వుదయం**




సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం మరియు సంగారెడ్డి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని మరో ప్రాంతానికి తరలించాలనే అధికారుల ఆలోచనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జగ్గారెడ్డి స్పష్టం చేశారు. ఇంటి గ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం అనే పేరుతో పతాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని కర్ధనూర్ ప్రాంతానికి తరలించాలనే నిర్ణయం ప్రజలపై అదనపు భారంగా మారుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.సంగారెడ్డి జిల్లా కేంద్రంగా ఉన్న కార్యాలయాలను ఇక్కడి నుంచే కొనసాగించాలని, అవసరమైతే పతాన్ చెరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మాత్రమే పతాన్ చెరుకే తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. తాను జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో ఈ అంశంపై చర్చించే వరకు ఎలాంటి తరలింపు ప్రతిపాదనలు చేయవద్దని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు జగ్గారెడ్డి సూచించారు.ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా తీసుకునే ఏ నిర్ణయాన్నైనా సహించబోమని ఆయన హెచ్చరించారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి: ఎమ్మెల్యే



**వెల్దండ, వుదయం**

పేద ప్రజల ఆరోగ్యానికి భరోసా ముఖ్యమంత్రి సహాయనిధి అని మార్కెట్ కమిటీ డైరెక్టర్ గ్రామ సర్పంచ్ కేశ మల్ల కృష్ణ పేర్కొన్నారు పెద్దాపూర్ గ్రామ పంచాయతీ కి చెందిన పోలె యాదయ్య కు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరు అయిన23000/- వేల రూపాయల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రసాద్ చారి, వార్డు సభ్యులు పల్సం శ్రీధర్ గౌడ్, జక్కుల మల్లేష్ యాదవ్, మాడుగుల నిరంజన్, కాటిక అంజయ్య, తక్కళ్లపల్లి లలిత మల్లయ్య, మమత అనిల్, తిరుపతి నాయక్, నెంట శ్రీను, వరికుప్పల ఆంజనేయులు, విజేందర్, వెంకటేష్, శివధనుష్, సుధాకర్, మంగలి తిరుపతియ్య, చాకలి యాదయ్య, వెంకటయ్య, అంజి, తదితరులు వున్నారు.

# క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**గద్వాల, వుదయం**

తెలంగాణ సీఎం కప్-2025-26 క్రీడలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా క్రీడా అధికారి కృష్ణయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సి.యం. కప్ - 2025-26 క్రీడలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించించడం జరుగుతుందని తెలిపారు. సీఎం కప్-2025-26 షెడ్యూల్ ప్రకారం మండల స్థాయి/ మునిసిపాలిటీ స్థాయి పోటీలు జనవరి 28 నుండి 31 వరకు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి పోటీలు ఫిబ్రవరి 3 నుండి 5 వరకు, జిల్లా స్థాయి పోటీలు ఫిబ్రవరి 9 నుండి 12 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఫిబ్రవరి 20 నుండి 23 వరకు రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతుందని తెలిపారు. ఈ క్రీడా పోటీలు జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లా అడిషనల్ కలెక్టర్ నరసింగారావు పర్యవేక్షణలో జరుగుతాయని తెలిపారు. జిల్లాలోని 13 మండలాల ఎంపిడిఒలు, జిల్లా విద్యాశాఖాధికారి సహకారంతో ఏంఈఓలు, మండల కన్వీనర్లు, క్లస్టర్ బాధ్యులు, జిల్లాలోని పిడిలు, పిఈటిలు సమన్వయంతో క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి క్రీడాకారుడు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకుని ఆన్లైన్ కాపీతో పాటు ఆధార్ జిరాక్స్ తీసుకురావాలని, రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాంశంలోనే పాల్గొనాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం జిల్లా యువజన క్రీడల అధికారి కార్యాలయం ఫోన్ నెంబర్లు 9885479896, 99593 44234 ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ సమ్మెలో మాట్లాడుతున్న ఐసిఈయు ప్రధాన కార్యదర్శి బి రంగారావు

**గద్వాల, వుదయం**




భారతదేశమంతట ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ లో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులు ఒక్కరోజు సమ్మెకు పిలుపు ఇవ్వడం జరిగింది. అట్టి సమ్మెకు ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ గద్వాల బ్రాంచ్ సెక్రటరీ బి రంగారావు మద్దతు తెలిపినారు. అట్టి సమ్మెల్లో పాల్గొన్న బి రంగారావు మాట్లాడుతూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు దేశవ్యాప్తంగా ఒకరోజు సమ్మె నిర్వహించబడుతున్నది. అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్న ఈ సమ్మెకు ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్, ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పూర్తి సంఘీభావాన్ని ప్రకటిస్తున్నది. భారత ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ కార్యకలాపాలు తలమానికంగా కొనసాగుతున్నాయి. ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన జనధన్ యోజన ద్వారా కనీసం మొత్తం లేకుండా కూడా ఓపెన్ చేసిన బ్యాంక్ 95% ప్రభుత్వ రంగ బ్యాంకులో ఉపయోగపడ్డాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులే అమలు పరుస్తున్నాయి. ప్రజల నుండి చిన్న మొత్తాలను డిపాజిట్ల రూపంలో స్వీకరించి పారిశ్రామికవేత్తలకు కోటానుకోట్ల రూపాయలను రుణాలుగా అందించి భారత పారిశ్రామిక అభివృద్ధి కోసం ఎంతో దోహదపడుతున్నది ప్రభుత్వ రంగ బ్యాంకులు మాత్రమే. ప్రపంచ వ్యాప్తంగా చూసినప్పుడు భారత బ్యాంకింగ్ వ్యవస్థ అత్యంత తక్కువ నష్టాలతో కొనసాగుతున్నది. ఇంత పటిష్ట పరిస్థితిలో ఉన్న భారత బ్యాంకింగ్ వ్యవస్థను విచ్ఛిన్నం చేసే దిశగా 27 ప్రభుత్వరంగ బ్యాంకులు ఉంటే వాటిని 12 బ్యాంకులుగా చేశారు. ఇంతటితో ఆగక భవిష్యత్తులో మరింతగా కుదించి దేశవ్యాప్తంగా ఐదు లేదా మూడు లేదా ఒకటే ప్రభుత్వ రంగ బ్యాంకులు ఉండే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీని ద్వారా సాధారణ ప్రజానీకానికి బ్యాంకింగ్ సేవలు దూరం అవ్వడమే కాకుండా ప్రైవేట్ పెత్తనం పెరిగిపోతుంది అని రంగారావు తెలిపారు. ఇప్పటికే ప్రైవేటు కార్పొరేట్లకు ఇచ్చిన అనేక రుణాలను వసూలు చేయడానికి బ్యాంకులకు స్వయం ప్రతిపత్తి లేదు. ప్రభుత్వ అజమాయిషి కొనసాగుతున్నది. నేడు బ్యాంకింగ్ సంఘాలు తలపెట్టిన సమ్మెలో ఇది అత్యంత ప్రధానమైనటువంటి అంశం. బ్యాంకులలో వ్యాపారం దినదినాభివృద్ధి జరుగుతుంటే కావలసినంత కొత్త నియామకాలు చేపట్టకపోవడంతో సర్వీస్ లకు అనేక అంతరాయం ఏర్పడుతున్నాయి. అందుచేత తక్షణమే కొత్త నియామకాలు చేపట్టి ఇప్పుడు ఉన్న సిబ్బందిపై ఒత్తిడి తగ్గించడమే కాకుండా మెరుగైన సేవలను ప్రజానీకానికి అందించి తద్వారా బ్యాంకింగ్ వ్యవస్థను పటిష్టపరిచే చర్యలు చేపట్టాలని కోరడం సహజమైనది. పర్మనెంట్ నియామకాలు చేపట్టకుండా కాంట్రాక్టు నియామకాలు చేపట్టి అత్యంత తక్కువ వేతనాలు చెల్లిస్తూ విపరీతమైన దోపిడీ బ్యాంకు రంగంలో కూడా ఉన్నది. ఈ సమ్మె ద్వారా దీన్ని కూడా ఉద్యోగ సంఘాలు వ్యతిరేకించడం హర్షనీయమైనది. ప్రపంచవ్యాప్తంగా ఐదు రోజుల పని దినం అమలు జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వము ఈ దేశంలోని బడా కార్పొరేట్ల ఒత్తిళ్లకు తలొగ్గి భారత బ్యాంకింగ్ వ్యవస్థలో ఆరు రోజుల పని దినాన్ని కొనసాగిస్తున్నది. దీనిని పూర్తిగా వ్యతిరేకించాలని రంగారావు తెలిపారు. బ్యాంకింగ్ వ్యవస్థతో పాటు ఇన్సూరెన్స్ రంగాన్ని కూడా విచ్ఛిన్నం చేసే ఆలోచనలలో కేంద్ర ప్రభుత్వం ఉన్నది. అందులో భాగంగానే ఇన్సూరెన్స్ రంగాల్లో ఎఫ్డిఐ ని 100% పెంచింది. 2022లో ఐపీఓ ద్వారా 6.5% వాటాలను విక్రయించి పెద్దగా ప్రభుత్వం లాభపడలేదు. అయినప్పటికీ ఎల్ఐసి నుండి మరిన్ని వాటాలు ఉపసంహరణకు కేంద్రం పావులు కదుపుతున్నది. ఐఆర్డిఏకు అపరిమిత అధికారులు ఇవ్వడం ద్వారా ప్రైవేట్ రంగాన్ని మరింత బలోపేతం చేసే ప్రయత్నాలకు కేంద్ర ప్రభుత్వం స్వీకారం చుట్టింది. వీటన్నింటికీ తోడు కార్మికులకు కార్మిక సంఘాలకు ఎలాంటి హక్కులు లేకుండా నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం అమలు తీసుకొచ్చింది. 29 కేంద్ర కార్మిక చట్టాల స్థానంలో రూపొందించిన ఈ లేబర్ కోళ్లు భవిష్యత్తులో ఎలాంటి కార్మికులకు అక్కులు లేకుండా చేయనున్నాయి. వీటన్నిటిని కూడా మనమందరము ఐక్యంగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉన్నది. ఈరోజు జరుగుతున్న ఈ ఒకరోజు బ్యాంకింగ్ సమ్మెకు మద్దతు తెలియజేస్తూ భవిష్యత్తులో కార్మిక వర్గమంతా ఉమ్మడిగా కార్యక్రమాలు చేపట్టకపోతే మన ఉనికికే ప్రమాదం ఏర్పడే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి అనీ రంగారావు తెలిపారు. ఈ ఉద్యమం కస్టమర్లకు వ్యతిరేకం కాదు స్థిరమైన మానవీయ, సమర్థవంతమైన బ్యాంకింగ్ వ్యవస్థ కోసం విశ్రాంతి పొందిన బ్యాంకర్ దేశానికి మెరుగ్గా సేవ చేస్తాడు. సమతుల్య ప్రామిక శక్తి ఆర్థిక చిరత్వాన్ని బలపరుస్తుంది. ఐదు రోజుల బ్యాంకింగ్ ఒక విలాసం కాదు ఇది ఆర్థిక మరియు మానవ అవసరం అని రంగారావు తెలిపారు.

# జోగులాంబ గద్వాల జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సన్నాహాలు వార్డులు, పోలింగ్ స్టేషన్ల వివరాలు విడుదల

**గద్వాల, వుదయం**

జోగులాంబ గద్వాల్ జిల్లాలో 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి వార్డులు, పోలింగ్ స్టేషన్ల జాబితాను ఎన్నికల సంఘం విడుదల చేసింది. ఈ జిల్లాలోని 4 మున్సిపాలిటీల్లో మొత్తం 77 వార్డులు ఉన్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం, మొత్తం జనాభా 1,13,709 కాగా, అందులో ఎస్టీలు 730, ఎస్సీలు 18,238 మంది ఉన్నారు. జనవరి 17, 2026 నాటికి మొత్తం ఓటర్ల సంఖ్య 1,08,524గా నమోదైంది, అందులో పురుషులు 52,851, మహిళలు 55,661, ఇతరులు 12 మంది. ఈ ఎన్నికల్లో 111 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు.

మున్సిపాలిటీల వివరాలు

- 👉 ఆలంపూర్ మున్సిపాలిటీ : 10 వార్డులు, 2011 జనాభా 13,232 (ఎస్టీలు 81, ఎస్సీలు 2,875). అసెంబ్లీ నియోజక వర్గం: 80 (ఎస్సీ)-ఆలంపూర్. పోలింగ్ స్టేషన్లు: 10. ఓటర్లు: పురుషులు 4,681, మహిళలు 4,940, ఇతరులు 1, మొత్తం 9,622.
- 👉 గద్వాల్ మున్సిపాలిటీ : 37 వార్డులు, 2011 జనాభా 59,289 (ఎస్టీలు 390, ఎస్సీలు 6,193). అసెంబ్లీ నియోజకవర్గం: 79-గద్వాల్. పోలింగ్ స్టేషన్లు: 66. ఓటర్లు: పురుషులు 31,684, మహిళలు 33,588, ఇతరులు 10, మొత్తం 65,282.
- 👉 ఐజా మున్సిపాలిటీ: 20 వార్డులు, 2011 జనాభా 27,921 (ఎస్టీలు 132, ఎస్సీలు 6,408). అసెంబ్లీ నియోజకవర్గం: 80 (ఎస్సీ)-ఆలంపూర్. పోలింగ్ స్టేషన్లు: 26. ఓటర్లు: పురుషులు 11,230, మహిళలు 11,786, ఇతరులు 0, మొత్తం 23,016.
- 👉 వడ్డేపల్లి మున్సిపాలిటీ : 10 వార్డులు, 2011 జనాభా 13,267 (ఎస్టీలు 127, ఎస్సీలు 2,762). అసెంబ్లీ నియోజక వర్గం: 80 (ఎస్సీ)-ఆలంపూర్. పోలింగ్ స్టేషన్లు: 9. ఓటర్లు: పురుషులు 5,256, మహిళలు 5,347, ఇతరులు 1, మొత్తం 10,604.

# శక్తిపీఠం తెలుగు డైరీ ఆవిష్కరణ




**నారాయణపేట, వుదయం**

శక్తి పీఠం మార్గదర్శకులు బ్రహ్మశ్రీ ఉట్కూర్ యజ్ఞనారాయణ పురోహిత్, శక్తి పీఠం ట్రస్ట్ సభ్యుల చేతుల మీదుగా మంగళవారము స్థానిక శక్తి పీఠం ప్రాంగణంలోని స్వామి శాంతా నంద సభా మండపంలో శక్తి పీఠం తెలుగు డైరీలను ఆవిష్కరించారు. ఉభయ తెలుగురాష్ట్రాలలోనే సంపూర్ణ పంచాంగం, హిందూ పండుగలతో కూడిన ఏకైక తెలుగు డైరీ శక్తి పీఠం నుండి వెలువడటం ఈ ప్రాంతవాసులందరికీ గర్వకారణమని ఉట్కూర్ యజ్ఞనారాయణ పురోహిత్ అన్నారు. కార్యక్రమములో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు దోమ సుధాకర్, నందిరాజశేఖర్, కర్నె గంగాధర్ రెడ్డి, ఉట్కూర్ విభావసు పురోహిత్ అగ్నిహోత్రి, నారాయణపేట జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకులబాలప్ప,శక్తి పీఠం ఉద్యోగ బృందం పాల్గొన్నారు.

# పల్లె వెలుగు బస్సుల్లో వినూత్న ప్రచారం

ప్రయాణికులను ఆకట్టుకుంటున్న మహిళా ఆర్టీసీ కండక్టర్ అనిత

**గద్వాల,వుదయం**



జోగులాంబ గద్వాల జిల్లా విమాన ప్రయాణాల్లో చెప్పే భద్రతా సూచనలను పల్లె వెలుగు ఆర్టీసీ బస్సుల్లో వినూత్నంగా వివరించి ప్రయాణికులను ఆకట్టుకుంటోంది ఓ మహిళా కండక్టర్. జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల డిపోకు చెందిన మహిళా కండక్టర్ అనిత పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు భద్రతా జాగ్రత్తలను ప్రత్యేక శైలిలో తెలియజేస్తూ, "ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం, సుగమం. ప్రయాణికుల రక్షణే ఆర్టీసీ ప్రధాన బాధ్యత" అనే సందేశాన్ని చక్కగా చేరవేస్తున్నారు ఇటీవల తాండూర్లో జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో ముగ్గురు అక్కాచెల్లెళ్లు మృతి చెందిన ఘటనపై స్పందించిన అనిత, ఆర్టీసీ యాజమాన్యం వెంటనే బాధిత కుటుంబాన్ని ఆదుకుందని తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రయాణికుల్లో అవగాహన పెంచేందుకే ఈ విధమైన ప్రచారం చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ఆదేశాల మేరకు ఈ భద్రతా ప్రచారం నిర్వహిస్తున్నట్లు కంట్రోలర్ వెంకటయ్య తెలిపారు. అనిత చేస్తున్న వినూత్న ప్రయత్నం ఇతర కండక్టర్లకూ ఆదర్శంగా నిలుస్తోందని ఆయన ప్రశంసించారు ప్రయాణికుల భద్రతపై అవగాహన కల్పిస్తూ సేవాభావంతో పనిచేస్తున్న కండక్టర్ అనిత చర్యలు ప్రశంసనీయం అని పలువురు ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు.

# కర్ధనూర్‌లో సమగ్ర సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి శంకుస్థాపన

**సంగారెడ్డి జిల్లా, వుదయం:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం – రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండల పరిధిలోని కర్ధనూర్ గ్రామంలో సమగ్ర సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయం (ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసెస్ కాంప్లెక్స్) నిర్మాణానికి జనవరి 28, 2026 ఉదయం 10.00 గంటలకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి గౌరవ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ & స్టాంప్స్, హౌసింగ్ మరియు సమాచార & ప్రజాసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేయనున్నారు.గౌరవ అతిథులుగా కార్మిక, ఉపాధి, శిక్షణ, గనులు & భూగర్భ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీ గడ్డం వివేక్ వెంకట స్వామి, ఆరోగ్యం, వైద్య, కుటుంబ సంక్షేమం, సైన్స్ & టెక్నాలజీ శాఖ మంత్రి శ్రీ సి. దామోదర్ రాజనర్సింహ, జీహెచ్ఎంసీ మేయర్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మి గారు హాజరవుతారు.ఈ కార్యక్రమానికి పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు అధ్యక్షత వహించనున్నారు.ప్రత్యేక ఆహ్వానితులుగా మెదక్ లోక్‌సభ సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు శ్రీ సి. అంజి రెడ్డి, శ్రీ మల్క కోమరయ్య, శ్రీ వి. యాదవ రెడ్డి, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతె శ్రీలత శోభన్ రెడ్డి, టీజీఐఐసీ చైర్‌పర్సన్ శ్రీమతి టి. నిర్మల జగ్గారెడ్డి తదితరులు పాల్గొననున్నారు.ఈ సమగ్ర కార్యాలయాల సముదాయం నిర్మాణానికి ఎం/ఎస్ రాజపుష్ప ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ప్రాయోజకత్వం వహిస్తోంది.ఈ కార్యక్రమాన్ని రిజిస్ట్రేషన్ & స్టాంప్స్ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ రాజీవ్‌గాంధీ హనుమంతు, ఐఏఎస్, మరియు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రవిణ్య, ఐఏఎస్ ఆహ్వానిస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్

**మహబూబ్ నగర్, వుదయం**



గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించినట్లే మున్సిపల్ ఎన్నికలను కూడా విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, డి.జి.పి.శివధర్ రెడ్డి,సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలతో పోలిస్తే మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య కొంచెం తక్కువగా ఉన్నప్పటికీ ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఓటర్లకు ఎన్నికలపై అవగాహన ఎక్కువగా ఉంటుంది కాబట్టి తప్పిదాలు చోటు చేసుకోకుండా పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా ఆయా జిల్లాల ఎన్నికల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎస్పీ బి.జానకి తో కలిసి వి.సి.లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి వి.సి అనంతరం జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు,మున్సిపల్ కమిషనర్ లతో ఏర్పాట్లు పై సూచించారు. జిల్లాలోని మహబూబ్ నగర్ కార్పొరేషన్,భూత్పూర్,దేవరకద్ర మున్సిపాలిటీల్లో నామినేషన్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. నామినేషన్ ఫారం లు సిద్ధంగా ఉంచాలని అన్నారు.ఎన్నికల నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లు,రిసెప్షన్ సెంటర్ లు,స్ట్రాంగ్ రూం లు ,కౌంటింగ్ హాల్ అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలు,రూట్ లు క్షేత్ర స్థాయిలో సందర్శించి ఏర్పాట్లు పక్కా గా చేసుకోవాలని అన్నారు.బ్యాలెట్ బాక్స్ లు సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. రిసెప్షన్ సెంటర్ కు వచ్చే బస్సులు పార్కింగ్ ఏర్పాట్లు,కౌంటింగ్ కు పార్కింగ్ ఏర్పాట్లు చూసుకోవాలని అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో పార్టీల పరంగా పోటీ చేసే అభ్యర్థులకు ఆయా పార్టీల గుర్తులు కేటాయించడం జరుగుతుందని, మిగతా ప్రక్రియ మొత్తం గ్రామపంచాయతీ ఎన్నికల మాదిరే ఉంటుందన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికీ మాస్టర్ శిక్షకులు అవసరమైన సహాయ సహకారాలు అందించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఎస్పీ డి.జానకి మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మున్సిపల్ ఎన్నికలను విజయవంతం చేసేందుకు అవసరమైన పోలీస్ బందోబస్తు నియమించనున్నట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద శాంతి భద్రతల విషయంలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని ఎస్పీ పేర్కొన్నారు.

# డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ & సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలింపు విరమించుకోవాలి..



సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గత మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ & సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పటాన్‌చెరు మండలం కర్ధనూర్ గ్రామానికి తరలించాలన్న ప్రతిపాదనను తక్షణమే ఉపసంహరించుకోవాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ & స్టాంప్స్, హౌసింగ్ & ఐటీ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యే లేఖ రాశారు.సంగారెడ్డి జిల్లా కేంద్రం కావడంతో జిల్లా స్థాయి కార్యాలయాలన్నీ ఇక్కడే కొనసాగాలన్నది పరిపాలనా నిబంధనలలో స్పష్టంగా ఉందని లేఖలో పేర్కొన్నారు.ప్రస్తుతం సంగారెడ్డిలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రజలకు సులభంగా అందుబాటులో ఉందని, దీనిని ఇతర ప్రాంతాలకు తరలిస్తే వృద్ధులు, మహిళలు, రైతులు, దినసరి కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేశారు.కార్యాలయం మారితే ప్రయాణ దూరం పెరగడం, అదనపు ఖర్చులు, సమయ నష్టం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు.ప్రజాభిప్రాయం తెలుసుకోకుండా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ప్రజల ఆర్థిక పరిస్థితిపై ప్రతికూల ప్రభావం పడే ప్రమాదం ఉందని, ప్రభుత్వ సేవలు సక్రమంగా అందడంలో ఆటంకాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. అందువల్ల ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సంగారెడ్డి నుంచే కొనసాగించేలా నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# తారా కళాశాలను సందర్శించిన కళాశాల విద్యా జాయింట్ డైరెక్టర్

**సంగారెడ్డి జిల్లా, వుదయం**

తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డి ని కళాశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బాల భాస్కర్ సందర్శించడం జరిగిందని కళాశాల ప్రిన్సిప ల్ డాక్టర్ ప్రవీణా తెలిపినారు. ఉన్నత విద్యాశాఖ కళాశాల జాయిన్ డైరెక్టర్ తారా కళాశాలను సందర్శించి నూతన బిల్డింగ్ అభివృద్ధి స్థాయిని,కళాశాలలో ప్రవేశ పెట్టిన నూతన సర్టిఫికెట్ కోర్సులు, వాటి ద్వారా విద్యార్థులు పొందుతున్న ప్రయో జనాలను చూసి సంతృప్తిని వ్యక్తం చేయడం జరిగింది. అదేవిధంగా కళాశాలలో ప్రతి రూము సందర్శించి అధ్యాపకులు విద్యార్థులకు చేస్తున్న బోధనపై సంతృప్తిని వ్యక్తం చేయడమే కాకుండా కళాశాల విద్యార్థులు రిపబ్లిక్ డే పరేడ్లో పాల్గొనడం, జాతీయ సమైక్యత శిబిరాలకు ఎంపిక కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా కళాశాలలో నిర్వహించిన తంజావూర్ పెయింటింగ్ సంబంధించి సర్టిఫికెట్ కోర్సును ప్రశంసిస్తూ విద్యార్థులు వేసిన వివిధ పెయింటింగ్లను చూసి వారిని అభినందించడం జరిగింది.

# మార్కెట్ యార్డ్ కౌంపౌండ్ గోడను అక్రమంగా కూల్చివేతను పరిశీలించిన సరిత

గద్వాల, వుదయం



జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల కేంద్రము మార్కెట్ యార్డ్ కు చుట్టూ పశువులు లోపలికి రాకుండా రక్షణ గోడను కూల్చి శాపింగ్ కాంప్లెక్స్ నిర్మించుకొనుటకు దాదాపు ఇరవై రెండు మంది వ్యాపారస్తులు గోడను కూల్చడంపై ఎటువంటి తీర్మాణం లేకుండా కూల్చడం పై గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత గోడను పరిశీలుస్తూ ఇటువంటి ఆక్రమణలపై వెంటనే కఠినచర్య తీసుకోవాలని మార్కెట్ యార్డ్ సెకరెటరి కు చెప్పడం జరిగింది. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ ఆదివారము, సోమవారము ఘన్నతంత్ర దినోత్సవము రెండు రోజులు సెలవు రావడంతో ఇదే అదునుగా చూసుకొని కాంపొండ్ పలగొట్టి శాప్స్ కట్టాలన్న ఉద్యేశ్యముతో కాంపొండ్ పలగొట్టడం జరిగిందని వారు ఎటువంటి తీర్మాణము లేకుండా ఇలా చెయ్యడం పై వారు తిరిగి వారం లోపల కాంపొండ్ నిర్మించాలని లేనిచో ఎలక్షన్లు వస్తాయి మళ్ళీ కుదరదు కాబట్టి వెంటనే మళ్ళీ కాంపొండ్ నిర్మించే బాధ్యత వారిదే అని లేనిచో వ్యవసాయ శాఖమంత్రి, డి ఎమ్, ద్రుష్టి కి తీసుకెళ్తామని చెప్పడం జరిగింది. వెంటనే వారిపై పోలీసు స్టేషన్లో కేసులు నమోదు చెయ్యాలని మార్కెట్ యార్డ్ సెకరెట్రీకి హుకుం జారీ చెయ్యడం జరిగింది. ఈ సందర్భముగా మార్కెట్ యార్డ్ సెకరెట్రీ మాట్లాడుతూ వారు ఎటు వంటి సమాచారము మాకు ఇవ్వలేదని వారికి ఎటువంటి పర్మిషన్ ఇవ్వలేదని వారే స్వతహాగా నిర్మాణం చేసుకుంటున్నారని వారిపై పై అధికారులకు కాంప్లెంట్ ఇచ్చామని, అలాగే పోలీస్ కాంప్లెంట్ ఇచ్చామని త్వరలో వారిపై చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ విషయమై శాపు యాజమాన్యంతో మాట్లాడగా 2018లో గత సెకరేట్రీ అందరి సమ్మతితో తీర్మాణం చేసి కాళీ స్థలము మేము కొనడం జరిగిందని నిర్మాణం చేసుకొనుటకు మాకు హక్కు గలదని అందుకే మేము నిర్మాణం చేసుకుంటున్నామని ప్రస్తుత ఛైర్మెన్ వైస్ ఛైర్మెన్ ప్రస్తుత సెకరేట్రీ బాజాప్త మాకు పర్మిషన్ ఇచ్చింద్రని చెప్పడం జరిగింది. ఈ స్థలము ఎవ్వరికీ చెందుతుందన్న విషయము ఎప్పుడు తెలుస్తుందన్న విషయముకై వేచి చూడాలి మరి.

# గీతంలో బిగ్ డేటా అనలిటిక్స్ పై కార్యశాల

సంగారెడ్డి జిల్లా, వుదయం



గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సీఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో ఎంటెక్ విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న రెండు రోజుల 'బిగ్ డేటా అనలిటిక్స్: ఆచరణాత్మక శిక్షణ' మంగళవారం ప్రారంభమైంది.

ఈ కార్యశాలను ప్రొఫెసర్ ప్రీతి పర్వేకర్ నిర్వహిస్తుండగా, నాగ పూర్ ప్రభుత్వ కళాశాలలోని సీఎస్ఈ విభాగం ఆచార్యుడు డాక్టర్ కమలా కాంత్ లక్షణ్ బవాంకులే ప్రధాన వక్తగా పాల్గొంటున్నారు. హడూప్ ఉపయోగించి డిస్ట్రిబ్యూటెడ్ కంప్యూటింగ్ పై విద్యార్థులకు ఆచరణాత్మక అవగాహన కల్పించడం దీని లక్ష్యమన్నారు. ఈ శిక్షణలో భాగంగా, ప్రాథమిక భావనలు, సిస్టమ్ రూపకల్పన, ఆచణాత్మక వ్యాయామాలపై దృష్టిసారిస్తున్నారు. ఇందులో పాల్గొనేవారు బిగ్ డేటా ప్రాసెసింగ్, డిస్ట్రిబ్యూటెడ్ సిస్టమ్ డిజైన్ పై సమగ్ర అవగాహన పొందుతారని తెలియజేశారు.

# అయిజ మున్సిపాలిటీలో బిజేపిని గెలిపించాలి.. బిజేపి జిల్లా ఇన్‌చార్జ్ మర్రి బాపురెడ్డి

అలంపూర్, వుదయం



జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ, విద్యానగర్ కార్యాలయంలో అయిజ మండల అధ్యక్షుడు గోపాల కృష్ణ, పట్టణ అధ్యక్షుడు భగత్ రెడ్డి అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా జిల్లా ఇన్‌చార్జ్ మర్రి బాపు రెడ్డి, జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు, ఎన్నికల కన్వీనర్ ఎస్.రామచంద్ర రెడ్డి హజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయిజ మున్సిపాలిటీలో రానున్న ఎన్నికలలో ఘనమైన మెజారిటీతో బీజేపీ అభ్యర్థులను గెలిపించి, ప్రతి వార్డులో బీజేపీ కౌన్సిలర్లను గెలిపించినట్లయితే, అయిజ ను ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయడం చాలా సులభతరం అవుతుందని స్పష్టం చేశారు. అయిజ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన నియోజకవర్గ ఏర్పాటుపై ఇది వరకే అరుణమ్మ అయిజను ప్రత్యేక నియోజకవర్గంగా చేస్తానని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆ హామీ అమలు కావాలంటే బీజేపీ మరింత బలంగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే అయిజ మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు వంటి మౌలిక అభివృద్ధి పనులు ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే కొనసాగుతున్నాయని తెలిపారు. నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా ప్రజల విశ్వాసాన్ని సంపాదించిందని అన్నారు. ప్రతి మున్సిపాలిటీ వార్డులో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ లో బీజేపీ అధికారంలోకి రావాలంటే స్థానిక సంస్థల ఎన్నికల నుంచే పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. గెలుపు అవకాశాలు, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని స్క్రూటినీ కమిటీ ద్వారా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని స్పష్టం చేశారు. కేంద్రం, రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాలంటే స్థానిక ఎన్నికలు అత్యంత కీలకమని, బీజేపీ అభ్యర్థులను మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. అయిజ మున్సిపాలిటీ పై బీజేపీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం ఎలా పని చేయాలి, ఏ విధంగా ప్రజల వద్దకు వెళ్లాలి అనే అంశాలపై కార్యకర్తలకు స్పష్టమైన మార్గదర్శనం చేశారు. మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి విశ్వాసం నింపాలని, అలాగే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఇచ్చిన అమలు కాని హామీలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల కో కన్వీనర్ సంఘాల సంజీవ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదన్న, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భీమ్సేన్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రదీప్ కుమార్, అయిజ పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, బెల్లంకొండ నాగరాజు, మున్నూరు అశోక్, ఖుషి, వీరయ్య చారి, లక్ష్మణాచారి, బ్రహ్మయ్య చారి, భీమన్న, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను విజయవంతం చేయాలి..

గద్వాల, వుదయం



గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించినట్లే మున్సిపల్ ఎన్నికలను కూడా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలతో పోలిస్తే మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య కొంచెం తక్కువగా ఉన్నప్పటికీ ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఓటర్లకు ఎన్నికలపై అవగాహన ఎక్కువగా ఉంటుంది కాబట్టి తప్పిదాలు చోటు చేసుకోకుండా పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేలా ఆయా జిల్లాల ఎన్నికల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి వీసీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ వీసీ అనంతరం జిల్లా ఎన్నికల అధికారులతో మాట్లాడారు. జిల్లాలోని నాలుగు పురపాలికల్లో నామినేషన్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల నిర్వహణపై అన్ని మున్సిపాలిటీల అధికారులతో తరచూ టెలీ, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీల పరంగా పోటీ చేసే అభ్యర్థులకు ఆయా పార్టీల గుర్తులు కేటాయించడం జరుగుతుందని, మిగతా ప్రక్రియ మొత్తం గ్రామ పంచాయతీ ఎన్నికల మాదిరే ఉంటుందన్నారు. ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికీ మాస్టర్ శిక్షకులు అవసరమైన సహాయ సహకారాలు అందించనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మున్సిపల్ ఎన్నికలను విజయవంతం చేసేందుకు అవసరమైన పోలీస్ బందోబస్తు నియమించనున్నట్లు తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద శాంతి భద్రతల విషయంలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కార్మికులకు దుస్తుల పంపిణీ

నారాయణపేట టౌన్, వుదయం



నారాయణపేట మార్కెట్ యార్డులో పనిచేసే కార్మికులకు మంగళవారం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదాశివారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు కె.శివకుమార్ రెడ్డి ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి ఆదేశాల మేరకు దుస్తులు పంపిణీ చేశారు. మార్కెట్లో పనిచేస్తున్న దడ్ వాయిలు, హమాలీలు, చాట కూలీలు అందరూ పాల్గొని ఈ చిరు కానుకను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కోణంగేరి హనుమంతు, మార్కెట్ డైరెక్టర్లు, మార్కెట్ సిబ్బంది, మార్కెట్ వ్యాపారస్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా శివ స్వాముల మహా పడిపూజ.. భక్తి శ్రద్ధలతో పాల్గొన్న శివదీక్ష స్వాములు..

నాగర్ కర్నూల్, వుదయం



పట్టణంలోని రూబీ గార్డెన్ దగ్గర గురు స్వామి బోజ్జన్న నివాసములో మంగళవారం నాడు గురు స్వామి పలుస విజయ్ కుమార్ స్వామి ఆధ్వర్యంలో శివ స్వాముల మహా పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో శివ స్వాములు శివనామ స్మరణ చేసుకుంటూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి పంచామృత, బిల్వ, భస్మ, పుష్ప అభిషేకాలు చేశారు. శివనామస్మరణతో మారుమోగించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శివ దీక్షాస్వాములు, గురు స్వాములు, భక్తులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ చేతులు మీదుగా ఉత్తమ ఎస్ఐగా ప్రశంసా పత్రం అందుకున్న అయిజ ఎస్ఐ శ్రీనివాసరావు



అలంపూర్, వుదయం

జోగులాంబ గద్వాల జిల్లా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం వేడుకలలో ఉత్తమ పోలీసులుగా అయిజ పోలీస్ స్టేషన్ నుంచి ముగ్గురికి చోటు దక్కింది. ఉత్తమ ఎస్ఐ శ్రీనివాస రావు, ఉత్తమ హెడ్ కానిస్టేబుల్ జయన్న, ఉత్తమ కానిస్టేబుల్ నర్సింహులు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు చేతుల మీదుగా ఉత్తమ పోలీసులుగా గుర్తింపు, ప్రశంసాపత్రం తీసుకున్నారు. భవిష్యత్తులో ప్రజలకు మంచిగా సేవలు అందించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు.

# పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి.. జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు

నారాయణపేట టౌన్, వుదయం



పదో తరగతిలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో ఆకస్మికంగా సందర్శించి పదవ తరగతి విద్యార్థులకు అన్ని సబ్జెక్టులలో సిలబస్ పూర్తయినదా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు అభ్యాస దీపికలోని ముఖ్యంశాలు చదివినచో విద్యార్థులు సులభంగా ఉత్తీర్ణులవుతారని వీక్లీ టెస్ట్ రివిజన్ టెస్ట్ లు ప్రతి విద్యార్థి రాయాలని సూచించారు. విద్యార్థులు రాసినటువంటి జాబ్ పత్రాలను దిద్ది మార్కులను రిజిస్టర్లో ఎంట్రీ చేయాలని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులను సమావేశం ఏర్పాటు చేసి సబ్జెక్టులో వచ్చిన మార్కులను విశ్లేషణ చేసి అందరూ విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు చేయాలని తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల హాజరు విద్యార్థుల ఎఫ్ ఆర్ ఎస్ ను మధ్యాహ్న భోజన మెన్ ప్రకార ము విద్యార్థులకు రుచికరమైన భోజ నం అందించాలని శుభ్రత ను పాటించాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి, పదో తరగతి బోధించే ఉపాధ్యాయులు భాను ప్రకాష్, నర్సింహ, నిర్మల, రఘురాం రెడ్డి ఉన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

నారాయణపేట, వుదయం



నారాయణపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్,డైరీ ని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ మంగళవారం ఆవిష్కరించారు.జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో టిజియూఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా విద్యాశాఖ అధికారి గోవింద రాజు. ఇట్టి కార్యక్రమంలో టిజియూఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నాయక్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు రాజు నాయక్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు ధారాసింగ్, మహబూబ్ నగర్ జిల్లా అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి బాలకోటి, ఉపాధ్యాయులు సాయికుమార్ లు పాల్గొన్నారు.

# కార్మికుల పిల్లలు, కార్మికులకు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

### సహాయ కార్మిక కమిషనర్ మహేష్

గద్వాల, వుదయం

సంక్షేమ పథకాలలో భాగంగా దుకాణాలు, వాణిజ్య సంస్థలు, కర్మాగారాలు, మోటారు రవాణా సంస్థలు, సహకార సంస్థలు, ధార్మిక లేదా ఇతర ట్రస్టుల్లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలు మరియు కార్మికులకు ఉపకార వేతనాల కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు సహాయ కార్మిక కమిషనర్ మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫారములు సంబంధిత సహాయ కార్మిక కమిషనర్ కార్యాలయంలో పొందవచ్చును. దరఖాస్తులను ఫిబ్రవరి 15వ తేదీ లోపు సంబంధిత కార్యాలయంలో సమర్పించవలసిందిగా కోరారు. అసంపూర్తిగా ఉన్నవి లేదా గడువు ముగిసిన తరువాత సమర్పించిన దరఖాస్తులు తిరస్కరించబడును. 2024–25 విద్యా సంవత్సరంలో దిగువ తెలిపిన కోర్సులలో ఉత్తీర్ణులైన వారికి వారి ప్రతిభ ఆధారంగా ఉపకార వేతనాలు చెల్లించబడును.పదవ తరగతి, ఐటిఐ వారికి – రూ.1,000/–, పాలిటెక్నిక్ వారికి – రూ.1,500/–ఇంజనీరింగ్, మెడిసిన్, లా, బీఎస్సీ అగ్రికల్చర్, బీఎస్సీ వెటర్నరీ, బీఎస్సీ నర్సింగ్, బీఎస్సీ హార్టికల్చర్, బీసీఏ, ఎంసీఏ, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, బీబీఏ, ఎంబీఏ, డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబొరేటరీ టెక్నీషియన్, పీజీ డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబొరేటరీ టెక్నీషియన్ కోర్సుల వారికి – రూ. 2,000/–, మార్కుల శాతం ఆధారంగా అభ్యర్థులు ఎంపిక చేయబడతారు.

# కాంగ్రెస్ మాయ మాటలకు మోసపోవద్దు.. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ

నారాయణపేట టౌన్ వుదయం



మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీరిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో పట్టణ ప్రజలను కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయించలేదని విమర్శించారు. కానీ ఎన్నికలు రావడంతో మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు వందల కోట్ల నిధులతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడుతున్నారని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారాయణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రగతి ఏమిటంటే పట్టణంలోని 65 వేల మందికి జిల్లా ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరం తరలించి వైద్యం దూరం చేయడమేనని ధ్వజమెత్తారు. పట్టణంలో జరిగిన అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనేనని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే మరింత అభివృద్ధి కి ఆస్కారం ఉంటుందని బిజెపి నీ ఆదరించాలని కోరారు.

# చట్ట ఉల్లంఘన తగదు- ఆతిథ్య ఉపన్యాసంలో స్పష్టీకరించిన డాక్టర్ అర్షియా సేథి

సంగారెడ్డి జిల్లా, వుదయం



చట్టాలను మనం గౌరవిస్తే, అవి మనకు చట్టపరమైన రక్షణలను కల్పిస్తాయని, చట్ట ఉల్లంఘన తగదని ఫుల్ బ్రైట్ ఫెలో (రెండుసార్లు),విద్యావేత్త, కేఆర్ఐ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, అన్‌మ్యూట్ సహ వ్యవస్థాపకురాలు డాక్టర్ అర్షియా సేథి స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని లలిత, ప్రదర్శన కళలు విభాగం ఆధ్వర్యంలో 'మౌనాన్ని వీడడం: నేటి భారతదేశంలో కళలు, చట్టం' అనే అంశంపై ఆమె మంగళవారం ఆతిథ్య ఉపన్యాసం చేశారు.డాక్టర్ సేథీ మేధో సంపత్తి హక్కుల (ఐపీఆర్) గురించి సమగ్రమైన అవలోకనాన్ని అందించారు. ముఖ్యంగా సాహిత్య, సంగీత రచనలలో కాపీరైట్, భౌగోళిక సూచనలు (జీఐ), సంబంధిత మినహాయింపులపై దృష్టి సారించి, అనేక చారిత్రాత్మక న్యాయ కేసుల ద్వారా తన వాదనలను వినిపించారు. ఐపీఆర్ అనేవి పారిశ్రామిక, శాస్త్రీయ, సాహిత్య, కళా రంగాలలో మేధో కార్యకలాపాల నుంచి ఉత్పన్నమయ్యే సృజనలను రక్షించే చట్టపరమైన హక్కులని ఆమె వివరించారు. ఉద్యోగ కల్పన, ఆదాయ సృష్టి, ఆర్థిక వృద్ధిలో వాటి కీలక పాత్రను ఆమె విశదీకరించారు. డాక్టర్ సేథీ కాపీరైట్, ట్రేడ్ మార్కులు, సాహిత్య దొంగతనం, పైరసీ వంటి మేధో సంపత్తి హక్కుల ముఖ్య రూపాలను వివరించారు. అలాగే, ప్రింట్, కొత్త మీడియా, కళలు, ప్రసార మాధ్యమాలు, చలనచిత్రాలు, నాటక కళలు, సంగీతం వంటి రంగాలను సృజిస్తూ, 1957 కాపీరైట్ చట్టం, దాని 2012 సవరణల గురించి చెప్పారు. కాపీరైట్ ను 'హక్కుల సమూహం'గా ఆమె అభివర్ణించారు. ప్రచురించిన, ప్రచురించని అసలైన రచనలకు ఇది వర్తిస్తుందని, ఇందులో సానుకూల, ప్రతికూల హక్కులుంటాయని చెప్పారు. కష్టం, సృజనాత్మకత సూత్రాలతో పాటు వాస్తవికత యొక్క పరీక్షలను ఆమె వివరించారు. కళా సంప్రదాయాలలో గురువుల హక్కులను, రచనలు గౌరవం పొందుతున్నప్పటికీ, ఏ వ్యక్తి కూడా ఒక కళా రూపంపై గుత్తాధిపత్యాన్ని హక్కును కోరలేరని డాక్టర్ సేథీ స్పష్టీకరించారు. కాపీరైట్ కు మినహాయింపులను వివరిస్తూ, కళాకారుల నైతికహక్కులు, క్రియేటివ్ కామన్స్, సక్రమ వినియోగం, కాపీరైట్ గడువు తీరిపోవడం వంటి అంశాలను డాక్టర్ సేథీ చర్చించారు. తొలుత, కార్యక్రమ సమన్వయకర్త వైష్ణవి అతిథిని స్వాగతించి, సభికులకు పరిచయం చేశారు. లలిత, ప్రదర్శన కళల విభాగానికి చెందిన డాక్టర్ లలిత సింధూరి, డాక్టర్ ఆదిశేషయ్య అతిథిని జ్ఞాపికతో సత్కరించారు.

# పుట్టినిల్లు గుర్రం గడ్డకు బయలుదేరిన జమ్ములమ్మ దేవత

గద్వాల, వుదయం



మాఘశుద్ధ పౌర్ణమి సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాలో జమ్మిచేడి గ్రామం నందు వెలసిన శ్రీ జమ్ములమ్మ మరియు పరుశురాములు జాతర సందర్భంగా మంగళవారం రోజు గద్వాల నుండి గుర్రం గడ్డ గ్రామంలో వెలిసిన జమ్మలమ్మ దేవతను తీసుకొని రావడానికి ఎద్దుల బండిపై ఊరేగింపుగా వెళ్లారుజనవరి 27 నుండి జమ్మిచేడు జమ్మలమ్మ బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండగా అమ్మవారి పుట్టినిల్లు అయినా దివి గ్రామం కృష్ణానది మధ్యలోనీ గుర్రం గడ్డ శ్రీ జమ్ములమ్మ దేవాలయాన్ని దేవాదాయ శాఖ అందంగా ముస్తాబు చేస్తున్నది. మంగళవారం అమ్మవారిని జమ్మిచేడు నుండి గుర్రం గడ్డ గ్రామానికి భారీ ఊరేగింపుతో వెళ్లి బుధవారం ఉదయం జమ్మిచేడు ఆలయానికి తీసుకువస్తారు. దేవాలయ ఈవో పురందర కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నుండి అమ్మవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని ఆలయ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో జములమ్మ ఆలయము దగ్గర పూజలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ జాతరకు ఇతర రాష్ట్రాల నుంచి మహారాష్ట్ర ,కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణలో ఉన్న ఇతర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లను చేస్తున్నామని, జమ్మిచేడు జమ్ములమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు వెంకటరాములు, దేవాలయ కార్య నిర్వహణ అధికారి పురేందర్ అన్నారు.

# మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించాలి: ఎంపీ డీకే అరుణ

గద్వాల, వుదయం



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బిజెపి కార్యాలయంలో మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డి కే అరుణ మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలకు షెడ్యూల్ నేడు వచ్చే ఛాన్స్ ఉందని, అన్ని మున్సిపాలిటీలలో పోటీ చేసేందుకు బీజేపీ అభ్యర్థులు సిద్ధమవుతున్నారని అన్నారు. ఎన్నికల్లో గద్వాల మున్సిపాలిటీలో బీజేపీ అభ్యర్థులను పెద్ద ఎత్తున గెలిపించాలని పట్టణ ప్రజలను కోరారు. పదేళ్లుగా గద్వాల బాగుకోరిన వారు ఎవరు లేరని విమర్శించారు. మున్సిపాలిటీ లలో పరిస్థితులు అస్తవ్యస్తంగా, ఇండ్లు లేని నీరుపేద ప్రజలు ఉన్నారు. పిల్లికుంట్లలో నాడు మంత్రి హోదాలో 3 వేల మందికి పట్టాల పంపిణీ చేశామని తెలిపారు. ప్రైవేటు భూములు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసి, మార్కెట్ రేటు ప్రకారం ఇవ్వాలని భావించి, సొంత నిధులు అదనంగా ఖర్చు చేసి 78 ఎకరాల భూమి కొనుగోలు చేసి పేదలకు పట్టాలు పంపిణీ చేశామని అన్నారు. గద్వాల ఎమ్మెల్యే బి ఆర్ ఎస్.లో ఉన్నారో, కాంగ్రెస్ లో ఉన్నారో ప్రజలకు తెలుసు అని అన్నారు. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అయితే ఆ పార్టీ నుంచి ఓట్లు అడగాలి, కానీ అది చేయడం లేదు. ఎమ్మెల్యే కాంగ్రెస్ లో కొనసాగుతున్నారని స్పష్టం అవుతుందని తెలిపారు.అభివృద్ధి కోసం అధికార పార్టీకి వెళ్ళమని అంటున్నారు. ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలకు పంపిణీ చేసిన ప్లాట్ల పట్టాలు లాక్కొని, డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మిస్తామని అసెంబ్లీ ఎన్నికల్లో ఆశ చూపారు.

ఇప్పటికి ఆ పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కూడా ఇవ్వలేదని తెలిపారు. గద్వాలలో ఆసుపత్రికి, స్కూల్ కి, కాలేజికి అన్నింటికి ఆ భూమిని వినియోగిస్తున్నారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ లకు ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. సొంత స్థలం ఉంటేనే ఇండ్లు ఇస్తామని అంటున్నారు.పట్టణ ప్రాంత ప్రజలను పదేపదే మోసం చేస్తున్నారు. 2లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చేందుకు నెట్టెం పాడు కొట్లాడి తీసుకువస్తే, బి ఆర్ ఎస్. చేసిందని చెప్పుకుంటున్నారు. అలా చెప్పుకోవడానికి వాళ్ళది నోరా, మోరా అర్థం కావడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థలం లేని వాళ్లకు స్థలంతో పాటు, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. గద్వాల చీరలకు మంచి వ్యాపారం ఉన్న, చేనేత పార్కు మాత్రం ఎక్కడి గొంగడి అక్కడే అన్నట్లు ఉందని విమర్శించారు. అభివృద్ధి ఎవరు చేశారో ప్రజలకు తెలుసు అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో 21 వేల ఓట్ల బీజేపీ కి మెజారిటీ ఇచ్చారు. కుల మత బేధం లేకుండా బీజేపీని గెలిపించండని పిలుపునిచ్చారు. గద్వాల అభివృద్ధి కుంటుపడటం చూస్తే బాధ కలుగుతుందని అన్నారు. కొట్లాడి గద్వాల జిల్లా కేంద్రాన్ని సాధించుకున్నాం, డబ్బు ప్రలోభాలకు ప్రజలు ఓటు అమ్ముకోకండి, పని చేసే వ్యక్తులు ఎవరు అని ఆలోచింది ఓటు వేయండ అన్నారు. ప్రతి మున్సిపల్ వార్డులలో బీజేపీ విజయదంఖా మోగించాలని పిలుపునిచ్చారు. గెలుపు అవకాశాలు ఎవరికి ఉన్నాయో ఆలోచించి పార్టీ టిక్కెట్ ఇస్తుందని, టిక్కెట్ ఎవరికి వచ్చినా అందరూ కలసి బీజేపీ విజయానికి కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యకమంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు రామాంజనేయులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

# రక్తపోటు సరిగ్గానే చెక్ చేసుకుంటున్నారా?

రక్తపోటు తరచూ ఇంట్లోనో లేక ఆస్పత్రికి వెళ్లో చెక్ చేసుకోవడం నేటి కాలంలో సాధారణం అయిపోయింది. ముఖ్యంగా బీపీ చెకింగ్‌కి చాలా మంది ఇంట్లోనే చెక్ చేసు



కోవడానికి ప్రయత్నిస్తుంటారు. అధిక రక్తపోటుతో బాధపడుతున్న వ్యక్తులు రక్తపోటును తనిఖీ చేయడంలో కొన్ని తప్పులు చేస్తుంటారు. దీని వల్ల తప్పుడు రీడింగ్ వస్తుంది. నేటి జీవన శైలి కారణంగా చిన్న వయసులోనే బీపీ, డయాబెటిస్ పలకరిస్తున్నాయి. దీంతో తరచూ వీటిని ఇంట్లోనో లేక ఆస్పత్రికి వెళ్లో చెక్ చేసుకోవడం పరిపా పోయింది. ముఖ్యంగా బీపీ చెకింగ్‌కి చాలా మంది ఇంట్లోనే చెక్ చేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. అధిక రక్తపోటుతో బాధపడుతున్న వ్యక్తులు రక్తపోటును తనిఖీ చేయడంలో కొన్ని తప్పులు చేస్తుంటారు. దీని వల్ల తప్పుడు రీడింగ్ వస్తుంది. జనరల్ ప్రాక్టీషనర్ డాక్టర్ విశాఖ ఖచ్చితమైన రీడింగ్ పొందడానికి అనుసరించే పద్ధతి గురించి చెబుతున్నారు. సాధారణంగా రక్తపోటును తనిఖీ చేసేటప్పుడు తెలిసో.. తెలియకో.. చేసే తప్పులు రీడింగ్‌ను ఎలా పెంచుతాయో లేదా తగ్గిస్తాయో ఆమె ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో వివరించారు. శారీరక శ్రమ లేదా భావోద్వేగ ఒత్తిడి తర్వాత వెంటనే రక్తపోటును కొలవడం సాధారణంగా అందరూ చేసే తప్పు. ఇది సిస్టోలిక్ రక్తపోటును తప్పుగా పెంచుతుంది. ఇటువంటి రీడింగ్‌లు వ్యక్తి వాస్తవ బేస్‌లైన్ స్థాయిలను వెల్లడించదు. బీపీ చెకప్ చేసుకునే ముందు ఐదు నిమిషాలు నిశ్శబ్దంగా కూర్చోవడం మంచిది. చెకప్ సమయంలో కూర్చునే తప్పుడు భంగిమ కూడా రీడింగ్‌ను ప్రభావితం చేస్తుంది. కాళ్ళు అడ్డంగా పెట్టుకుని, వేలాడిస్తూ.. తగినంత వీపు మద్దతు లేకుండా కూర్చున్నప్పుడు రక్తపోటు రీడింగ్‌లు 10 ఎఎఊణ నుంచి 15 ఎఎఊణ వరకు పెరుగుతాయి. రీడింగ్ సమయంలో వీపు భాగం కుదురుగా ఉంచాలి. రెండు పాదాలు నేలపై ఉంచాలనే విషయాలు నిర్ధారించుకోవాలి. ఇలా చేస్తే చెకప్ సక్రమంగా ఉంటుంది. చేయి వేలాడదీయడం లేదా సపోర్ట్ లేకుండా ఉండటం మరొక సాధారణ తప్పు. చేయి గుండె స్థాయి కంటే తక్కువగా ఉంచినట్లయితే తప్పుగా అధిక రక్తపోటు రీడింగ్ వస్తుంది. అదేవిధంగా చేయి చాలా ఎత్తుగా పైకి లేపినా తప్పుగా తక్కువ రీడింగ్ వస్తుంది. చేయి గుండె స్థాయిలో సౌకర్యవంతంగా ఉండేలా ఉంచాలి. ఇది రక్తపోటును కొలవడానికి సరైన భంగిమ. కఫ్ సైజు అనేది రక్తపోటు రీడింగ్‌లను ప్రభావితం చేసే మరో ముఖ్యమైన అంశం. చాలా చిన్నగా ఉన్న కఫ్ తప్పుగా రీడింగ్‌లను పెంచుతుంది. అలాగే పెద్దగా ఉన్న కఫ్ కూడా తప్పుగా తక్కువ రీడింగ్‌కు దారితీస్తుంది. ఖచ్చితమైన కొలత కావాలంటే చేయి చుట్టుకొలతకు తగిన కఫ్‌ను మాత్రమే ఉపయోగించాలి. ఒకే రక్తపోటు రీడింగ్ ఆధారంగా రోగ నిర్ధారణ లేదా చికిత్స చేయడం తగినది కాదు. రోజంతా రక్తపోటు హెచ్చుతగ్గులకు లోనవుతూ ఉంటుంది. కేవలం ఒకే రీడింగ్‌పై ఆధారపడటం తప్పుడు చికిత్సకు దారితీయవచ్చు. చికిత్సకు ముందు కనీసం రెండు రీడింగ్‌లను తీసుకోవాలి. ఒకటి పడుకున్నప్పుడు, మరొకటి కూర్చున్నప్పుడు తీసుకోవాలి.

# బ్రెడ్ ఆమ్లెట్, మొలకలు టిఫిన్‌కి ఏది బెస్ట్..!

బరువు తగ్గేవారికి బ్రెడ్ ఆమ్లెట్, మొలకలు రెండూ ప్రయోజనకరమే. బ్రెడ్ ఆమ్లెట్‌లో అధిక ప్రొటీన్.. ఆకలిని తగ్గిస్తుంది. అయితే తక్కువ నూనెతో, వైట్ బ్రెడ్ లేకుండా తీసుకోవాలి. మొలకలలో అధిక ఫైబర్ ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచి, కొవ్వును కరిగిస్తుంది. నిపుణుల ప్రకారం, బరువు తగ్గడానికి మొలకలు మెరుగైన ఆప్షన్. మనం ఉదయం తీసుకునే అల్పాహారం ఆ రోజంతా శరీరాన్ని యాక్టివ్‌గా ఉంచేలా చేస్తుంది. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునే వారు బ్రెడ్ ఆమ్లెట్ లేదా మొలకలు లాంటి అధిక ప్రొటీన్ ఆహారాలను తరచుగా తీసుకుంటూ ఉంటారు. ఈ రెండు ఆహారాలు బరువు తగ్గడానికి ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, ఏది ఎక్కువ బలాన్ని చేకూరుస్తుందనే సందేహం ఉంటుంది. పోషకాహార నిపుణుల ప్రకారం, బ్రెడ్ ఆమ్లెట్ బరువు తగ్గడానికి సహాయపడుతుంది, కానీ తక్కువ నూనెతో తయారు చేయాలి. రెండు గుడ్లు, రెండు బ్రెడ్ ముక్కల ఆమ్లెట్‌లో 250–350 క్యాలరీలు, 18–22 గ్రాముల ప్రొటీన్ ఉంటాయి. గుడ్లలోని ప్రొటీన్ ఆకలిని తగ్గిస్తుంది. అయితే, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు ఉండే తెల్ల బ్రెడ్‌కు దూరంగా ఉండాలి. మొలకలు బరువు తగ్గేవారికి మరొక అద్భుతమైన ఆప్షన్. 100 గ్రాముల మొలకల్లో కేవలం 25–50 క్యాలరీలు, 3–9 గ్రాముల ప్రొటీన్, 1.5–2 గ్రాముల ఫైబర్ ఉంటాయి. మొలకలలోని



అధిక ఫైబర్ ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, కొవ్వును కరిగిస్తుంది. వీటిలో విటమిన్ సి, ఎంజైములు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. బరువు తగ్గడానికి మొలకలు ఉత్తమమని నిపుణులు అంటున్నారు. అయితే వారానికి రెండు, మూడు సార్లు బ్రెడ్ ఆమ్లెట్ తీసుకోవడం కూడా ప్రయోజనకరమే. బ్రెడ్ ఆమ్లెట్ తయారుచేసేటప్పుడు, 10 గ్రాముల కంటే ఎక్కువ నూనెను వాడకూడదు. కు థైరాయిడ్ లేదా మూత్రపిండాల వంటి ఆరోగ్య సమస్యలు ఉంటే, ఈ ఆహారాలను తీసుకునే ముందు తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించండి. మొత్తంగా, మొలకలు బరువు తగ్గడంలో మెరుగైన ఆప్షన్ అయినప్పటికీ, వారానికి రెండు లేదా మూడు సార్లు బ్రెడ్ ఆమ్లెట్ తినడం కూడా ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

# ఈ తప్పులు చేయకండి...

చర్మ సంరక్షణ పేరుతో తెలియకుండా చేసే కొన్ని పొరపాట్లు... హాని చేస్తాయి. అవేంటో చూద్దామా? శుభ్రత పేరుతో తరచూ సబ్బులు వాడితే ముఖం పొడిబారుతుంది. అలానే సబ్బుని నేరుగా ముఖం మీద రుద్దకూడదు. ముందు చేతులపై రుద్ది ఆ నురుగునే ముఖానికి రాయాలి. అది కూడా సున్నితంగా మర్దనా చేసుకుంటే మురికి వదులుతుంది. బదులుగా గాఢత తక్కువగా ఉండే ఫేస్‌వాష్‌లను వినియోగించొచ్చు. సహజ పదార్థాలనే కదా చర్మసంరక్షణకు వాడుతున్నామని



ఏదీ అతిగా ఉపయోగించొద్దు. వెల్లుల్లి, బేకింగ్ సోడా, బొగ్గు... లాంటి వాటిని మొటిమలు తగ్గడానికి అనో మచ్చలు మానడానికి అనో రాస్తే అవి చర్మ సంబంధిత సమస్యలకు కారణం అవుతాయి. ముఖ్యంగా యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో చెప్పే సలహాలను గుడ్డిగా అనుసరించకండి. ముఖానికి ప్యాక్ వేసుకోవాలన్నా, ఫేషియల్ చేయించుకోవాలన్నా... ముందు క్లెన్సింగ్ చేయడం తప్పనిసరి. అలా కాకుండా నేరుగా ముఖంపై వేస్తే మొటిమలు వస్తాయి. అలానే పూర్తయ్యాక వెంటనే సబ్బుతో ముఖం కడుక్కోకూడదు. అది చర్మాన్ని పొడిబారేలా చేస్తుంది. దాని ఫలితమూ దెబ్బతింటుంది. కొంతమంది చర్మం ఆరోగ్యంగా ఉండాలని మృతకణాలు తొలగించేందుకు రోజూ స్క్రబ్‌ని వాడుతుంటారు. అతిగా చేస్తే ఈ పని వల్ల లాభం జరగకపోగా స్కిన్ అలర్జీ వచ్చే ప్రమాదముంది. వారానికి ఒకటి రెండు సార్ల కన్నా ఎక్కువ స్క్రబ్బింగ్ చేయాల్సిన అవసరం లేదు.

ఈ భూమిపై ఒత్తిడి లేని వారు ఉండటం సాధ్యమే? అనేంతగా ఇదీ మన జీవితాలను ఆక్రమించింది. ఆర్థిక సమస్యలు, ఆఫీసు పని, కుటుంబ బాధ్యతలు వంటి వివిధ కారణాలు లోపలి నుంచి మనల్ని కుంగదీస్తూ ఉంటాయి. కానీ కు తెలుసా... రు అనుభవించే ఈ ఒత్తిడి కు తెలిసినా.. తెలియకపోయినా.. అకాల వృద్ధాప్యానికి

రాలడం నుంచి గుండె జబ్బుల వరకు అనేక సమస్యలు వస్తాయి. అంతేకాకుండా ఒత్తిడికి నిరంతరం గురి కావడం వల్ల మన శరీరంలో

ఇది మనలో ఉత్తేజాన్ని నింపడమే కాకుండా, శీతాకాలంలో ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కొబ్బరి నీళ్లలో ఉండే ముఖ్యమైన ఖనిజాలు ఈ చలికాలంలో రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. శీతాకాలంలో కొబ్బరి నీళ్లు

# చలికాలంలో గుడ్డు తింటే..

చలికాలంలో శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి, జలుబు, బలోపేతం చేస్తాయి. శీతాకాలం ప్రారంభం కాగానే చల్లదనం, జలుబు, అలసట వంటి సమస్యలు చాలామందిని ఇబ్బంది పెడతాయి. ఈ నేపథ్యంలో శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవడం, రోగనిరోధక శక్తిని పెంచుకోవడం అత్యవసరం. వైద్యులు, నిపుణుల అభిప్రాయం ప్రకారం, గుడ్లు చలికాలానికి అనువైన సూపర్ ఫుడ్‌గా పనిచేస్తాయి. గుడ్లలోని ఆరోగ్యకరమైన కొవ్వులు, అధిక నాణ్యత గల



ప్రోటీన్లు శరీరంలో వేడిని ఉత్పత్తి చేయడానికి సహాయపడతాయి. ఇవి శరీర జీవక్రియను చురుకుగా ఉంచి, చలి ప్రభావాన్ని తగ్గిస్తాయి. ఉదయాన్నే అల్పాహారంలో గుడ్లు తీసుకోవడం వల్ల రోజంతా శరీరం వెచ్చగా ఉండటమే కాకుండా, జలుబు వల్ల కలిగే బిగుతు కూడా తగ్గుతుంది. శీతాకాలంలో శరీరానికి అదనపు శక్తి అవసరం. గుడ్లు పోషకాహారంతో నిండిన సంపూర్ణ ఆహారంగా ఉపయోగపడతాయి. తక్కువ పరిమాణంలోనే ఎక్కువ పోషణ అందించడం వీటి ప్రత్యేకత. గుడ్లలోని ప్రోటీన్ కండరాలను బలోపేతం చేసి, అలసటను తగ్గిస్తుంది. విటమిన్ డి, విటమిన్ బి12, సెలీనియం వంటి పోషకాలు రోగనిరోధక శక్తిని బలోపేతం చేసి, వైరల్ ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తాయి. అలాగే, గుడ్లలోని ప్రోటీన్, కొవ్వు కడుపు నిండిన అనుభూతిని కలిగించి, అనారోగ్యకరమైన చిరుతిండ్లను తగ్గించి బరువు నియంత్రణకు తోడ్పడతాయి. చలికాలంలో గుడ్లు తినడం అనేది కేవలం రుచికరమైన ఆహారమే కాకుండా, శరీరాన్ని వెచ్చగా ఉంచడానికి, శక్తిని అందించడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి, బరువును నియంత్రించడానికి ఒక గొప్ప మార్గం. ఆరోగ్యకరమైన శీతాకాలం కోసం గుడ్లను ఆహారంలో భాగం చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు.

అలసట తగ్గించడానికి గుడ్లు అనువైన సూపర్ ఫుడ్ అని నిపుణులు సూచిస్తున్నారు. వీటిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు శరీరంలో వేడిని ఉత్పత్తి చేసి, జీవక్రియను చురుకుగా ఉంచుతాయి. రోగనిరోధక శక్తిని పెంచి, కండరాలను

# పైనాపిల్‌ను తింటే.. అది మనల్ని తింటుందా..!

బరువు తగ్గాలనుకునే వారికి, జీర్ణక్రియ మెరుగుపడాలని కోరుకునే వారికి పైనాపిల్ ఒక అద్భుతమైన వరం. విటమిన్–సి, యాంటీ ఆక్సిడెంట్లతో నిండిన ఈ పండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కానీ చాలామంది దీనిని తినడానికి భయపడుతుంటారు.. కారణం నాలుక దురద. పైనాపిల్..చూడగానే నోరూరించే పండు.. తింటే ఆరోగ్యానికి ఎంతో మేలు. కానీ పైనాపిల్‌ను ఒక్క ముక్క నోట్లో పెట్టుకోగానే నాలుకపై చిన్నపాటి మంట, దురద లేదా ఏదో గుచ్చుకున్నట్లు అనిపిస్తుంది. చాలామంది ఇది పండులో ఏదైనా లోపం ఏమో అని భయపడతారు. కా, దీని వెనుక ఒక ఆసక్తికరమైన జీవక్రియ దాగి ఉంది. పైనాపిల్‌లో బ్రోమెలైన్ అనే శక్తివంతమైన ఎంజైమ్ ఉంటుంది. ఇది ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడం సిద్ధహస్తురాలు. సాధారణంగా మనం ఆహారాన్ని జీర్ణం చేసుకుంటాం.. కానీ పైనాపిల్ విషయంలో.. మనం దానిని నములుతున్నప్పుడు, అందులోని బ్రోమెలైన్ మన నోటిలోని సున్నితమైన కణజాలం, నాలుకపై ఉండే ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తుంది. అంటే సాంకేతికంగా చెప్పాలంటే.. మనం పైనాపిల్‌ను తింటుంటే, పైనాపిల్ మనల్ని తింటుందన్నమాట. అయితే ఈ దురదను చూసి కంగారు పడక్కర్లేదు. ఈ ఎంజైమ్ మన కడుపులోకి వెళ్లగానే అక్కడి జీర్ణ రసాల వల్ల అది జీర్ణమైపోతుంది. నిజానికి ఇది జీర్ణక్రియకు, శరీరంలో వాపులను తగ్గించడానికి ఎంతో మేలు చేస్తుంది. మన నోటిలోని కణాలు చాలా వేగంగా పునరుత్పత్తి చెందుతాయి. అందుకే పైనాపిల్ తిన్న తర్వాత కలిగే ఆ మొద్దుబారినట్లు ఉండే అనుభూతి కొద్దిసేపట్లోనే తగ్గిపోతుంది. పైనాపిల్ రుచిని ఆస్వాదిస్తూనే, ఆ దురద నుండి తప్పించుకోవడానికి ఇక్కడ కొన్ని చిట్కాలు ఉన్నాయి. ఉప్పు నీటి చిట్కా: పైనాపిల్ ముక్కలను కోసిన తర్వాత కొద్దిసేపు ఉప్పు నీటిలో నానబెట్టండి. ఉప్పు బ్రోమెలైన్ ప్రభావాన్ని తగ్గిస్తుంది. వేడి చేయడం: పైనాపిల్‌ను గ్రిల్ చేసినా లేదా ఉడికించినా అందులోని ఎంజైమ్లు నిర్వీర్యం అవుతాయి. అందుకే పైనాపిల్ పిజ్జా తిన్నప్పుడు నాలుక దురద పెట్టదు. పండిన పండునే ఎంచుకోండి: పచ్చి పైనాపిల్‌లో ఈ ఎంజైమ్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. పండు బాగా పండిన తర్వాత తింటే ఈ సమస్య తక్కువగా ఉంటుంది. మధ్య భాగం వద్దు: పైనాపిల్ మధ్యలో ఉండే గట్టి భాగంలో బ్రోమెలైన్ ఎక్కువగా ఉంటుంది. దానిని పక్కన పెడితే దురద తగ్గుతుంది. ఇందులో క్యాలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉండడం వల్ల బరువు తగ్గాలనుకునేవారికి మంచిది. విటమిన్–సి పుష్కలంగా ఉండటం వల్ల జలుబు, దగ్గు వంటి సమస్యల నుండి కాపాడుతుంది. ఇందులో ఉండే మాంగనీస్ ఎముకలను బలంగా ఉంచుతుంది.



# చాప కింద నీరులా కబలిస్తున్న సైలెంట్ కిల్లర్!



నేటి కాలంలో స్ట్రెస్ జీవితంలో ఒక భాగమైపోయింది. ఎంతగా అంటే.. ఈ భూమిపై ఒత్తిడి లేని వారు ఉండటం సాధ్యమే? అనేంతగా ఇదీ మన జీవితాలను ఆక్రమించింది. ఆర్థిక సమస్యలు, ఆఫీసు పని, కుటుంబ బాధ్యతలు వంటి వివిధ కారణాలు లోపలి నుంచి మనల్ని కుంగదీస్తూ ఉంటాయి. కానీ కు తెలుసా? రు అనుభవించే ఈ ఒత్తిడి కు తెలిసినా.. తెలియకపోయినా.. అకాల వృద్ధాప్యానికి దారితీస్తుంది. అవును.. అతిగా ఆలోచించడం వల్ల జుట్టు

'కార్టిసాల్' వంటి ఒత్తిడి హార్మోన్లు అధికంగా విడుదలవుతాయి. ఇవి విషం కంటే ప్రమాదకరమైనవి. గుండె, మెదడు, జీర్ణవ్యవస్థను దెబ్బతీస్తాయి. ఆరోగ్యానికి హాని కలిగించే ఒత్తిడి వల్ల శరీరానికి ఏమి జరుగుతుందో? దానిని నివారించడానికి ఏమి చేయాలో? ఒత్తిడి పెరిగినప్పుడు, కార్టిసాల్, అడ్రినలిన్ అనే హార్మోన్లు అధికంగా విడుదలవుతాయి. ఇది రక్తపోటుని పెంచుతుంది. గుండెపై ఒత్తిడిని కలిగిస్తుంది. ఒత్తిడి వల్ల అసిడిటీ, మలబద్ధకం, జీర్ణవ్యవస్థ మందగిస్తుంది. కొంతమందికి ఆకలి తగ్గుతుంది. మరికొందరు అతిగా తిని బరువు పెరుగుతారు. స్త్రీలకు పీరియడ్స్ సమస్యలు ఎదురవుతాయి. పురుషులు హార్మోన్ల అసమతుల్యతను అనుభవించవచ్చు. ఇది వంధ్యత్వానికి కూడా దారితీస్తుంది. జ్ఞాపకశక్తి కోల్పోవడం, ఏకాగ్రత లేకపోవడం, నిర్ణయాలు తీసుకోలేకపోవడం వంటివి సంభవించవచ్చు. ఒత్తిడిని నివారించడానికి చిట్కాలు? ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం లేదా యోగా చేయాలి. ప్రతిరోజూ 7–8 గంటలు మంచి నిద్ర పోవాలి. సానుకూల మనస్తత్వాన్ని అలవర్చుకోవాలి. అవసరమైతే చికిత్స కూడా తీసుకోవాలి.

# చలికాలంలో కొబ్బరి నీళ్లు తాగొచ్చా?

కొబ్బరి నీరు విటమిన్లు, ఖనిజాలు, ఎలక్ట్రోలైట్లతో నిండిన సహజ పానీయం. ఇది శీతాకాలంలో రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది, శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. చర్మానికి తేమను అందిస్తుంది. చలికాలంలో గది ఉష్ణోగ్రత వద్ద కొబ్బరి నీటిని మధ్యాహ్నం వేళ తీసుకోవడం మంచిది. కొబ్బరి నీరు విటమిన్లు, ఖనిజాలు, ఎలక్ట్రోలైట్లతో నిండిన సహజ పానీయం.



తాగేటప్పుడు కొన్ని విషయాలు గుర్తుంచుకోవాలి. ఉదయం కంటే మధ్యాహ్నం, సూర్యకాంతి ఉన్న సమయంలో తాగడం మంచిది. కొబ్బరి నీళ్లను ఫ్రిజ్‌లో పెట్టకుండా గది ఉష్ణోగ్రత వద్ద తాగాలి. ఇలా చేయడం వల్ల జలుబు, దగ్గు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. చలికాలంలో దాహం తక్కువగా ఉన్నప్పటికీ, కొబ్బరి నీళ్లు శరీరానికి అవసరమైన హైడ్రేషన్, ఎలక్ట్రోలైట్లు అందిస్తాయి. ఇది రోగనిరోధక శక్తిని పెంచి, శరీరాన్ని చురుగ్గా ఉంచుతుంది. కొబ్బరి నీరు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇది జీర్ణక్రియకు సహాయపడి, శీతాకాలంలో కడుపు సమస్యలను నివారిస్తుంది. చల్లని వాతావరణంలో జీర్ణక్రియ నెమ్మదిగా ఉన్నప్పుడు, కొబ్బరి నీరు కడుపును తేలికగా ఉంచడంలో తోడ్పడుతుంది. చలికాలంలో చర్మం పొడిబారకుండా లోపల నుండి తేమగా ఉంచడంలో కూడా ఇది సహాయపడుతుంది. పొటాషియం, సోడియం, మెగ్నీషియం వంటి ఎలక్ట్రోలైట్లు శరీరంలో ద్రవ సమతుల్యతను, గుండె పనితీరును, శరీర ఉష్ణోగ్రతను నియంత్రిస్తాయి.

# అమెజాన్ ఉద్యోగులకు బిగ్ షాక్!




ప్రముఖ అంతర్జాతీయ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి తన ఉద్యోగుల పట్ల కఠిన నిర్ణయం తీసుకుంది. సంస్థలో కొనసాగుతున్న భారీ తొలగింపుల ప్రక్రియలో భాగంగా, రెండో విడతలో సుమారు 16,000 మంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. రేపటి నుంచే ఈ ప్రక్రియ ప్రారంభం కానుండటంతో టెక్కీలలో తీవ్ర ఆందోళన మొదలైంది. ఇప్పటికే గత అక్టోబర్ నెలలో 14,000 మందిని విధుల నుంచి తప్పించిన సంస్థ, తాజా నిర్ణయంతో మొత్తం 30,000 మందిని ఇంటికి పంపే ప్రణాళికను అమలు చేస్తోంది. గ్లోబల్ మార్కెట్‌లో నెలకొన్న ఆర్థిక అనిశ్చితి, నిర్వహణ వ్యయాలను తగ్గించుకోవాలనే లక్ష్యంతోనే అమెజాన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 2023 సంవత్సరంలో కూడా ఈ సంస్థ దాదాపు 27,000 మంది ఉద్యోగులను తొలగించి ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. వరుసగా జరుగుతున్న ఈ పరిణామాలు కేవలం అమెజాన్ లోనే కాకుండా, మొత్తం ఐటీ రంగాన్నే కలవరపెడుతున్నాయి. లాభాల బాటలో పయనించేందుకు సంస్థలు మానవ వనరుల కోతను ప్రధాన మార్గంగా ఎంచుకోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అమెజాన్ తీసుకున్న ఈ తాజా నిర్ణయం ఐటీ నిపుణుల భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అనుభవజ్ఞులైన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, మేనేజర్లు ఈ కోత ప్రభావానికి గురికానున్నారు. సంస్థ తన పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా మరింత సమర్థతను పెంచుకోవాలని చూస్తున్నప్పటికీ, ఉద్యోగుల్లో మాత్రం అభద్రతాభావం పెరిగిపోతోంది. ఒకవైపు సాంకేతిక విప్లవం కొనసాగుతున్నా, మరోవైపు ఉద్యోగాల కోత విధించడం ఐటీ ఇండస్ట్రీలోని ఒడిదుడుకులను స్పష్టం చేస్తోంది. ఈ భారీ లేఆఫ్స్ వార్త వినిపిస్తున్న తరుణంలో, అమెజాన్ భవిష్యత్తు వ్యూహాలు ఎలా ఉండబోతున్నాయనేది ఆసక్తికరంగా మారింది. ఆర్థిక సవాళ్లను ఎదుర్కోవడానికి కేవలం ఉద్యోగుల తొలగింపు మాత్రమే పరిష్కారం కాదని, కొత్త ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. ఏదేమైనా, రేపటి నుంచి ప్రారంభం కాబోయే ఈ తొలగింపుల ప్రక్రియ ఎంతో మంది కుటుంబాలలో చీకట్లు నింపనుంది. ఈ పరిణామం రాబోయే రోజుల్లో ఇతర టెక్ దిగ్గజాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

# బిజినెస్

## భారత్‌లో డ్రీమ్‌లైనర్‌లకు మంచి భవిష్యత్తు

ఒకేసారి 200-300 మంది ప్రయాణికులను, నాన్‌స్టాప్‌గా 15,000 కిలోమీటర్ల దూరంలోని ప్రాంతాలకు చేరవేయగలిగే పెద్ద విమానం డ్రీమ్‌లైనర్ (బోయింగ్ 787) లకు భారత్‌లో మంచి భవిష్యత్ ఉందని, రాబోయే రోజుల్లో మరిన్ని ఆర్డర్లు వచ్చే అవకాశం ఉందని అమెరికా విమాన




తయారీ సంస్థ బోయింగ్ అంచనా వేసింది. సప భవిష్యత్తులో కంపెనీ మంచి వృద్ధి సాధించనుందని బోయింగ్ ఇండియా, దక్షిణాసియా అధ్యక్షుడు సలీల్ గుప్తే తెలిపారు. భారత్- అమెరికా మధ్య టారిఫ్ ఉద్రిక్తతలు కొనసాగుతున్నా.. భారత ఏరోస్పేస్ రంగ పారిశ్రామికీకరణ లక్ష్యంగా ఇరు దేశాలు ముందుకు వెళ్తున్నాయని అన్నారు. స్వల్పకాలిక సవాళ్లలో కొన్నింటిని అధిగమిస్తామనే ధీమాను సలీల్ వ్యక్తం చేశారు. గత ఏడాది జూన్‌లో అహ్మదాబాద్ నుంచి లండన్‌కు వెళ్తున్న ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం ప్రమాదానికి గురై, వందల మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) దర్యాప్తు జరుపుతోందని, త్వరలోనే నివేదిక వెలువడచ్చని పేర్కొన్నారు. బోయింగ్ 787 విమానాలను మనదేశంలో ఎయిరిండియా సొంతంగా నిర్వహిస్తోంది. ఎయిరిండియా చేతిలో మొత్తం 33 డ్రీమ్‌లైనర్‌లు ఉన్నాయి. ఇందులో 26 సంస్థకు చెందిన బీ787-8 మోడళ్లు కాగా, విస్తారా నుంచి ఆరు బీ787-9 విమానాలు, ఒక కొత్త విమానం ఉన్నాయి. 2022 జనవరిలో ఎయిరిండియా ప్రైవేటీకరణ జరిగిన తర్వాత, వచ్చేనెల 1న సరికొత్త డ్రీమ్‌లైనర్ వాణిజ్య కార్యకలాపాలను ఎయిరిండియా ప్రారంభించనుంది. నార్స్ అట్లాంటిక్ ఎయిర్‌వేస్ నుంచి లీజుకు తీసుకున్న కొన్ని డ్రీమ్‌లైనర్‌లను ఇండిగో నిర్వహిస్తోంది.

# టాక్స్ రిబేట్ అంటే ఏంటి? టాక్స్ సున్నా ఎలా చేసుకోవచ్చు

2026 బడ్జెట్‌కు ముందు భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈసారి ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 87ం కింద లభించే ఆదాయపు పన్ను రిబేటుపై ఈసారి కూడా ఆశలు పెట్టుకున్నారు. ప్రస్తుతం కొత్త ఆదాయపు పన్ను విధానం కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి లేదా 2026-27 అసేస్‌మెంట్ ఇయర్‌కు సంబంధించి టాక్స్ రిబేట్ రూ. 60 వేలుగా ఉంది. అంటే.. ఇక్కడ రూ. 12 లక్షల వరకు ఆదాయం ఉన్న వారికి టాక్స్ రిబేట్ కింద పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు. ఇప్పుడు ఈ పరిమితిని మరింత పెంచాలనే డిమాండ్ వినిపిస్తోంది. వర్తిస్తుంది. హిందూ అవిభాజ్య కుటుంబాలు, కంపెనీలకు ఈ రిబేటు వర్తించదు. ఇంకా క్యాపిటల్ గెయిన్స్ వంటి ప్రత్యేక రేట్లు వర్తించే ఆదాయంపై ఈ రిబేటు వర్తించదు. ఇప్పుడు పాత లేదా కొత్త పన్ను విధానాల్లో ఈ టాక్స్ రిబేట్ ఎంత ఉందో చూద్దాం. పాత పన్ను విధానంలో సెక్షన్ 87ం కింద టాక్స్ రిబేట్ రూ. 12,500 గా ఉంది. దీని ప్రకారం.. రూ. 5 లక్షల వరకు ఆదాయంపై టాక్స్ పడదన్నమాట. ఇంకా స్టాండర్డ్ డిడక్షన్ రూ. 50 వేలుగా ఉంది కాబట్టి వేతనజీవులు పాత పన్ను విధానం కింద రూ. 5.50 లక్షల వరకు టాక్స్ చెల్లించాల్సిన పని




లేదా నిబంధనల్ని మరింత సులభతరం చేయాలని నిపుణులు కోరుతున్నారు. అసలు టాక్స్ రిబేట్ అంటే ఏంటి.. పాత లేదా కొత్త పన్ను విధానాల్లో ఇదెలా పనిచేస్తుంది. ఇక్కడ టాక్స్ రిబేట్ అనేది ప్రభుత్వం.. పన్ను చెల్లింపుదారులకు ఇచ్చే రాయితీ అని చెప్పొచ్చు. ఇక్కడ ఈ రాయితీని.. చెల్లించాల్సిన మొత్తం పన్ను నుంచి తగ్గించుకోవచ్చు. ఇన్‌కంటాక్స్ యాక్ట్ సెక్షన్ 87ం కింద ఈ రిబేటు లభిస్తుంది. ఇక్కడ ఆదాయం ఒక పరిమితి లోపు ఉంటే.. పైసా పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు. భారతదేశంలో నివసించే వారికి మాత్రమే ఇది ఉండదు. ఇక్కడ టాక్స్ రిబేట్ ఇలా వర్తిస్తుందన్నమాట. ఆపైన ఆదాయం ఉంటే మాత్రం.. టాక్స్ శ్లాబుల్ని బట్టి చెల్లించాల్సి వస్తుంది. కొత్త పన్ను విధానంలో చూస్తే.. ఇప్పటివరకు టాక్స్ రిబేటు రూ. 25 వేల వరకు వర్తించేది. ఇక్కడ ఈ టాక్స్ రిబేట్ ప్రకారం.. రూ. 7 లక్షల వరకు ఆదాయంపై పన్ను ఉండదు. స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75 వేలుగా ఉండగా.. ఇక్కడ రూ. 7.75 లక్షల వరకు ఆదాయంపై పన్ను వర్తించదు. 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు ఇది వర్తించగా.. 2025 బడ్జెట్‌లో కీలక మార్పులు చేశారు.

# వాట్సప్ సంభాషణలను మెటా చదవగలదు..!

మెరుగైన సేవలు అందించడంలో భాగంగా ప్రముఖ మెసేజింగ్ యాప్ వాట్సప్ ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లు తీసుకొస్తుంటుంది. యూజర్ల డేటా ఎక్కడా లీక్ కాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకుంటూ ఉంటుంది. వాట్సప్‌లో గోప్యత విషయంలో అంతర్జాతీయ వాట్సప్ వినియోగదారుల బృందం యూఎస్ కోర్టును ఆశ్రయించింది. వాట్సప్ మాతృ సంస్థ మెటా వినియోగదారుల ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ సందేశాలను చదవగలదని పేర్కొంది. యాప్‌లో ఈ ఫీచర్ ఉన్నప్పటికీ మెటా ఉద్యోగులకు ప్రైవేట్ సందేశాలను యాక్సెస్ చేసే అవకాశం ఉంటుందని ఆరోపించింది. మెటా ఉద్యోగులు తమ ఇంజినీర్ బృందానికి 'టాస్క్' అనే సందేశాన్ని పంపగానే వారు వినియోగదారుల ఐడీ నుంచి సందేశాలు చూసేలా కంపెనీ యాక్సెస్ ఇస్తుందని అంతర్జాతీయ వాట్సప్ వినియోగదారుల బృందం దావాలో పేర్కొంది. వారు యూజర్ల సందే




శాలను ఎందుకు చూడాలనుకుంటున్నారనే విషయాలను కూడా మెటా పరిశీలించిందని తెలిపింది. ఈ విషయంపై అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కో కోర్టులో మెటా కంపెనీపై దావా వేసింది. తమను మోసం చేసినందుకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది. అయితే ఈ వాదనలకు ఎటువంటి ఆధారాలు సమర్పించలేదు. అంతర్జాతీయ వాట్సప్ వినియోగదారుల బృందం చేస్తున్న ఆరోపణలను మెటా కొట్టిపడేసింది. వాట్సప్‌లో ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ మెసేజీలు పంపేవారు.. అందుకొనేవారు మాత్రమే సందేశాలను చదవగలరని పేర్కొంది. ఎన్‌క్రిప్షన్ కీలు వినియోగదారుల పరికరాల్లోనే ఉంటాయి కాబట్టి వాటిని డీక్రిప్ట్ చేయడం సాధ్యం కాదని వెల్లడించింది. యూజర్ల గోప్యతను దృష్టిలోపెట్టుకొనే ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ ఫీచర్‌ను తీసుకువచ్చినట్లు తెలిపింది.

## పీఎం ఈ-డ్రైవ్ సబ్సిడీ పొడిగించాలి.. ఈవీ టూ-వీలర్ కంపెనీలు

దేశీయ ఎలక్ట్రిక్ టూవీలర్ తయారీ కంపెనీలు కేంద్ర ప్రభుత్వం ముందు కీలక ప్రతిపాదన చేశాయి. ఈవీ విక్రయాలను ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద అందించే సబ్సిడీలను పొడిగించాలని కోరాయి. ఈ పథకం మార్చితో ముగియనున్న నేపథ్యంలో కంపెనీ ఈ మేరకు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాయి. ఈవీ విభాగంలో సబ్సిడీలను కొనసాగించడం వల్ల కొనుగోలుదారులు, ముఖ్యంగా తక్కువ ధరలో కొనాలని భావించే వారికి సహాయపడుతుందని కంపెనీ చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా ఈవీలకు అధిక గిరాకీ ఉన్నప్పటికీ, సబ్సిడీ ఆగిపోవడం వల్ల అమ్మకాలపై ప్రభావం ఉండొచ్చని భావిస్తున్నాయి. ఫలితంగా భవిష్యత్తులో పెట్టుబడులపై ఒత్తిడి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సబ్సిడీల కారణంగా మొదటిసారి వాహన కొనే చాలామంది పెట్రోల్ వాహనాల కంటే ఎలక్ట్రిక్‌కే ఎక్కువగా ఎంచుకు



న్నారని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. సబ్సిడీలు తొలగిస్తే, ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల ఆన్-రోడ్ ధర రూ.6,000 నుంచి రూ.12,000 వరకు పెరుగుతాయి. ఈ పెరుగుదల వల్ల కొందరు కస్టమర్లు పెట్రోల్ వాహనాలను కొనేందుకు ఇష్టపడతారని కంపెనీలు వివరించాయి. బ్యాటరీలు, నియంత్రణ ఖర్చులు ఇప్పటికే ఎక్కువగా ఉన్నందున తాము ఈ ఖర్చును భరించలేమని చెబుతున్నాయి. ఫ్యాక్టరీలు, డీలర్‌షిప్‌లు, స్థానిక తయారీకి తగినట్లు ఈ ఏడాది పాలసీ పరంగా మద్దతుండాలని కంపెనీ వెల్లడించాయి.

## భారత మార్కెట్లోకి కొత్త రెనాల్ట్ డస్టర్ రీ-ఎంట్రీ

దేశీయ కార్ల ప్రియులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఎస్‌యూవీ డస్టం మోడల్ తిరిగి భారత మార్కెట్లోకి రీ-ఎంట్రీ ఇచ్చింది. ప్రముఖ కార్ల తయారీ సంస్థ రెనాల్ట్ సోమవారం ఈ కారును విడుదల చేసింది. భారత వాహన మార్కెలో ఎస్‌యూవీ మోడళ్లకు క్రేజ్ తీసుకొచ్చిన ఈ కారు తయారీ 2022లో ఆగిపోయింది. అయితే, అప్పటి నుంచి కార్ల ప్రియు



లు ఈ కారు కోసం వేచి చూస్తున్నారు. కొంత విరామం తర్వాత ఎట్టకేలకు లాంచ్ అయిన డస్టర్ మోడల్ కోసం రూ. 21,000 ప్రీ-బుకింగ్ చెల్లించి సొంతం చేసుకోవచ్చని కంపెనీ వెల్లడించింది. మార్చి నాటికి దీని అధికారిక ధరలను ప్రకటిస్తామని, ఏప్రిల్ రెండో వారం తర్వాత నుంచి డెలివరీ ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపింది. భారత్‌లో తొలిసారిగా డస్టర్ స్ట్రాంగ్ హైబ్రిడ్ ఆప్షన్‌ను పరిచయం చేస్తోంది. కనెక్టివిటీ కోసం ఇన్-బిల్ట్ గూగుల్ అసిస్టెంట్ ఉంటుందని రెనాల్ట్ గ్రూప్ ఇండియా సీఈఓ స్టీఫెన్ డెబ్లైస్ అన్నారు.

# క్రీడలు

## న్యూజిలాండ్‌తో 4, 5 టీ20లకు తిలక్ దూరం



టీమిండియా యువ స్టార్ బ్యాటర్ తిలక్ వర్మ న్యూజిలాండ్‌తో జరుగుతున్న టీ20 సిరీస్‌లో చివరి రెండు మ్యాచ్‌లకు కూడా దూరంగా ఉండనున్నాడు. అయితే టీ20 వరల్డ్‌కప్ 2026కి మాత్రం తాను పూర్తిగా ఫిట్‌గా ఉంటాడని తాజా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. తొలి మూడు టీ20 మ్యాచ్‌లకు దూరమైన తిలక్ వర్మ, నాలుగో మరియు ఐదో టీ20లకూ అందుబాటులో ఉండడం లేదు. గాయంనుంచి కోలుకుంటున్న 23 ఏళ్ల హైదరాబాదీ బ్యాటర్, ఫిబ్రవరి 3న ముంబైలో భారత జట్టుతో కలవనున్నాడు. ఫిబ్రవరి 4న నవీ ముంబైలో దక్షిణాఫ్రికాతో జరిగే టీ20 వరల్డ్‌కప్ వార్మప్ మ్యాచ్‌కు ముందు తిలక్ జట్టులో చేరనున్నట్లు తెలుస్తోంది. భారత్ తన వరల్డ్‌కప్ ప్రయాణాన్ని ఫిబ్రవరి 7న ముంబైలో అమెరికా జట్టుతో ప్రారంభించనుంది. ఆ మ్యాచ్‌కు తిలక్ వర్మ పూర్తిగా సిద్ధంగా ఉంటాడని టీమ్ మేనేజ్‌మెంట్ వర్గాలు భావిస్తున్నాయి. తిలక్ గైర్హాజరీలో తొలి మూడు టీ20లకు శ్రేయస్ అయ్యర్‌ను జట్టులోకి తీసుకున్నారు. ఇప్పుడు చివరి రెండు మ్యాచ్‌లకూ అయ్యర్ జట్టులో కొనసాగించే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి.

## టీ20 ప్రపంచకప్ రేసులో రియాన్ పరాగ్..



రాబోయే మెగా టోర్నీ టీ20 వరల్డ్ కప్ కోసం భారత సెలక్టర్లు కసరత్తులు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా జట్టులో కొన్ని కీలక మార్పులు చోటుచేసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా యువ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ గాయం నుంచి ఇంకా పూర్తిగా కోలుకోకపోవడం టీమ్ మేనేజ్‌మెంట్‌ను కాస్త ఆందోళనకు గురిచేస్తోంది. ఒకవేళ టోర్నీ సమయానికి సుందర్ ఫిట్‌నెస్ సాధించలేకపోతే, అతని స్థానాన్ని భర్తీ చేసేందుకు ప్రత్యామ్నాయ ఆటగాళ్లపై దృష్టి సారించారు. ఈ క్రమంలో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న అస్సాం కుర్రాడు రియాన్ పరాగ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. సెలక్టర్ల నుంచి పరాగ్‌కు ఇప్పటికే పిలుపు అందినట్లు సమాచారం అందుతోంది. ఫిబ్రవరి 2వ తేదీన ముంబైలో రిపోర్ట్ చేయాల్సిందిగా అతనికి స్పష్టమైన ఆదేశాలు వెళ్లినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా దేశీవాళీ క్రికెట్‌తో పాటు ఐపీఎల్‌లోనూ పరాగ్ నిలకడగా రాణిస్తుండటం అతనికి పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. ప్రస్తుతం జరుగుతున్న టీ20 సిరీస్‌లో రవి బిష్ణోయి స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా జట్టులో ఉన్నప్పటికీ, ప్రపంచకప్ వంటి పెద్ద టోర్నీల్లో బ్యాటింగ్ చేయగల ఆల్‌రౌండర్ ఉండాలని సెలక్టర్లు భావిస్తున్నారు. బంతితోనే కాకుండా బ్యాట్‌తోనూ మెరుపులు మెరిపించగల సత్తా ఉండటం పరాగ్‌కు కలిసొచ్చే అంశం. అందుకే తుది జట్టు సమతుల్యత కోసం బిష్ణోయి కంటే కూడా ఆల్‌రౌండర్ కోటాలోనే మొగ్గు చూపే అవకాశం ఉంది.జట్టులో చోటు కోసం తీవ్రమైన పోటీ నెలకొన్న తరుణంలో, రియాన్ పరాగ్‌కు ఈ పిలుపు ఒక గొప్ప అవకాశమని చెప్పాలి. వాషింగ్టన్ సుందర్ ఫిట్‌నెస్ రిపోర్ట్ ఆధారంగానే పరాగ్ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. ఒకవేళ సుందర్ తప్పుకుంటే, ప్రపంచకప్ వేదికపై ఈ యువ సంచలనం తన ప్రతిభను చాటుకునే ఛాన్స్ దక్కుతుంది. ఈ మార్పులపై బిసిసిఐ నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# బెంగళూరుకు బ్రంట్ షాక్

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపిఎల్)లో తొలి శతకం నమోద యింది. సోమవారం రాయల్ ఛాలెం జర్స్ బెంగళూరు (ఆర్సిబి)తో జరిగిన మ్యాచ్లో ముంబయి ఇండియన్స్ బ్యాటర్ నాట్ సీవర్ ??? (100; 57 0 16 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీతో అజేయంగా నిలిచింది. శతకం సాధించి డబ్ల్యూపిఎల్ సెంచరీ చరిత్ర చేసిన తొలి బ్యాటర్ సృష్టించింది. దీంతో ముంబయి నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 199 పరుగుల భారీ స్కోరు చేసింది. తరువాత లక్ష్యచేధనకు దిగిన ఆర్సిబి నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 184 పరుగులు మాత్రమే చేసింది. దీంతో ముంబయి మహిళలు 15 పరుగుతో విజయం సాధించారు. ఆర్సిబికి ఈ టోర్నిలో ఇది రెండో పరాజయం. అయినా కూడా మొత్తం ఏడు మ్యాచ్ ల్లో ఐదు విజయాలతో 10 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. మరోవైపు ఈ విజయంతో ముంబయి జట్టు పాయింట్ల పట్టికలో రెండోస్థానానికి చేరుకుంది. ఇప్పటి వరకూ 7 మ్యాచ్లు ఆడిన ముంబయి మూడు విజయాలతో ఆరు పాయింట్లు సాధించింది. సోమవారం మ్యాచ్లో ముందుగా టాస్ గెలిచిన ఆర్సిబి ముంబయిని బ్యాటింగ్కు ఆహ్వానించింది. దీంతో బ్యాటింగ్కు దిగిన ముంబయి త్వరగానే సజీవన సజన (7 పరుగులు) వికెట్ను కోల్పోయింది. ఈ దశలో వనౌన్లో బ్యాటింగ్ కు వచ్చిన నాట్ సీవర్ బ్రంట్, మరో ఓపెనర్ హేలీ మాథ్యూస్ (56; 39 బంతుల్లో 9 ఫోర్లు)తో కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించింది. నాట్ సీవర్, హేలీ రెండో వికెట్కు 73 బంతుల్లో 131 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. జట్టు స్కోరు 147



పరుగు వద్ద హేలీ రెండో వికెట్గా అవుటయారు. ఈ దశలో వచ్చిన కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (20; 12 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) దూకుడుగా ఆడినా చివరి వరకు క్రీజులో నిలదొక్కుకోలేకపోయింది. హర్మన్ ప్రీత్ అవుట్తో వచ్చిన అమన్ జోత్ కౌర్ (4) త్వరగా పెవిలియన్ చేరుకుంది. శ్రేయాంక వేసిన 12వ ఓవర్ నాట్ సీవర్ హ్యాట్రిక్ ఫోర్లు బాదింది. ఇన్నింగ్స్ చివరి ఓవర్లో నాలుగో బంతికి ఆమె సెంచరీ పూర్తి చేసుకుంది. ఇన్నింగ్స్ ముగిసే సరికి బ్రెంట్తో పాటు అమెలియా కెర్ (1) అజేయంగా నిలిచింది. ఆర్సిబి బౌలర్లలో లారెన్ బెల్ 2, తనదైన డి. క్లర్క్, శ్రేయాంక పాటిల్ ఒక్కో వికెట్ పడగొట్టారు. లక్ష్యఛేదనకు దిగిన ఆర్సిబి ఏ దశలోనూ విజయం దిశగా సాగలేదు.

## గువాహటి టీ20లో అభిషేక్ విధ్వంసం

గువాహటిలో జరిగిన న్యూజిలాండ్‌తో మూడో టీ20 మ్యాచ్‌లో టీమిండియా బ్యాటర్ అభిషేక్ శర్మ మెరుపు ఇన్నింగ్స్‌తో సంచలనం సృష్టించాడు. కేవలం 14 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేసి క్రికెట్ ప్రపంచం దృష్టిని తనవైపు తిప్పుకున్నాడు. అభిషేక్ బ్యాటింగ్ వేగం చూసి న్యూజిలాండ్ ఆటగాళ్లు కూడా ఆశ్చర్యపోయారు. మ్యాచ్ ముగిసిన తర్వాత ఆయన బ్యాట్‌ను సరదాగా చెక్ చేయడం ఇప్పుడు సోషల్ డియాలో వైరల్‌గా మారింది. 154 పరుగుల లక్ష్యాన్ని చేధించేందుకు దిగిన భారత్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. సంజూ శాంసన్ తొలి బంతికే డకౌట్‌గా వెనుదిరిగాడు. అయితే ఆ తర్వాత అభిషేక్ శర్మ బాధ్యతలు తన భుజాలపై వేసుకుని కివీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ప్రతి బంతిని బౌండరీకి తరలిస్తూ మ్యాచ్‌ను పూర్తిగా మార్చేశాడు. అభిషేక్ ధాటికి న్యూజిలాండ్ బౌలర్లు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి. కేవలం 10




ఓవర్లలోనే భారత్ లక్ష్యాన్ని చేధించి 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ అనంతరం న్యూజిలాండ్ ఆటగాళ్లు అభిషేక్ వద్దకు వచ్చి సరదాగా బ్యాట్‌ను పరిశీలించారు. అభిషేక్ కూడా నవ్వుతూ బ్యాట్ ఇచ్చాడు. దీనిపై సోషల్ డియాలో నీ బ్యాట్‌లో స్ప్రింగ్ ఉందా? అంటూ అభిమానులు జోకులు పేలుస్తున్నారు.

## జట్టును ప్రకటించిన స్కాట్లాండ్

### భారత్, శ్రీలంక వేదికలుగా త్వరలో ప్రారంభం కానున్న ఐసిసి

మెన్స్ టి 20 ప్రపంచ కప్ 2026 నుంచి బంగ్లాదేశ్ తప్పుకున్న విషయం తెలిసిందే. భద్రతా కారణాలను కారణంగా చూపుతూ భారత్‌లో మ్యాచ్‌లు ఆడేందుకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నిరాకరించడంతో, ఐసిసి ఆ జట్టు స్థానంలో స్కాట్లాండ్‌ను ఎంపిక చేసింది. ఈ మెగా టోర్నీ కోసం స్కాట్లాండ్ క్రికెట్ బోర్డు ఇప్పటికే తమ 15 మంది సభ్యుల బృందాన్ని ప్రకటించింది. గ్రూప్ సి లో ఉన్న స్కాట్లాండ్.. కోల్‌కతా వేదికగా ఫిబ్రవరి 7 న వెస్టిండీస్, 9న ఇటలీ, 14న ఇంగ్లాండ్‌తో తలపడనుంది. ఫిబ్రవరి 17న ముంబయిలో నేపాల్‌ను ఢీ కొట్టనుంది. 15 మంది సభ్యులతో కూడిన స్కాట్లాండ్ టీంకు రిచీ బెరింగ్టన్ నాయకత్వం వహించనున్నారు. 2024 ఎడిషన్‌లో ఆడినవారిలో 11 మంది ఈసారి కూడా అవకాశాన్ని దక్కించుకున్నారు. ఎవరైనా ఆటగాడు గాయపడితే వెంటనే జట్టులో చేరేందుకు వీలుగా ఇద్దరిని ట్రావెలింగ్ రిజర్వ్‌లు, ముగ్గురిని నాన్ ట్రావెలింగ్ రిజర్వ్‌లుగా ఎంపిక చేశారు. స్కాట్లాండ్ టి




20 ప్రపంచ కప్ జట్టు పేర్లు ? రిచీ బెరింగ్టన్ (కెప్టెన్), టామ్ బ్రూస్, మాథ్యూ క్రాస్, బ్రాడ్లీ క్యూరీ, ఒలివర్ డేవిడ్సన్, క్రిస్ గ్రీవ్స్, జైనుల్లా ఇహ్సాన్, మైఖేల్ జోన్స్, మైఖేల్ లీస్క్, ఫిన్లే మెక్‌క్రీత్, బ్రాండన్ మెక్‌ముల్లెన్, జార్జ్ మున్సే, సఫ్యాన్ షరీఫ్, మార్క్ వాట్, బ్రాడ్లీ వీల్.

## పెగులా సంచలనం.. డిఫెండింగ్ చాంపియన్ కీస్ నిష్క్రమణ

ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సంచలనం నమోదైంది. ఉమెన్స్ సింగిల్స్ డిఫెండింగ్ చాంపియన్ మాడిసన్ కీస్ పోరాటం ముగిసింది. ప్రీక్వార్టర్స్‌లో ఈ అమెరికా క్రీడాకారిణికి మరో అమెరికా అమ్మాయే అయిన పెగులా షాకిచ్చింది. సోమవారం జరిగిన నాలుగో రౌండ్‌లో కీస్‌ను 3-6, 4-6 తేడాతో పెగులా మట్టికరిపించింది. గంటా 18 నిమిషాలపాటు జరిగిన మ్యాచ్‌లో పెగులాదే స్పష్టమైన ఆధిపత్యం. తొలి సెట్‌లో వరుసగా మూడు గేములు నెగ్గి పట్టు బిగించిన ఆమె అదే జోరులో తొలి సెట్‌ను అలవోకగానే నెగ్గింది. రెండు సెట్‌లో అదే దూకుడు కొనసాగించిన పెగులా 4-1తో లీడ్‌లో నిలి చింది. ఆ తర్వాత కీస్ వరుసగా రెండు గేములు నెగ్గి పోటీలోకి వచ్చేలా కనిపించినా పెగులా ముందు నిలువలేకపోయింది. కీస్ 6 డబుల్ ఫాల్ట్స్, 28 అనవసర తప్పిదాలు చేసి మూల్యం చెల్లించుకుంది. ఆమె తప్పిదాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు



సాగిన పెగులా నాలుగు సార్లు బ్రేక్ పాయింట్ సాధించడం ఆమె గెలుపు సులభతరం చేసింది. మరో టిల్ ఫేవరెట్ క్రీడాకారిణి స్వైటెక్ కూడా క్వార్టర్ ఫైనల్స్‌లో అడుగుపెట్టింది. నాలుగో రౌండ్‌లో ఆస్ట్రేలియాకు చెందిన ఇంగ్లిస్‌ను 0-6, 3-6 తేడాతో ఓడించింది. 22 విన్నర్లతో విరుచుకపడిన స్వైటెక్ మ్యాచ్‌లో హవా ప్రదర్శించింది. ఐదు సార్లు ప్రత్యర్థి సర్వీస్‌ను బ్రేక్ చేసి విజయ కేతనం ఎగరవేసింది. ఇంగ్లిస్ ఆమెకు కనీసం పోటీ ఇవ్వలేకపోయింది. కజకస్తాన్ క్రీడాకారిణి రిబాకినా కూడా ముందంజ వేసి టిల్ రేసులోకి వచ్చింది.

# వుదయం సినిమా

# సినీ తారలు అసలు పేర్లు



## చిరంజీవి

చిరంజీవి అసలు పేరు కొణిదెల శివ శంకర వర ప్రసాద్.22-8-1955న మొగల్తూరులో జన్మించారు.. చిరంజీవి తల్లి అంజనా దేవి హనుమంతుని భక్తురాలు. కొడుకు సినిమాలో నటించడంతో శివ శంకర వర ప్రసాద్ బదులుగా చిరంజీవి అని పేరు పెట్టారు. వెరైటీ స్టెప్స్ తో స్పీడు డాన్స్ లకు బ్రేక్ డాన్సులకు పేరు పొందిన చిరంజీవి భారతీయ చిత్ర పరిశ్రమలోనే అద్భుతమైన డాన్సర్ అని కూడా అనిపించుకున్నారు. కేంద్ర ప్రభుత్వంలో 27-8-2012 నుంచి 26 -5 -2014 వరకు పర్యాటక శాఖా మంత్రి. 'పునాది రాళ్లు' తో 1978లో అవకాశం వచ్చినా' ప్రాణం ఖరీదు' ముందు విడుదలైంది.మనవూరి పాండవులు తో గుర్తింపు వచ్చింది. విలన్ గాను చేసారు. 'ఖైదీ'తో 1983లో హీరోగా మంచి పేరు వచ్చింది. పసివాడి ప్రాణం, యముడికి మొగుడు, గ్యాంగ్ లీడర్, ఘరానా మొగుడు జగదేక వీరుడు అతిలోక సుందరి ఇలా పలు సినిమాలు అధిక వసూళ్లు చేసాయి.ఎక్కువ తెలుగు చిత్రాలు మిగతావి తమిళ, కన్నడ, హిందీ చిత్రాల్లో 150కి పైగా నటించారు. 39 ఏళ్ళకు పైబడ్డ నట ప్రస్థానంలో మూడు సార్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి నంది పురస్కారాలు, రఘుపతి వెంకయ్య బహుమతి ఇతర సంస్థల అవార్డులు అందుకున్నారు. 2006లో పద్మ భూషణ్, 2024లో పద్మ విభూషణ్ స్వీకరించారు. 'భారత చిత్ర పరిశ్రమలో అత్యధిక చిత్రాలలో నటించి బహుళ పాత్రలు పోషించిన చురుకైన నటుడు డాన్సర్ 'అని 2024లో గిన్నిస్ వరల్డ్ రికార్డు లభించింది.'విశ్వంభర' విడుదలకు సిద్ధంగా వుంది.



## నయనతార

నయనతార అసలు పేరు డయాన మరియం కురియన్. బెంగలూరు లో 18-11-1984న మలయాళి సిరియన్ క్రిస్టియన్ కుటుంబంలో పుట్టింది. తండ్రి ఎయిర్ ఫోర్స్ అధికారి అయినందున దేశం లోని వివిధ ప్రాంతాల్లో చదివి ఇంగ్లిష్ లిటరేచర్లో డిగ్రీ తీసుకుంది. కాలేజీ లో చదువుతూ మోడలింగ్ చేసే ఈమెను డైరక్టర్ సత్యన్ అంతిక్కడ్ చూసి అతి కష్టం మీద 2003లో' మనస్సిన్నిక్కారె 'సినిమాలో ముఖ్య పాత్రకు ఒప్పిస్తే అది మంచి విజయం సాధించి ఒక్క సినిమాయే అనే షరతు పక్కన పెట్టి కొన్ని చేస్తే పేరొచ్చింది. 2005లో తొలి తమిళ చిత్రం 'అయ్యా' తెలుగులో తొలి చిత్రం' లక్ష్మి ' 2006లో పేరు తెచ్చాయి. తెలుగులో ఇప్పటికి 17 సినిమాలు విడుదలయ్యాయి. తెలుగు తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో ఇరవై ఏళ్ళలో 75 చిత్రాల్లో ఇప్పటికి నటించి అత్యధిక పారితోషకం తీసుకునే తార అయింది.శ్రీ రామ రాజ్యం లో సీత పాత్రకు నంది అవార్డు లభించింది. తమిళ ప్రభుత్వ ఫిలిమ్ అవార్డు ఇతర సంస్థల నుంచి అనేక అవార్డులు దక్కించుకుంది.సంక్రాంతికి విడుదలైన మన శంకరవర ప్రసాద్ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో నయనతారకి టాలీవుడ్‌లో ఈ ఏడాది ప్రారంభంలోనే పెద్ద హిట్ అయింది. భర్త విఘ్నేశ్ తో కలిసి రౌడీ పిక్చర్స్ సంస్థ నెలకొల్పి ఇప్పటికి ఏడు సినిమాలు నిర్మించింది.5భాషల్లో 8 సినిమాల్లో ప్రస్తుతం నటిస్తోంది.

## రాజ్ కుమార్



హిందీ సినిమా హీరో రాజ్ కుమార్ అసలు పేరు కుల్ భూషణ్ పండిట్. 8-10-1926న బలూచిస్తాన్ లోని లోరలాయ్ లో శ్రీ నగర్ నుంచి వలస పోయిన కాశ్మీరీ పండితుల కుటుంబంలో పుట్టారు.1940లో బొంబాయి చేరి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ అయి 1952వరకు ఉద్యోగం చేస్తూ సినిమా వేషాలకూ ప్రయత్నం చేసేవారు. 1952లో 'రంగీలీ ' సినిమాలో అవకాశం రాగానే తన పేరు రాజ్ కుమార్ గా తనే పెట్టుకున్నారు. వెంటనే అన్ మోల్ సహర్ సినిమాలోను అవకాశం వచ్చింది. అలా సహాయ నటుడుగా కొన్ని సినిమాల్లో కొనసాగినా మెహబూబ్ ఖాన్ తీసిన 'మదర్ ఇండియా' లో నర్గీస్ భర్తగా నటించిన సినిమా 1957లో సూపర్ హిట్ కావడంతో మంచి పేరు వచ్చింది. వెంటనే జెమినీ సంస్థ అధినేత ఎస్ ఎస్ వాసన్ దర్శకత్వంలో తీసిన 'పైగామ్ ' 1959లో ఘన విజయంతో ఇక తిరుగు లేకపోయింది. దిల్ అప్నా ఔర్ ప్రీత్ పరాయి, ఆశా పరేఖ్ తో ఘరానా (తెలుగు శాంతి నివాసం కి రిమేక్), దిల్ ఏక్ మందిర్ (తెలుగు 'మనసే మందిరం') నటుడుగా మంచి పేరు తెచ్చాయి.హమ్ రాజ్, నీల్ కమల్, పాకీజా, 36 గంటే, వక్త్, సౌదాగర్, మర్యాద, ఏక్ సే బడ్ కర్ ఏక్, పోలీస్ ఔర్ పబ్లిక్, పోలీస్ ఔర్ ముజ్రిమ్ చెప్పుకోదగ్గవి.గాడ్ అండ్ గన్ 1995 లో చివరి చిత్రం. 371996న మృతి చెందిన ఈయన తన విలక్షణమైన గంభీరమైన కంఠస్వరంతో సంభాషణలు చెప్పే శైలి వలన డైలాగ్ కింగ్ అనేవారు.ఫిల్మ్ ఫేర్ అవార్డులు చాలా వచ్చాయి.



## సిమ్రాన్

సిమ్రాన్ అసలు పేరు రిషీ బాల నావల్. 4-4-1976న బొంబాయిలో పంజాబీ కుటుంబంలో పుట్టింది. డిగ్రీ చేసాక మోడలింగ్ రంగంలో ప్రవేశించింది. 1995లో తొలిసారి హిందీ సినిమా' సనమ్ హర్జాయి' లో నటించింది. ఒక టీవీ షో లో చూసిన జయ బచ్చన్ సిమ్రాన్ అని పేరు పెట్టారట."తేరే మేరె సప్నె" హిందీ చిత్రం ద్వారా ఈమె ప్రేక్షకులకు సుపరిచిత అయ్యింది. 1996లో 'ఇంద్రప్రస్థం' మలయాళ సినిమాతో దక్షిణాదిలో ప్రవేశించి గుర్తింపు పొంది 1996లో తెలుగులో సుమన్ హీరోగా శరత్ దర్శకత్వంలో 'అబ్బాయి గారి పెళ్లి' 1-1-1997 విడుదలతో ముందు తెలుగు వారికి కనిపించింది. తమిళంలో ఒన్స్ మోర్, విఐపి చిత్రాలు రెండూ 4-7-1997నే విడుదల కాగా, కన్నడంలో 'సింహద మరి' (6-6-1997 విడుదలైంది అయితే కన్నడంలోనే సిమ్రాన్ ని తొలుత తెలుగు తమిళ సినిమాలకంటే ముందు బుక్ చేశామంటారు)చిత్రాలతో పరిచయ మయింది. కలిసిందాం రా,నరసింహ నాయుడు, నువ్వు వస్తావని, సమర సింహా రెడ్డి,డాడీ పేరు తెచ్చాయి. తమిళ చిత్ర పరిశ్రమలో లేడీ సూపర్ స్టార్ అనే పేరుంది. చిత్ర నిర్మాత కూడా.



## మాలా సిన్హా

మాలా సిన్హా అసలు పేరు ఆల్డా. నేపాలి క్రిస్టియన్ కుటుంబంలో 11-11-1936లో జన్మించి తలిదండ్రులతో కలకత్తా చేరుకుంది. పాఠశాలలో పిల్లలు 'అల్డా డాల్డా' అని పిలుస్తూ ఆట పట్టిస్తుంటే బాల నటిగా బెంగాలీ సినిమా 'జై విష్ణోదేవి'లో 1946లో అవకాశం రాగానే దర్శకుడు సూచనతో 'బేబీ నజ్మా 'గా మారింది. చిన్న పిల్లగానే నాట్యం గానంలో శిక్షణ పొంది ఆకాశవాణి (రేడియో) గాయిని అయింది. చాలా వేదికలమీద అనేక భాషల్లో 1947 నుండి 1975 వరకు పాడినా సినిమాల్లో మాత్రం పాడలేదు. పాఠశాలలో ఈమె నాటకం చూసిన బెంగాలీ దర్శకుడు అర్ధేందు బోస్ 1952లో 'రోషనారా' లో హీరోయిన్ గా అవకాశమిస్తే మాలా సిన్హా గా మారింది.బెంగాలి సినిమా లు చేస్తూ ఓ బెంగాలీ సినిమా షూటింగుకి బొంబాయి వెడితే నటి గీతాబాలి ఆమె అందం చూసి దర్శకుడు కేదార్ శర్మకు చెప్పడంతో 'రంగీన్ రాతేం 'లో నాయికిగా అవకాశం ఇచ్చారు. తొలి హిందీ సినిమా బాద్షా, రెండో హిందీ సినిమా ఏకాదశి ముందు విడుదలై ఫెయిలయ్యాయి. గురుదత్ 'ప్యాసా'1957లో రమేష్ సైగల్ తీసిన 'ఫిర్ శుభే హోగి' 1958తో బహు ముఖ ప్రజ్ఞ గల మంచి అందాల నటిగా పేరొచ్చింది. హిమాలయ్ కి గోద్మే, గుమ్రా, మర్యాద, ఆంఖే, దో కళ్యాణ్,ఇలా బెంగాలీ, హిందీ, నేపాలి భాషల్లో 100 సినిమాలకు పై నటించి 'డేరింగ్ దివా, టార్చ్ బేరర్ ఆఫ్ ఉమెన్స్ సినిమా ' అనే పేరు తెచ్చుకుంది. 1994లో 'జీద్ 'హిందీ, 2000లో 'కులాంగర్' బెంగాలీ సినిమాలో నటించి మాలా సిన్హా రిటైరయింది.

# విజేతలను సన్మానించిన చిరంజీవి

రిపబ్లిక్ డే సందర్భంగా టాలీవుడ్ ఆనందంతో వెలిగింది. తెలుగు రాష్ట్రాల నుంచి ఐదుగురు ప్రముఖులతో పాటు సీనియర్ నటులు మురళీ మోహన్, రాజేంద్ర ప్రసాద్‌లు పద్మశ్రీ అవార్డులకు ఎంపిక కావడం సినీ పరిశ్రమకు విశేష గౌరవంగా నిలిచింది. ఈ ఆనందాన్ని మరింత ప్రత్యేకంగా మార్చారు మెగాస్టార్ చిరంజీవి.



చిరంజీవి స్వయంగా మురళీ మోహన్, రాజేంద్ర ప్రసాద్‌ల నివాసాలకు వెళ్లి వారిని సాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. తెలుగు సినిమాకు లభించిన ఈ జాతీయ గౌరవం ఒక మైలురాయిగా పేర్కొన్నారు. ఈ ముగ్గురి మధ్య జరిగిన ఆత్మీయ సంభాషణలు, జ్ఞాపకాల పంచుకోవడం.. దశాబ్దాల పాటు కలిసి ప్రయాణించిన అనుబంధాన్ని, పరస్పర గౌరవాన్ని ప్రతిబింబించాయి. 2006లో పద్మభూషణ్, 2024లో పద్మవిభూషణ్ అందుకున్న చిరంజీవి, ఇది చిత్ర పరిశ్రమకు నిజంగా ఒక ఆనందకరమైన రోజు అని అభివర్ణించారు.ఇదే సందర్భంలో సోషల్ మీడియా ద్వారా కూడా చిరంజీవి పద్మ అవార్డు పొందినవారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మమ్ముట్టీ, మాధవన్‌తో పాటు క్రీడారంగం నుంచి రోహిత్ శర్మ, వరల్డ్‌కప్ విజేత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, అలాగే డాక్టర్ దత్తాత్రేయుడు నోరి గారికి అభినందనలు తెలియజేశారు. మిత్రులు మురళీ మోహన్ గారు, రాజేంద్ర ప్రసాద్ గారు, సోదరుడు మాధవన్ గారు, మన చాంపియన్ రోహిత్ శర్మ, అలాగే వరల్డ్‌కప్ విన్నింగ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు పద్మశ్రీ లభించడం ఎంతో సంతోషంగా ఉంది. కళలు, విజ్ఞానం, వైద్యం, సాహిత్యం, క్రీడలు వంటి రంగాల్లో విశేష సేవలు అందించిన 2026 సంవత్సరపు పద్మ అవార్డు గ్రహీతలకు నా హృదయపూర్వక అభినందనలు' తెలియజేశారు.



# 'క్యాట్' ఫస్ట్ లుక్ విడుదల

లాంచ్ చేసిన పెద్ది డైరెక్టర్ బుచ్చిబాబు

వీఆర్ జీ ఆర్ మూవీస్ బ్యానర్ పై వై. గంగాధర్ ఐపీఎస్ సమర్పణలో, రజని గొంగటి నిర్మాతగా నూతన దర్శకుడు జీ.వీ. నాయుడు దర్శకత్వం వహించిన చిత్రం'క్యాట్' ఫస్ట్ కాపీ రెడీ చేసుకుని త్వరలో రిలీజ్ కాబోతున్న ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ ని ప్రముఖ దర్శకులు బుచ్చి బాబు సోమవారం హైదరాబాద్ లో విడుదల చేశారు.

ఈ సందర్భంగా దర్శకుడు బుచ్చిబాబు మాట్లాడుతూ.. ఇప్పుడే 'క్యాట్' మూవీ పోస్టర్ లాంచ్ చేశాము, దర్శకుడు కమ్ యాక్టర్ జి.వీ నాయుడు నాకు ఎప్పటినుంచో తెలుసు, 'క్యాట్' స్టోరీ కూడా చెప్పారు. వినూత్నంగా చాలా ఇంట్రెస్టింగ్ గా అనిపించింది. ఈ సినిమా పెద్ద హిట్ అవ్వాలని అందరికి పేరు తీసుకురావాలని, త్వరలో విడుదలకు సిద్ధమైన ఈ సినిమాని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను.

దర్శక, నిర్మాతలకు, నటీనటులకు, సాంకేతిక నిపుణులకు బెస్ట్ ఆఫ్ లక్ చెప్పి 'క్యాట్' చిత్ర విజయం పొందాలని బుచ్చి బాబు ఆకాంక్షించారు. డ్రామా, థ్రిల్లర్ జోనర్ లో తెరకెక్కిన ఈ చిత్రంలో జీ.వీ. నాయుడు , వీ.జే. బాలు , లావణ్య , కళ్యాణి రాణి ప్రధాన పాత్రల్లో నటించారు.

ఈ చిత్రానికి ఫోటోగ్రఫీ : పంకజ్ తొట్టాడ ఎడిటింగ్ : డి.వెంకటప్రభు మ్యూజిక్ : మారుతి రాజా కథ, స్క్రీన్ ప్లే, మాటలు : వీ.సీహెచ్. శేఖర్ ముద్దు దర్శకత్వం : జీ.వీ. నాయుడు (గొంగటి వీరాంజనేయులు).




# 'రణబాలి' టైటిల్ గ్లింప్స్ రిలీజ్

విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న జంటగా రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో టీ సిరీస్ సమర్పణలో ప్రెస్టీజియస్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న క్రేజీ మూవీకి "రణబాలి" అనే టైటిల్ ను ఖరారు చేశారు. టైటిల్ గ్లింప్స్ విడుదలతో పాటు సినిమా రిలీజ్ డేట్ ను కూడా అనౌన్స్ చేశారు. ఈ సినిమా సెప్టెంబర్ 11న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ కు రాబోతోంది. "రణబాలి" సినిమాను ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఈ సినిమా గ్లింప్స్ లో రణబాలి అనే యోధుడి పాత్రలో విజయ్ దేవరకొండ కనిపించిన తీరు ఆకట్టుకుంటోంది. తన మాతృభూమి కోసం ప్రాణాలు ఒడ్డి పోరాడే రణబాలి పాత్రలో విజయ్ ఒదిగిపోయారు. హీరోయిన్ రశ్మిక మందన్న జయమ్మగా కనిపించింది. ప్రతినాయకుడు సర్ థియోడోర్ హెక్టార్ పాత్రలో 'మమ్మీ' సినిమా ఫేమ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ నటించారు. పచ్చటి పైరులతో అలరారే మన గ్రామసీమలను బ్రిటీష్ క్రూర పాలకులు కరువు ప్రాంతాలుగా ఎలా మార్చారో ఈ గ్లింప్స్ లో బాధాకరంగా చూపించారు. ఆర్థికంగా పీల్చిపిప్పి చేస్తూ మన సమాజంలో హిట్లర్ ఊచకోతను మించిన మారణ హోమాన్ని బ్రిటీషర్స్ ఎలా సృష్టించారో గ్లింప్స్ రిఫ్లెక్ట్ చేసింది. బ్రిటీష్ అధికారిని గుర్రానికి కట్టి రైల్వే ట్రాక్ పై రణబాలి ఈడ్చుకుంటూ వెళ్లే సీన్ గ్లింప్స్ కు హైలైట్ గా నిలుస్తోంది. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య బ్రిటీష్ పాలనా కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా "రణబాలి" సినిమా రూపొందుతోంది. 'డియర్ కామ్రేడ్', 'ఖుషి' వంటి సక్సెస్ ఫుల్ సినిమాల తర్వాత మైత్రీ మూవీ మేకర్స్, విజయ్ కలిసి చేస్తున్న మూడో చిత్రమిది. 'టాక్సీవాలా' లాంటి సూపర్ హిట్ తర్వాత విజయ్ దేవరకొండ, రాహుల్ సంకృత్యన్ ఈ సినిమాతో మరోసారి కలిసి పనిచేస్తున్నారు. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' తర్వాత "రణబాలి"లో మూడోసారి రశ్మిక, విజయ్ జంటగా నటించారు.



# ఎక్స్ లెన్స్ అవార్డుని అందుకున్న మోహన్ బాబు



గణతంత్ర దినోత్సవం సందర్భంగా కోల్‌కత్తాలోని లోక్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మక గవర్నర్ అవార్డు ఆఫ్ ఎక్సలెన్స్‌ను లెజెండరీ యాక్టర్ డా. ఎం. మోహన్ బాబు అందుకున్నారు. గౌరవనీయులైన పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఈ అవార్డును విశిష్ట అతిథుల మధ్య ప్రదానం చేశారు. తరువాత సాంప్రదాయ ఎట్ హోమ్ రిసెప్షన్ జరిగింది. ఈ కార్యక్రమంలో మోహన్ బాబు కుమారుడు, మా అధ్యక్షుడు విష్ణు మంచు, మా కోశాధికారి శివ బాలాజీ సందడి చేశారు.

ప్రస్తుతం భారతదేశం అంతటా తెలుగు సినిమా ప్రభావం కనిపిస్తోంది. ఈ క్రమంలో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఒక తెలుగు నటుడికి ఇటువంటి గౌరవాన్ని ప్రదానం చేయడం ఓ ప్రత్యేక చరిత్రను సృష్టించినట్టుగా నిలిచింది. మోహన్ బాబు 50 సంవత్సరాల సినీ జీవితంలో కళామతల్లికి చేసిన సేవ, అట్టడుగు స్థాయి నుండి భారతదేశం గర్వించదగ్గ నటుడిగా ఎదగడం, విద్య, దాతృత్వంలో సమాజంపై చెరగని ముద్ర వేయడం గురించి అందరికీ తెలిసిందే. ఆయన సినీ, వ్యక్తిగత జీవితం, పాటించే క్రమశిక్షణ లక్షలాది మందికి స్ఫూర్తినిస్తుంది.

# శరవేగంగా 'ఉస్తాద్ భగత్ సింగ్'

తెలుగు సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం కీలకమైన పోస్ట్ ప్రొడక్షన్ దశలోకి ప్రవేశించింది. శుభ ముహూర్తంలో డబ్బింగ్ పనులు ప్రారంభమయ్యాయి. తన శక్తివంతమైన రచన, మాస్ మెచ్చే సంభాషణలకు పేరుగాంచిన హరీష్ శంకర్ ను అభిమానులు ముద్దుగా 'కల్ట్ కెప్టెన్' అని పిలుస్తారు. ఆ పేరుకి తగ్గట్టుగానే 'ఉస్తాద్ భగత్ సింగ్'ను కల్ట్ చిత్రంగా మలచడానికి శాయశక్తులా కృషి చేస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలను దర్శకుడు హరీష్ శంకర్ వేగంగా ముందుకు తీసుకెళ్తున్నారు. సినిమా అనుభూతి ని మరో స్థాయికి తీసుకెళ్లేలా.. ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించే, ప్రేక్షకుల చేత ఈలలు వేయించే సంభాషణలకు ఈ చిత్రం హామీ ఇస్తుంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ త్వరలో డబ్బింగ్ కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఇది అభిమానులలో, సినీ ప్రేమికులలో మరింత ఉత్సాహాన్ని పెంచుతుంది. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదలైన 'దేఖ్ లేంగే సాలా' గీతం శ్రోతలను ఉర్రూతలూగించింది. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రం యొక్క నిర్మాణాంతర కార్యక్రమాలు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించిన కీలక అప్డేట్లను త్వరలోనే నిర్మాతలు వెల్లడించనున్నారు. ఈ సినిమా నుండి మరిన్ని ఆసక్తికర ప్రకటనల కోసం వేచి ఉండండి.



Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Sri Rama Avadutha Offset, 9-2-57, Mayuri Centre, Khammam - 507001 and Published from H. No. 10-6-77, Mamillagudem, Khammam - 507001, Telangana.
Editor : Sirikonda Maria, RNI No. APTEL/2013/53008. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676.